ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

4-8-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 185, పేజీలు : 12 వెల : 6.50

హార్యానాలో మళ్లీ ఘర్షణలు.. త్రుటిలో తప్పించుకున్న జడ్జి
జ్ఞానవాపి మసీదులో సర్వేకు హైకోర్టు అనుమతి 5లో

# ప్రతి ప్రభుత్వ బడికి అంతర్జాలం



## ● పాఠశాలల్లో బాలికల భద్రత కోసం ప్రత్యేక చర్యలు ● రాష్ట్రంలో నాడు, నేడు కింద 468 జూనియర్ కళాశాలల అభివృద్ధి ● ప్రతి స్కూల్‌లో కంటింజెన్సీ ఫండ్‌ను ఏర్పాటు చేసుకోవాలి: సిఎం జగన్

**విజయవాడ,ఆగస్టు3,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఇంటర్నెట్ (అంతర్జాలం) సదుపాయం కల్పించనున్నట్లు సిఎం జగన్మోహనరెడ్డి తెలిపారు. తద్వారా అత్యంత ఖరీదైన విద్య ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా లభిస్తోందన్నారు. ఏ కార్పోరేట్ పాఠశాలల్లోను లేని సదుపాయాలు ప్రభుత్వ స్కూళ్లలోకి అందుబాటులోకి వస్తాయని తెలిపారు. పాఠశాల విద్య, బాలిక సంరక్షణ, డిజిటలైజేషన్, బాలికల సంరక్షణ, భద్రత తదితర అంశాలపై సిఎం జగన్ అధికారులకు పలు కీలకాదేశాలు జారీ చేసారు. సమాచార, పౌర సంబంధాల శాఖ సమాచారాన్ని అనుసరించి సిఎం జగన్ అధికారులకు వివరిస్తూ ప్రతి పాఠశాలల్లో అన్ని తరగతుల్లో డిజిటల్ పద్ధతిలో విద్యాబోధన కోసం టీవీలు ఏర్పాటుచేస్తామన్నారు. దశల వారిగా అన్ని పాఠశాలల తరగతి గదుల్లో డిజిటల్ స్క్రీన్‌లు అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు. ఇందుకు సంబంధించి తాను విద్యా అధికారులతో నిరంతరం పర్యవేక్షణలో ఉంటానన్నారు. విద్యావ్యవస్థ అభ్యున్నతిని మనం ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి ప్రణాళిక కచ్చితంగా అమలు కావాలన్నారు. నాడు, నేడు కింద పనులు పూర్తి చేసుకున్న స్కూళ్లలో నిర్వహణ వచ్చే ఏడాది విద్యాకానుక ఈ విద్యాసంవత్సరమే అందించిన క్రమంలో ఎక్కడైన విద్యార్థులకు ఈ కిట్ అందకుంటే, ఆ దిశలో చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి పాఠశాల పరిధిలో బాలిక భద్రత కోసం చర్యలు తీసుకుంటున్నామన్నారు.

పాఠశాలలనిర్వహణ, నూతనంగా అందుబాటులో తెచ్చిన సాంకేతిక సదుపాయాలపై పర్యవేక్షణకు ఒక ప్రత్యేక అధికారికి బాధ్యతలు అప్పగిస్తామ న్నారు. పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలని సూచిస్తున్నారు. అలా చేయడంవలన ఆయా పాఠ్యంశాలపై మీద గట్టిపట్టున్న ఉపాధ్యాయుల సేవలను సమర్ధంగా వినియోగించుకోవాలని అధి కారులను ఆదేశిస్తున్నారు. ఉపాధ్యాయుల్లో అపార ప్రతిభ ఉంటుందని. ఆ ప్రతిభను వ్యక్తికరించే దిశలో చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఉపాధ్యాయులను మంచి చదువుల కోసం వాడుకోవాలని, అందుకనే నూతన విద్యావిధానమని సిఎం జగన్మోహనరెడ్డి స్పష్టం చేస్తున్నారు. విద్యార్థులకు మనం 8వ తరగతిలోనే ట్యాబ్స్ ఇస్తున్నామన్నారు. ఇవి మంచి ఎడ్యుకేషనల్ కంటెంట్‌తో ఉంటాయి.

మారే తరగతికి అనుగుణంగా కంటెంట్ ఉంటుందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు నైపుణ్యం ఉన్న టీచర్లతో బోధనకే నూతన విద్యా విధానమని ముఖ్యమంత్రి తెలిపారు. అమలులోకి వచ్చిన నూతన విద్యా విధానంలో ఒక స్కూలు మూసేయ కూడద ≫2



# ఢిల్లీ ఆర్డినెన్స్‌కు లోక్‌సభ ఓకే

## బిల్లుపై చర్చలో ఆప్, విపక్ష సభ్యుల రభస

**న్యూఢిల్లీ,ఆగస్టు 3:** ఢిల్లీ కేంద్రపాలిత ప్రాంతం దేశరాజధాని ప్రాదేశిక ప్రాంతంలో అధికారుల నియామకాలు, బదలీలకు సంబంధించి ప్రవేశపెట్టిన సవరణ బిల్లుకు మూజువాణి ఓటుతో లోక్‌సభ ఆమోదం తెలిపింది. మొత్తం విపక్షం వాకౌట్‌చేయడంతో అధికార పక్ష సభ్యుల మెజార్టీతో ఈ బిల్లును ఆమోదించారు. ఢిల్లీలో పాలనా సేవల నియంత్రణ బిల్లును ఆమోదిస్తున్నట్లు స్పీకర్‌ప్రకటించారు. తీవ్రస్థాయిలో వాగ్యుద్ధం, చర్చలుజరిగిన అనంతరం ప్రతిపక్షం సభనుంచి వాకౌట్‌చేసింది. బిల్లును ఏకపక్షంగా లోక్‌సభ ఆమోది స్తోందని చెపుతూ బిల్లు ఆమోదం పొందిన తర్వాత విపక్షం బాయ్‌కాట్‌చేసింది. అంతకుముందు నుంచి కూడా ప్రతిపక్షకూటమి ఇండియాలో భాగస్వామిగా ≫2

# వర్సిటీలు, ట్రిపుల్ ఐటిలలో నియామకాలకు గ్రీన్‌సిగ్నల్

### 3295 మంది అధ్యాపక పోస్టులకు 23న నోటిఫికేషన్ జారీ
### సెప్టెంబరు 3,4 వారాల్లో ఆన్‌లైన్ పరీక్షలు
### అక్టోబరు 10 నాటికి ఫలితాలు విడుదల
### నవంబరు 15 నాటికి ఇంటర్వ్యూలు సహా నియామక ప్రక్రియ పూర్తి

**విజయవాడ.ఆగస్టు 3,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు, ట్రిపుల్ ఐటీలలో అధ్యాపకులు నియామకాలకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు.ట్రిపుల్ ఐటీలలో అధ్యాపకులు నియామకాలపై సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఉన్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో విశ్వవిద్యాలయాలు, ట్రిపుల్ ఐటీల్లో 3295 పోస్టుల భర్తీకి సీఎం జగన్ ఆమోదం తెలిపారు. నవంబరు నాటికి నియామక ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. విశ్వ విద్యాలయాల్లో ప్రొసెసర్ పోస్టుల భర్తీపై ఆగస్టు 23న నోటిఫికేషన్ జారీ అవుతుంది. మొత్తం 3295 అధ్యాపక పోస్టులకు సంబంధించి ఈ నోటిఫికేషన్ ఉంటుంది. సెప్టెంబరు 3,4 వారాల్లో పరీక్షలు నిర్వహిస్తారు. అక్టోబరు 10 నాటికి పరీక్షా ఫలితాలు విడుదల చేస్తారు. రిటన్ టెస్ట్ ఫలితాలు విడుదల అనంతరం నెల రోజుల్లో ఇంటర్వ్యూలు నిర్వహిస్తారు. నవంబరు 15 నాటికి ఇంటర్వ్యూలు సహా నియామక ప్రక్రియ పూర్తవుతుంది. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఈ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకుంటారు. ఆన్‌లైన్ పరీక్షా విధానంలో ప్రతిభ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

రాష్ట్ర వ్యాప్తంగా అన్ని విశ్వవిద్యాలయాల్లో పూర్తి స్థాయి రెగ్యులర్ సిబ్బంది నియామకానికి సమావేశంలో సిఎం జగన్ అంగీకరించారు. విశ్వవిద్యాలయాల్లో 2635 అసిస్టెంట్ ప్రొపెసర్లు, అసోసియేట్ ప్రొపెసర్లు, ప్రొపెసర్లుతో పాటు ట్రీపుల్ ఐటీల్లో 660 పోస్టుల భర్తీ చేస్తారు. ఇప్పటికే వైద్య ఆరోగ్యశాఖలో దాదాపు 51వేల పోస్టులను భర్తీ చేస్తారు. ఉన్నత విద్యాశాఖలో అత్యున్నత ప్రమాణాల కల్పనలో భాగంగా ఇప్పటికే ప్రపంచ స్థాయి కరిక్యూలమ్ ఏర్పాటు దిశగా సన్నాహాలు చేస్తున్నారు. ఈ అంశాలన్నింటి ఉటంకిస్తూ సీఎం జగన్ సమావేశంలో మాట్లాడుతూ ట్రిపుల్‌ఐటీలో 660 అధ్యాపక, సహాయక ప్రొపెసర్లు, సంయుక్త ప్రొపెసర్లు, ప్రొఫెసరు పోస్టుల భర్తీకి అధికారులు చేసిన ప్రతిపాదనలకు అంగీకరిస్తున్నట్లు తెలిపారు. ≫2

# ఆర్-5 జోన్‌లో ఇళ్ల నిర్మాణంపై స్టే

## రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు షాక్

**విజయవాడ,ఆగస్టు13,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వానికి రాష్ట్ర హైకోర్టు ఊహించని షాకిచ్చింది. అమరావతిలో సిఆర్డీఏ పరిధిలో ఆర్-5 జోన్ ఇళ్ల నిర్మాణంపై రాష్ట్ర హైకోర్టు స్టే విధించింది. ఇళ్ల నిర్మాణాలు నిలిపివేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. గురువారం ఆ మేరకు హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులను జారీ చేసింది. ఆర్-5 జోన్ ఇళ్ల నిర్మాణాన్ని నిలువరించాలని కోరుతూ దాఖలైన వ్యాజ్యాలపై జస్టిస్ డీవీఎస్ఎస్ సోమయాజులు, జస్టిస్ సీహెచ్ మానవేంద్రరాయ్, జస్టిస్ రవినాథ్ తిల్హారిలతో కూడిన హైకోర్టు త్రిసభ్య ధర్మాసనం ఈ తీర్పు వెలువరించింది. రాజధానేతర ప్రాంత వాసులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు అమరావతి ఆర్-5 జోన్ ఏర్పాటు చేసారు. 1402 ఎకరాలను గుంటూరు, ఎన్టీఆర్ జిల్లా కలెక్టరుకు బదిలీ చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. హైకోర్టు, సుప్రీం కోర్టుల్లో రైతులు దాఖలు చేసిన పిటిషన్లపై విచారించిన అనంతరమే ఆ న్యాయస్థానాల ఆదేశాలను అనుసరించి ప్రభుత్వం ఆ స్థలాల్లో ఇళ్ళ స్థలాలు పంపిణీ చేసింది. ఈ స్థలాల్లో సిఎం జగన్ గత నెలలో ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపనచేసారు. గుంటూరు, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్లులకు బదిలీ చేస్తూ ఇచ్చిన జీవో ఇచ్చారు. అయితే ఆర్-5 ≫2

# పవన్ మూడోవిడత వారాహి యాత్ర 10 నుంచి

### విశాఖలో యాత్ర మొదలు: నాదెండ్ల

**విజయవాడ.ఆగస్టు3,ప్రభాతవార్తప్రతినిధి:** జనసేన అధినేత పవన్ కల్యాణ్ మూడో విడత వారాహి విజయయాత్ర ఈ నెల 10 నుంచి విశాఖపట్టణంలో మొదలవుతుందని ఆ పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. వారాహి యాత్ర ఏర్పాట్లపై ఉమ్మడి విశాఖపట్టణం జిల్లా నాయకులతో ఆయన గురువారం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ గత రెండు విడతల్లో నిర్వహించిన వారాహి విజయయాత్రను ≫2



సాగునీటి ప్రాజెక్టులపై పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇస్తున్న చంద్రబాబు నాయుడు

# గోదావరి నీళ్లు సీమకు ఇవ్వడమే నా లక్ష్యం

### మూడు నెలల్లో వైఎస్సార్సీ పని ఖాళీ: మాజీ సిఎం చంద్రబాబు

**అనంతపురం, ఆగస్టు 3 ప్రభాతవార్త బ్యూరో:** గోదావరి నీళ్లను రాయలసీమకు ఇవ్వటమే తన జీవిత లక్ష్యం అని, మూడు నెలల్లో వైఎస్సార్సీ పని అయిపోతుందని మళ్లీ ఎప్పుడు వైఎస్సార్సీ అధికారంలోకి రాదని టిడిపి జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వెల్లడించారు. సాగునీటి ప్రాజెక్టుల సందర్శన కార్యక్రమంలో భాగంగా అనంతపురంలోని వైవిఆర్ కళ్యాణ మండపంలో గురువారం సాగునీటి ప్రాజెక్టులపై టిడిపి అధినేత చంద్రబాబునాయుడు పవర్‌పాయింట్ ప్రజంటేషన్ చేశారు. అనంతపురం జిల్లాలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులకు టిడిపి హయాంలోనే ఎక్కువ నదులు ఖర్చు చేశామని వైఎస్సార్సీ హయాంలో ఏమి చేయలేదని పలు లెక్కలతో చంద్రబాబు వివరించే ప్రయత్నం చేశారు. హంద్రీనీవా సుజల స్రవంతి పథకంలో భాగంగా జీడిపల్లి రిజర్వాయర్‌ను నిర్మించి నీళ్ల ఇవ్వడం వల్లే కియా కార్ల ఫ్యాక్టరీ వచ్చిందని అది టిడిపి వల్లే సాధ్యమైందని ఆయన వెల్లడించారు. వైఎస్సార్సీ హయాంలో ప్రాజెక్టులకు చేసింది ఏమీ లేదని ఆయన దుయ్యబట్టారు. సిఎం జగన్ ప్రాజెక్టుల కోసం ఏం చేయకపోగా ≫2




# ఇసుక తవ్వకాలు ఆపండి

### ఎన్జీటీ ఆదేశం

**విజయవాడ,ఆగస్టు3,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఇసుక తవ్వకాలు వెంటనే ఆపాలని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్జీటీ) తీర్పును వెల్లడించింది. నాగేంద్రకుమార్ ధాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను ≫2



గురువారం మన్యం బంద్ కారణంగా పాడేరులో రోడ్లు నిర్మానుష్యంగా మారిన దృశ్యం - '3'లో





గురువారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీకి తన సోదరుడు ఆర్‌కె చక్రవర్తి ఆత్మకథను బహూకరిస్తున్న బిజెపి ఎంపి, ప్రముఖ నటి హేమమాలిని

# లోక్‌సభ ఓకే

≫ ఉన్న ఆమ్ ఆద్మీపార్టీ సభ్యులు సభలో తీవ్ర అభ్యంతరాలు లేవనెత్తారు. విపక్ష కూటమి సైతం ఢిల్లీసేవలు బిల్లు కేంద్రం పరిధిలో ఉంటే ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలను నియంత్రించడమే అవుతుందని, నిష్క్రియ ప్రభుత్వాలుగా మార్చడానికి, అధికార పక్షం రాజకీయ లబ్ధికే చేపట్టిందని విమర్శలు చేసారు. మణిపూర్ హింస పైనా చర్చజరగాలని డిమాండ్‌తోపాటు సేవల నియంత్రణ బిల్లును వెనక్కితీసుకోవాలంటూ విపక్షాలు నిరసనలు ప్రకటించాయి. బిల్లు ప్రవేశపెట్టడంలోని ఆంతర్యాన్ని వివరిస్తూ హోంమంత్రి సుదీర్ఘ ప్రసంగంచేసారు. ప్రతిపక్షాలు అడ్డుకోవడం అర్థరహితమని, ఈ బిల్లుతో పర్యవేక్షక అధికారాలు మొత్తంకేంద్రం పరిధిలోనే ఉండాలని స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచి కొనసాగుతోందని ఆనాటి రాజకీయ ఉద్దండులు సైతం ఇదే చెప్పారని, ఢిల్లీకి రాష్ట్రహోదాను కూడా వ్యతిరేకించారని అమిత్‌షా తన ప్రసంగంలో విపక్షాలను దుయ్యబట్టారు. ఎట్టకేలకు ప్రతిపక్షం వాకౌట్‌తో ఢిల్లీ సేవల నియంత్రణ బిల్లు లోక్‌సభలో ఆమోదం పొందింది.

**నెహ్రూ, అంబేద్కర్‌లే ఢిల్లీకి రాష్ట్రహోదా వ్యతిరేకించారు: అమిత్‌షా**

ప్రతిపక్ష పార్టీలు తమ కూటమి గురించి మాత్రమే కాకుండా ఢిల్లీ గురించి ఆలోచించాలని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా సూచించారు. కేంద్రం పార్లమెంటులోప్రవేశపెట్టిన ఢిల్లీ అధికారుల నియంత్రణ బిల్లుపై జరుగుతున్న చర్చలోభాగంగా ఆయన విపక్షాలకూటమి ఇండియాపై చురకలువేసారు. జవహర్‌లాల్ నెహ్రూ, అంబేద్కర్ వంటి నాయకులే ఢిల్లీకి రాష్ట్రహోదాను వ్యతిరేకించారని గుర్తుచేసారు. మీకూటమిలో ఉన్నారన్న ఒక్క కారణంచేత ఢిల్లీలో జరుగుతున్న అవినీతికి మద్దతు పలకవద్దని అన్ని పార్టీలను కోరుతున్నానని, ఎందుకంటే ఈకూటమి ఉన్నప్పటికీప్రధానిమోడీ రాఉన్న ఎన్నికల్లో పూర్తి మెజార్టీతో విజయం సాధిస్తారని ప్రకటించారు. ప్రస్తుతం ఢిల్లీలో ఆమ్ ఆద్మీపార్టీ అధికారంలో ఉందని, ఆపార్టీ కొత్తగా ఏర్పడిన ప్రతిపక్షాలకూటమి ఇండియాలోభాగం అయింది.

ఈక్రమంలోనే అమిత్‌షా ఈసూచనలుచేసారు. అలాగే ఆప్‌పై తీవ్ర స్థాయి విమర్శలుకూడాచేసారు. 2015లో ఢిల్లీలో ఆపార్టీ అధికారంలోకి వచ్చింది. వారి ప్రధన ఉద్దేశ్యం ఘర్షణ పడటమే. ఇక్కడ బదిలీల అంశం సమస్యకాదని, వారి బంగ్లాల నిర్మాణం వంటి వాటిలో జరుగుతున్న అవినీతిని దాచేందుకు విజిలెన్స్ విభాగాన్ని నియంత్రిస్తుండటమే అసలు సమస్య అని అన్నారు. 2015 ముందువరకూ వివిధ ప్రభుత్వాల ఆధ్వర్యంలో ఢిల్లీలోని పాలనా వ్యవహారాలు సజావుగా కొనసాగాయని ఆప్‌పై విమర్శల దాడిచేసారు. నెహ్రూ, సర్దార్ పటేల్, సి.రాజగోపాలాచారి, రాజేంద్ర ప్రసాద్, బిఆర్ అంబేద్కర్ వంటి నాయకులు ఢిల్లీకి పూర్తిస్థాయి హోదా ఇవ్వాలన్న ఆలోచనను వ్యతిరేకించారని ఆయన సభలో ప్రస్తావించారు.

# ప్రతి ప్రభుత్వ బడికి అంతర్జాలం

≫ న్నారు. ఒక్క టీచర్‌ను కూడా తొలగించకూడదని అధికారులకు స్పష్టం చేశారు. విద్యారంగంలో సమూల మార్పులతోనే పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఈ వారంలో ప్రతిపాదనలను ఖరారు చేయాలని ఆయన ఆదేశించారు. నూతన విద్యావిధానం అమలుకు తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో చర్చించారు. నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ (ఎన్ఇపి) ప్రకారం.. నాణ్యమైన విద్య, నాణ్యమైన బోధన, నాణ్యతతో కూడిన మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా నూతన విద్యావిధానం అమలు చేయాలని ముఖ్యమంత్రి చెప్పారు. విద్యార్థుల నిష్పత్తికి తగినట్టుగా ఉపాధ్యాయులు ఉండాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ స్పష్టం చేశారు.నాడు-నేడు పనులు నిధుల విడుదల దగ్గర నుంచి పనుల వరకు షెడ్యూల్ ప్రకారం నిర్ణీత సమయంలోగా అన్నీ జరగాలని సిఎం చెప్పారు. దీనివల్ల ఫలితాలు త్వరగా పిల్లలకు అందుతాయన్నారు. నూతన విద్యావిధానం ప్రతిపాదనల ప్రకారం అంగన్‌వాడీ సెంటర్లను మ్యాపింగ్ చేసిన అధికారులు వాటి వివరాలను సిఎంకు తెలిపారు. నూతన విద్యావిధానం కోసం కొత్త తరగతి గదుల నిర్మాణం వల్ల రెండో దశ నాడు-నేడుకు ఎలాంటి భంగం రాకూడదని సిఎం స్పష్టం చేశారు.చదువు మాత్రమే సామాజిక రుగ్మతలను,అసమానతలను తొలిగిస్తుందని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.ప్రతి ఒక్కరు విద్యను అభ్యసించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు.విద్యారంగంలో విప్లవాత్మక మార్పులను నూతన విద్యావిధానం దోహదం చేస్తోందన్నార నాడు,నేడు మొదటి విడుతలో రూ.4000కోట్లకు పైగా వ్యయంతో ఇంచుమించు 16వేల విద్యాలయాల రూపురేఖలు మార్చివేసామన్నారు.ప్రభుత్వ బడులన్నీ ఇప్పుడు కార్పోరేట్ పాఠశాలకు మించిన మౌలిక వసతులు కలిగి వున్నాయన్నారు.పిల్లలు ఇప్పుడు తాము ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులమని ఘనంగా చెప్పుకుంటున్నారన్నారు.నాడు,నేడు రెండో దశ ఖర్చు అంచనా రూ.11,267కోట్లు అని తెలిపారు నాడు,నేడు కింద 468 జూనియర్ కళాశాలలు అభివృద్ధి చేస్తామన్నారు. నాడు,నేడు పనులకు సంబంధించి సచివాలయంలో 12వేల మంది ఇంజినీర్లు,సిబ్బందికి శిక్షణను ఇవ్వనున్నట్లు తెలిపారు. స్కూల్‌లో శానిటేషన్ వ్యవస్థ అత్యంత స్వచ్ఛంగా సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు. టాయిలెట్ల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధను చూపించాలన్నారునాడు-నేడు యథావిధిగా కొనసాగించాలని ఆదేశించారు. కనీసం 21,654 తరగతిగదులు నిర్మించాల్సి ఉంటుందన్నది ప్రాథమిక అంచనా అని అధికారులు తెలిపారు. మొదటి విడత నాడు-నేడు, రెండవ విడత నాడు-నేడు ఇది అదనం అని చెప్పారు. దీనిపై సమగ్ర నివేదిక తయారు చేయాలని సిఎం ఆదేశించారు. ప్రభుత్వ స్కూళ్లలో పిల్లలు ఉండే వాతావరణం కల్పించడానికే నాడు-నేడు మౌలిక వసతులను కల్పిస్తున్నామని, ఈ విషయంలో రాజీపడరాదని చెప్పారు. పాఠశాల విద్యార్థులకు ఉపాధ్యాయులు వర్క్‌బుక్ యాక్టివిటీస్ నిర్వహిస్తారు. వర్క్‌బుక్స్ ద్వారా పిల్లలకు బోధిస్తారు. వర్క్‌బుక్స్‌ను కరెక్ట్‌చేసి పిల్లలకు తగిన సూచనలను అందులోనే పొందుపరుస్తారు.గ్రామీణ ప్రాంతాల్లో అంగన్‌వాడీ కేంద్రాలన్నింటిని పూర్వ ప్రాథమిక విద్యాలయాలుగా మనం మారుస్తున్నామంటే అక్కడ ఆటపాటలతో పాటు విద్యాబుద్దులు నేర్చుకునే పిల్లలకు ఆంగ్లమాధ్యమం కీలకంగా బోధన చేస్తామన్నారు,తెలుగుభాష పట్ల వారిలో మక్కువను పెంచుతామన్నారు. ఈ ఏడాది విద్యాకానుక కింద నూటికి నూరుశాతం పంపిణీ పూర్తయినట్లు అధికారులు సిఎం జగన్ దృష్టికి తీసుకుని వచ్చారు.కోవిడ్ పరిస్థితులు తగ్గుముఖం పడుతున్నందున వచ్చే విద్యాసంవత్సరంలో పిల్లలు పాఠశాలలకు వెళ్లేనాటికే విద్యాకానుక అందించాలన్నారు.వచ్చే ఏడాది విద్యాకానుకను పాఠశాల తెరిచే నాటికే అందించాలన్నారు.వచ్చే ఏడాదినుంచి విద్యాకానుకలో భాగంగా స్పోర్ట్స్ షూస్.స్పోర్ట్స్ డ్రస్,మంచి నాణ్యతతో కూడి ఉండే విధంగా చూడాలన్నారు. స్కూళ్లలో చేరిన ప్రతి విద్యార్థికి డిక్షనరి తప్పని సరిగా అందివ్వాలన్నారు. పాఠ్య ప్రణాళికలో ఒక భాగంగా డిక్షనరీలో ఒక పదాన్ని తెలుగు,ఇంగ్లీషుల్లో విద్యార్ధి అధ్య యనం చేసేదిశలో శిక్షణ ఇవ్వాలన్నారు.8,9,10 తరగతివిద్యార్థులు డిజిటల్ లెర్నింగ్‌కు వీలైనపరిస్థితు లుండాలన్నారు.రాష్ట్రంలో ప్రతిపార్లమెంటు నియోజకవర్గానికి ఒక నైపుణ్యాభివృద్ధి కళాశాల ఏర్పాటు వేగవంతంగా జరగాలన్నారు.

పాఠశాలల నిర్వాహణ కీలక బాధ్యత కావాలన్నారు.పాఠశాలల్లో ఎటువంటి మరమ్మత్తులు వచ్చినా, ఏదైనా సమస్యలు వచ్చినా వెంటనే పరిష్కరించుకోవడానికి కంటిజెన్సీ ఫండ్‌ను ఏర్పాటు చేసుకోవాలన్నారు.ప్రతి పాఠశాలల్లోను విధిగా ఈ ఫండ్ ఉండాలన్నారు.దీనిపై ఎస్ఓపీలను తయారు చేసుకోవాలన్నారు.నూతన విద్యావిధానం అమలుపై అన్ని రకాలుగా సిద్ధం కావాలని,ఆ దిశగా అడుగులు ముందుకేయాలన్నారు, పాఠ్యపుస్తకాల ముద్రణ నాణ్యతను పెంచడంతో పాటు,కనీసం మూడో తరగతి నుంచి పాఠ్యంశాల వారిగా ఉపాధ్యాయులు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ తరగతి నుంచే టోఫెల్ శిక్షణ ఉంటుందని పనుర్ధాటించారు.సీబీఎస్ఈ అఫిలియేషన్‌పై ముఖ్యమంత్రి జగన్‌కు అధికారులు వివరించారు,ముందుగా 1000 స్కూల్స్‌ను అఫిలియేషన్ ఉండేలా చర్యలు తీసుకోవాలని,ఐసీఎస్ ఈ అఫిలియేషన్ మీద కుడా దృష్టి పెట్టాలని అధికారులకు సీఎం జగన్మోహనరెడ్డి సూచించారు.ప్రభుత్వం పూర్వప్రాథమిక విద్య,ప్రాథమిక విద్యాస్థాయి నుంచే విద్యతో పాటు సామాజిక అవగాహన కలిగించే దిశలో పాఠ్యప్రణాళికను రూపొందించి విద్యను అందించేందుకు కార్యచరణను చేపట్టిందన్నారు.



ఎంపి రామ్ మోహన్‌నాయుడు నాయకత్వంలో ఎపి సర్పంచ్‌లు గురువారం న్యూఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కలుసుకొన్న దృశ్యం

# ఆర్థిక పరిస్థితి ఎటువంటి సంక్షోభంలో లేదు

## ఎపి ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి

**విజయవాడ,ఆగస్టు3,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి ఆర్థిక పరిస్ద్తితి ఎటువంటి సంక్షోభంలో లేదని రాష్ట్ర ఫైనాన్స్ శాఖామంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి స్పష్టం చేసారు.గత ప్రభుత్వం సంక్షేమం పేరిట హద్దులు మీరి అప్పులు చేసి,వ్యక్తిగత ప్రయోజనాలకు వాడుకున్నారన్నారు.తమ ప్రభుత్వం గత ప్రభుత్వంతో పోల్చుకుంటే చాలా తక్కువ అప్పులను చేసిందని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటు సాక్షిగా వెల్లడించారన్నారు. గురువారం సచివాలయంలో రాజేంద్రనాథ్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఎపి అప్పుల గురించి అత్యున్నత చట్టసభలో గణాంకాలతో సహా ఆర్థిక మంత్రి వెల్లడించినా తెలుగుదేశంకు చెందిన కొంత మంది నాయకులు,మేధావులుగా తమను తాము ప్రకటించుకున్న వారు.ఆర్థిక నిపుణులు రాష్ట్ర ఎకానమీపై నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారన్నారు. గతంలో ఎప్పుడు అప్పులపై రాష్ట్రానికి కేంద్రం సహకరించకూడదని వీళ్ళంతా అబద్దాలను ప్రచారంలోకి తీసుకుని రావడం ద్వారా పలు కుట్రలు చేసారన్నారు.కేంద్ర ఆర్థిక మంత్రి దేశాన్ని ఉద్దేశించి మాట్లాడితే దాన్ని నమ్మరన్నారు.కొత్తగా వచ్చిన రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు పురంద్రేశ్వరి మాట్లాడితే అవి అబద్దాలైన కొందరు పనిగట్టుకుని కొండంతలు చేసి ప్రచారం చేస్తున్నారన్నారు.కే సంద్రమంత్రి నిర్మలా సీతారామన్ మాటలను జనంలోకి వెళ్ళనివ్వడం లేదన్నారు.ఆమె మాటలు అబ్దద్ధమన్నట్లు మాట్లాడుతున్నారన్నారు.ఆర్బీఐ చెప్పినా నమ్మం అంటారన్నారు.స్వయం ప్రకటిత మేధావులుచెబితే అదేకరెక్ట్ అంటాడన్నారు. దేశంలో నిబంధనలు ఉండవా ? మన రాష్ట్రానికి ప్రత్యేకంగా రూల్స్ ఉంటాయా? అని ఆయన ప్రశ్నించారు. 2019లో చంద్రబాబు అధికారం నుంచి దిగేనాటికి ఉన్న రాష్ట్ర అప్పు 2,64లక్షల కోట్లు అన్నారు. 2023లో అప్పు రూ.4.22లక్షల కోట్లు అన్నారు. అంటే తమ ప్రభుత్వం నాలుగేళ్ళలో చేసిన అప్పు 1.77లక్షల కోట్లు అన్నారు.సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ ద్వారా గత ప్రభుత్వం రూ.20వేల కోట్లు గత ప్రభుత్వం చేసిందన్నారు.2019 ఏప్రిల్ నెలలో 5వేల కోట్లు అప్పు చేసి,పసుపు,కుంకుమ పేరిట వాడిన విషయం,దారిమళ్ళించిన విషయం వాస్తవమా? కాదా? అన్నారు.కార్పోరేషన్ ద్వారా తమ ప్రభుత్వం చేసిన అప్పు కేవలం రూ.10.200వేలకోట్లు అన్నారు. గత ప్రభుత్వ హయంలో రెవెన్యూలోటు 2.4శాతం, అప్పుడు జాతీయసగటు 2.5శాతం అన్నారు.మా ప్రభుత్వంలో రెవెన్యూ లోటు 2.7శాతమన్నారు.ఇప్పుడు జాతీయ సగటు 4.8శాతం రెవెన్యూలోటు ఉందన్నారు.జాతీయ సగటులో సగం మాత్రమే రాష్ట్రంలో రెవెన్యూలోటు ఉందన్నారు.

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:03/08/23

DAY - SINGAM SERIES Dr No:198
1st Prize Rs.100000/- 314925
2nd Prize Rs.7000/- 06569
3rd Prize Rs.3500/-
19576 34527 39001 52701 61271
67480 76050 77346 78215 79198
4th Prize Rs.200/-
0564 1435 4234 4713 6089 7750 8017
8212 9350 9529
5th Prize Rs.100/-
0082 0141 1420 1820 2493 3507 3693
5839 7081 9555
6th Prize Rs.50/-
0031 1769 3059 4977 6256 7590 9219
0329 1903 3195 5141 6487 7744 9232
0699 1906 3197 5147 6629 7884 9294
0703 1974 3402 5199 6717 7980 9398
0831 2015 3671 5274 6731 8137 9503
0981 2028 3679 5289 6744 8435 9606
0999 2115 3850 5373 6830 8482 9629
1088 2137 4188 5496 6962 8493 9798
1092 2269 4300 5521 7092 8506 9976
1154 2416 4324 5588 7106 8812 9995
1181 2517 4350 5931 7252 8937
1195 2797 4402 6044 7301 8953
1301 2834 4694 6055 7478 9015
1577 2840 4935 6100 7486 9159
1593 2937 4952 6142 7575 9165

DAY - KUIL SERIES Dr No:198
1st Prize Rs.100000/- 771253
2nd Prize Rs.7000/- 06972
3rd Prize Rs.3500/-
07312 16196 34698 37532 44768
54921 72558 75668 82841 92407
4th Prize Rs.200/-
0570 1243 1642 2621 2655 4053 5827
9292 9774 9994
5th Prize Rs.100/-
0901 1408 1716 2266 2605 4153 4631
7355 7706 8232
6th Prize Rs.50/-
0154 0843 1998 3674 5512 7033 8943
0204 0862 2243 3713 5519 7158 9062
0299 0881 2353 3736 5575 7164 9302
0314 0905 2512 3793 6087 7225 9448
0363 1095 2555 4008 6309 7401 9510
0437 1107 2580 4088 6323 7732 9585
0451 1119 2694 4095 6377 7735 9727
0586 1161 2843 4115 6381 7876 9743
0623 1173 2894 4425 6387 7952 9770
0701 1388 2955 4567 6397 8163 9972
0708 1426 3098 4722 6413 8193
0757 1506 3338 4940 6416 8200
0805 1549 3429 5216 6429 8282
0827 1757 3489 5385 6457 8463
0832 1975 3627 5419 6900 8656

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:03/08/23

DAY - ROSA SERIES Dr No:198
1st Prize Rs.100000/- 676894
2nd Prize Rs.7000/- 33730
3rd Prize Rs.3500/-
04897 09707 24882 48592 50588
63595 64155 83787 89052 96213
4th Prize Rs.200/-
1803 3160 3634 3667 5620 5644 6305
6410 6652 7639
5th Prize Rs.100/-
2090 2183 3503 3878 5386 6019 6493
7632 8095 9427
6th Prize Rs.50/-
0150 2021 3695 5165 6277 8179 9512
0364 2055 3732 5281 6435 8246 9558
0477 2417 3979 5286 6770 8252 9596
0666 2473 4007 5300 6780 8339 9653
0930 2640 4091 5447 6808 8486 9722
1007 2678 4185 5591 6813 8554 9751
1079 2733 4231 5763 6885 8587 9785
1226 2929 4246 5766 6989 8793 9825
1319 3011 4498 5914 7107 8830 9847
1342 3079 4585 5918 7427 8839 9919
1498 3194 4658 5938 7672 8876
1660 3271 4734 6001 7746 8983
1851 3338 4737 6012 7756 9089
1960 3437 4780 6121 8007 9253
1964 3443 5091 6219 8009 9298

DAY - DEAR SERIES Dr No:198
1st Prize Rs.100000/- 937481
2nd Prize Rs.7000/- 97984
3rd Prize Rs.3500/-
06793 09873 25710 33075 62893
67159 67518 79663 95361 98441
4th Prize Rs.200/-
0384 1071 1116 1811 3251 4941 5537
8597 9261 9694
5th Prize Rs.100/-
0074 0340 0836 1162 2302 4859 6588
9071 9604 9693
6th Prize Rs.50/-
0234 2049 3134 4466 5843 6935 8517
0400 2072 3221 4500 6047 7030 8950
0797 2083 3360 4562 6048 7119 9038
0804 2195 3374 4797 6165 7384 9174
1056 2577 3498 4842 6179 7621 9267
1144 2600 3533 4884 6218 7776 9464
1191 2610 3565 4890 6329 7887 9634
1224 2633 3770 4910 6387 7923 9864
1369 2665 3821 4932 6688 7925 9943
1460 2668 3984 5081 6705 8038 9992
1466 2717 4213 5092 6726 8087
1672 2796 4230 5178 6728 8108
1675 2827 4248 5249 6732 8128
1805 2913 4445 5720 6827 8160
1955 3028 4457 5787 6891 8323

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:03/08/23

DAY - THANGAM SERIES Dr No:198
1st Prize Rs.100000/- 479139
2nd Prize Rs.7000/- 06220
3rd Prize Rs.3500/-
01831 18718 26111 33367 41229
42596 51868 65046 75777 77533
4th Prize Rs.200/-
1070 3030 3220 3612 3834 4925 5549
6112 6193 8383
5th Prize Rs.100/-
2268 2447 3908 4353 6882 7537 7558
8192 8671 9691
6th Prize Rs.50/-
0019 1817 3519 5399 6688 7613 9295
0507 2026 3886 5580 6756 7993 9338
0528 2212 3930 5667 6895 7996 9377
0569 2331 3992 5698 7019 8238 9451
0772 2381 3993 5780 7039 8318 9674
0917 2551 4024 5940 7080 8546 9752
0979 2649 4362 6125 7180 8572 9802
1228 2857 4399 6214 7199 8641 9934
1297 2936 4765 6267 7217 8655 9957
1667 3098 4817 6389 7220 8728 9974
1687 3116 4848 6470 7265 8813
1738 3228 4955 6575 7303 8898
1770 3252 5032 6603 7335 8941
1801 3283 5118 6619 7356 8982
1808 3407 5178 6671 7516 9260

DAY - VAIRAM SERIES Dr No:57
1st Prize Rs.50000/- 685328
2nd Prize Rs.7000/- 93308
3rd Prize Rs.3500/-
15027 15126 21376 28475 58725
71807 73878 83273 83930 91583
4th Prize Rs.200/-
0411 1247 1284 2432 2956 5925 7239
8233 9418 9633
5th Prize Rs.100/-
2038 2057 3037 4378 5258 6349 7494
8179 8278 9928
6th Prize Rs.50/-
0029 1885 3188 4297 5641 7178 9003
0078 1972 3291 4597 5700 7259 9008
0088 2022 3394 4611 5855 7286 9061
0097 2075 3571 4665 5857 7298 9297
0287 2299 3598 4793 6008 7377 9302
0378 2335 3599 4810 6035 7474 9448
0392 2408 3670 4879 6048 7514 9475
0461 2493 3790 5051 6209 7710 9656
0581 2673 3847 5136 6373 7744 9688
0603 2677 3931 5183 6620 7778 9693
0614 2751 3997 5204 6705 7999
0637 2871 4246 5229 6711 8374
0736 2879 4250 5305 6852 8511
1064 2925 4268 5374 6991 8694
1857 3083 4274 5408 7168 8996

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:03/08/23

DAY - NALLANERAM SERIES Dr No:198
1st Prize Rs.50000/- 327516
2nd Prize Rs.7000/- 46569
3rd Prize Rs.3500/-
04075 07840 19970 21158 42950
63250 76868 82589 91427 99968
4th Prize Rs.200/-
0395 1003 1338 1882 1915 3997 5539
7620 8014 8277
5th Prize Rs.100/-
1103 2215 2423 2636 3847 3859 4544
5884 6899 9186
6th Prize Rs.50/-
0186 1651 2695 3885 5151 6528 8399
0213 1714 2733 4265 5160 6583 9202
0299 1805 2791 4292 5208 6683 9393
0369 2056 2974 4420 5229 7010 9444
0394 2071 3011 4462 5376 7039 9506
0591 2190 3077 4512 5504 7102 9654
0683 2212 3179 4650 5530 7169 9671
0688 2235 3190 4694 5532 7246 9692
0740 2276 3334 4703 5671 7578 9794
0845 2365 3449 4798 5807 7740 9848
0985 2385 3566 4814 5838 7838
1231 2419 3607 4892 6067 8045
1284 2477 3694 4917 6363 8177
1430 2609 3762 4954 6404 8293
1592 2677 3769 5141 6417 8314

DAY - MANI SERIES Dr No:57
1st Prize Rs.50000/- 574637
2nd Prize Rs.7000/- 66823
3rd Prize Rs.3500/-
05570 38477 58943 61680 66645
76568 87472 88011 88965 92595
4th Prize Rs.200/-
0221 1822 2276 3684 4484 5122 6196
7283 8113 9705
5th Prize Rs.100/-
1104 5113 5128 5869 7401 7965 8084
9330 9449 9574
6th Prize Rs.50/-
0050 1467 3036 4395 6058 7779 9275
0162 1603 3139 4717 6240 7859 9283
0304 1844 3202 5233 6257 8013 9341
0322 1963 3275 5270 6275 8085 9373
0546 2211 3345 5320 6523 8361 9389
0578 2214 3361 5351 6663 8459 9484
0597 2292 3645 5433 6837 8681 9680
0626 2355 3695 5687 7061 8769 9789
0709 2446 3706 5712 7260 8792 9861
0763 2556 3776 5892 7286 8849 9960
0966 2727 3976 5926 7345 8922
1080 2767 4011 5958 7601 8967
1164 2828 4110 5968 7630 9009
1312 2957 4130 5998 7640 9107
1319 3004 4190 6053 7680 9171

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:03/08/23

DAY - KUMARAN SERIES Dr No:198
1st Prize Rs.50000/- 724774
2nd Prize Rs.7000/- 66198
3rd Prize Rs.3500/-
01061 30322 32009 44201 45733
64844 65334 79334 80741 83146
4th Prize Rs.200/-
0752 3279 4826 5163 5537 5792 6108
6951 9619 9706
5th Prize Rs.100/-
0329 1487 2021 2067 3757 4981 7583
8111 9806 9840
6th Prize Rs.50/-
0134 1368 2525 4080 5569 7189 8793
0169 1387 2592 4094 5703 7301 8929
0198 1398 2851 4097 5932 7403 8930
0201 1430 2857 4161 6349 7521 8955
0213 1441 2908 4235 6358 7543 9473
0359 1467 2928 4279 6437 7550 9501
0418 1661 3126 4525 6469 7754 9503
0484 1670 3199 4712 6602 7817 9522
0568 1700 3297 4765 6731 8076 9625
0623 1900 3316 4806 6739 8081 9726
0652 2129 3346 4906 6812 8474
0672 2175 3447 4952 6862 8566
0832 2406 3587 4968 6947 8665
0900 2408 3736 5376 7076 8695
1181 2455 3942 5496 7118 8778

DAY - VISHNU SERIES Dr No:198
1st Prize Rs.50000/- 982140
2nd Prize Rs.7000/- 54940
3rd Prize Rs.3500/-
00846 19145 24229 41075 42415
44045 71232 79371 82121 97220
4th Prize Rs.200/-
0799 0934 1365 2045 4063 6926 7383
9002 9317 9395
5th Prize Rs.100/-
1202 1385 1607 1847 1922 3692 4736
6580 8065 9908
6th Prize Rs.50/-
0343 1317 2792 4113 5859 7728 9210
0436 1356 2890 4124 5867 7851 9276
0472 1436 2917 4243 5902 7999 9378
0509 1448 2925 4401 6084 8106 9469
0579 1471 3081 4581 6185 8119 9739
0612 1482 3102 4726 6404 8482 9770
0709 1542 3206 4803 6744 8552 9833
0746 1797 3226 4904 6749 8664 9869
0824 2310 3317 5037 6871 8711 9876
0862 2424 3421 5187 7017 8716 9948
0911 2498 3694 5366 7087 8836
0918 2511 3732 5375 7146 8885
0947 2579 3742 5494 7318 8947
1189 2685 3769 5538 7468 9028
1311 2772 4006 5618 7721 9108

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:03/08/23

SWARNALAXMI SERIES Dr No:198
1st Prize Rs.50000/- 831933
2nd Prize Rs.7000/- 64213
3rd Prize Rs.3500/-
18832 29136 31316 42436 53461
64624 75243 86121 86870 97717
4th Prize Rs.200/-
2316 3149 4797 4876 5742 6063 6104
6943 7723 8781
5th Prize Rs.100/-
1073 1169 1897 2218 2864 5376 6812
8021 8530 9783
6th Prize Rs.50/-
0082 1100 2520 4024 5873 7437 9235
0188 1101 2761 4041 5963 7492 9267
0318 1141 2943 4074 6060 7513 9277
0374 1431 3070 4103 6264 7550 9430
0403 1554 3188 4154 6334 7593 9748
0531 1625 3370 4473 6521 7763 9845
0609 1746 3403 4701 6646 7941 9852
0611 1776 3413 4708 6677 7962 9857
0668 1781 3481 5085 6718 8177 9884
0672 1838 3598 5394 6997 8221 9957
0716 1867 3729 5412 7043 8317
0727 2140 3747 5575 7111 8635
0728 2298 3759 5612 7241 8663
0884 2496 3811 5642 7373 9108
1044 2511 3940 5662 7415 9172

DAY - LION SERIES Dr No:57
1st Prize Rs.50000/- 417912
2nd Prize Rs.7000/- 52964
3rd Prize Rs.3500/-
17431 28463 39765 41756 52637
62622 74543 85526 85673 96924
4th Prize Rs.200/-
0551 1417 1568 4634 4894 5640 5795
6735 8703 9425
5th Prize Rs.100/-
0478 1225 1248 2254 3281 3523 4379
7972 8934 9132
6th Prize Rs.50/-
0033 2332 3374 5842 6605 7587 8958
0150 2485 3437 5850 6607 7768 9207
0193 2752 3575 5931 6609 7821 9270
0674 2767 3687 5948 6754 7967 9301
0758 2768 3806 6142 6755 7994 9323
0762 2875 3972 6223 6765 8112 9489
0943 2932 4138 6237 6855 8350 9603
1013 3021 4871 6277 6991 8357 9648
1151 3033 4896 6297 7121 8632 9943
1459 3038 4960 6315 7126 8681 9955
1909 3216 5094 6324 7299 8725
2081 3260 5374 6349 7444 8795
2120 3309 5639 6439 7463 8841
2131 3341 5704 6445 7487 8865
2308 3365 5723 6464 7575 8872

# నియామకాలకు గ్రీన్‌సిగ్నల్

≫ వాటిని కుడా ఈ రి క్రూట్‌మెంట్‌లోనే భర్తీ చేయాలన్నారు.నిర్దేశించిన ప్రమాణాలతో అభ్యర్థులు కచ్చితంగా క్వాలిఫై కావాలన్నారు.నూటికి నూరు వాతం మెరిట్ ఉండాలన్నారు.అదే విధంగా ఇప్పటికే కాంట్రాక్ట్ విధానంలో పనిచేస్తున్న వారికి సంవత్సరానికి 1 మార్కు చొప్పున గరిష్టంగా 10 మార్కులు వెయిటేజీ ఇవ్వాలని అధికారులు చేసిన ప్రతిపాదనను సిఎం జగన్ అంగీకరించారు.ఇంటర్వ్యూ(మౌఖిక పరీక్ష) సందర్భంలో ఈ వెయిటేజీ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు.విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ, ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి జె.శ్యామలరావు, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి చిరంజీవి చౌదరి,కళాశాల విద్యాశాఖా మ ంత్రి కమీషనర్ పోలా భాస్కర్, ఉన్నత విద్యామండలి చైర్మన్ కె.హేమచంద్రారెడ్డి, ఎపీపీఎస్‌సీ కార్యదర్శి ప్రదీప్ కుమార్, ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# వారాహి యాత్ర 10 నుంచి

≫ మించిన స్థాయిలో విశాఖ నగరంలో చేసే యాత్ర ఉండాలన్నారు. నాయకులు,వీర మహిళలు, జనసైనికులు అంతా సమిష్టిగా పనిచేసి వారాహి యాత్ర ఉద్దేశాన్ని ప్రజల ముందుకు తీసుకు వెళ్లాలని సూచించారు. యాత్రలో భాగంగా విశాఖలో జనవాణి కార్యక్రమం ఉంటుందన్నారు.విశాఖలో భూకబ్జాలు, పర్యావరణం ధ్వంసమైన ప్రాంతాలను క్షత్ర స్థాయి పరిశీలన ద్వారా వివిధ వర్గాల ప్రజలతో పవన్ కల్యాణ్ సమావేశమై సమస్యలను తెలుసుకుంటారని వివరించారు.ఈ నెల19వ వరకు వారాహి యాత్ర కొనసాగుతుందని నాదెండ్ల మనోహర్ తెలిపారు.

# ఇసుక తవ్వకాలు ఆపండి

≫ ధర్మాసనం చేపట్టింది.రాష్ట్రంలోని 110 ఇసుక రీచ్‌లలో వెంటనే తవ్వకాలు నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేసింది.ఇసుక తవ్వకాలపై సుప్రీం కోర్టు ఆదేశాలను తీర్పులో పేర్కొన్న ఎన్జీటీ. గత ఉత్తర్వులు అరణియార్ నదిలోని 18 రీచ్‌లకే పరిమితం కాదని స్పష్టం చేసింది. తమ ఆదేశాలను ఏపీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఎన్జీటీ వ్యాఖ్యా నించింది. ట్రిబునల్ తీర్పునకు ఏపీ ప్రభుత్వ వక్రభాష్యం చెప్పిందని మండిపడింది. రాష్ట్ర పర్యావరణం అంచనా (సీయా) ఆదేశాల తరువాత ఇసుక తవ్వకాలపై నివేదించాలని ఎపి ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఇసుక తవ్వకాలపై జెపి వెంచర్స్ కుడా నివేదిక ఇవ్వాలని ఎన్జీటీ ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్ర పర్యావరణ అంచనా కమిటీ ఉత్తర్వులను ఎన్జీటీ అమలు చేయాలని ఆదేశించింది. పర్యావరణ అనుమతులు తీసుకునే వరకు తవ్వకాలు చేపట్టరాదని స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేసింది.

# ఇవ్వడమే నా లక్ష్యం

≫ ఎవరికో పుట్టిన బిడ్డని కూడా తనకు పుట్టిన బిడ్డగా చెప్పుకున్నట్లు చెబుతుంటాడని ఆయన తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రాష్ట్రానికి సిఎం జగన్ ఎంత విధ్వంసం చేస్తున్నాడు.. ఈ ప్రాంతానికి ఎవరుఎంత న్యాయం చేశారో తెలియజేయడం కోసం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు చంద్రబాబు వెల్లడించారు. దేశంలోనే అనంతపురం పేద జిల్లా, తాము సాగు నీళ్లు ఇచ్చిన తర్వాత జిల్లా బాగుపడింది. అనంతపురంకు నీళ్లు పట్టిసీమ పుణ్యమే, వర్షాధార పంటలు బాగాదెబ్బతిన్నాయి అని ఆయన వెల్లడించారు. రాయలసీమకు గుండెకాయలాంటిది బెనకచెర్ల, గోదావరి నీరు కృష్ణా మీదుగా బనకచర్ల ద్వారా రాయలసీమకు నీరు అందించవచ్చు అన్నారు. గోదావరి నీళ్ల రాయలసీమకు ఇవ్వడం నా జీవిత ఆశయం. టిడిపి హయాంలో అనంతపురం జిల్లా రైతాంగానికి ఇన్సురెన్స్, ఇన్‌పుట్ సబ్సిడి ఇచ్చామని ఆయన వివరించారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎవరికో పెట్టిన బిడ్డను నా బిడ్డ అని చెప్పుకుంటాడు.. దానిపైనే ఆర్గుమెంట్ పెడతాడు అని చంద్రబాబు వివరించారు. కియా కార్ల పరిశ్రమ విషయంలో ఎంతో మంది పోటీపడి ఏ ఇబ్బంది రాదని హామీ ఇచ్చా.. ఆరు నెలల్లో గొల్లపల్లి పూర్తి చేసి కియా ప్రాజెక్టు తీసుకుని వచ్చాను అని ఆయన వివరించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రులు దేవినేని ఉమా మహేశ్వరరావు, కాలవ శ్రీనివాసులు, పరిటాల సునీత, పల్లె రఘునాథరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బికె.పార్థసారథి, వైకుంఠం ప్రభాకర్‌చౌదరి, జెసి ప్రభాకర్‌రెడ్డి, జితేంద్రగౌడ్, కందికుంట వెంకటప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, పెరుమాళ్ల జీవానందరెడ్డి, టిడిపి సమన్వయ కమిటీ సభ్యులు ఆలం నరసనాయుడు, ముంటి మడుగు కేశవరెడ్డి, టిడిపి నాయకులు శ్రీధర్‌చౌదరి, కృష్ణకుమార్, మాజీ మేయర్ స్వరూప, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ ఆదినారాయణ తదితరులుపాల్గొన్నారు. కాగా అనంతపురం జిల్లాలో ప్రాజెక్టుల సందర్శనలో భాగంగా గురువారం రాప్తాడు నియోజకవర్గం ఆత్మకూరు మండలంలో పేరూరు రిజర్వాయర్ పనులను టిడిపి అధినేత చంద్రబాబునాయుడు పరిశీలించారు. అనంతరం ఆత్మకూరులో జరిగిన భారీ బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. అలాగే పెనుకొండ ప్రాంతంలోని గొల్లపల్లి రిజర్వాయర్‌ను సందర్శించడంతోపాటు కియా కార్ల ప్యాక్టరీ వద్ద సెల్ఫీ తీసుకుని కియా కార్ల ఫ్యాక్టరీ అనంతపురం జిల్లాకు రావడానికి టిడిపి ప్రభుత్వం చేసిన కృషిని చంద్రబాబు వివరించారు.

# ఇళ్ల నిర్మాణంపై స్టే

≫ జోన్‌లో ఇళ్ల నిర్మాణ ప్రక్రియను సవాల్ చేస్తూ రాజధాని ప్రాంత గ్రామాల రైతు సంక్షేమ సంఘాలు,రాయపూడి దళిత బహుజన సంక్షేమ ఐక్య కార్యచరణ సమితి ఎపి హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన జరపడానికి ముందు హైకోర్టు తీర్పును రిజర్వుచేసింది. ఆ సందర్భంలో ఇళ్ల నిర్మాణానికి సంబంధించి చేసే వ్యయం ఎవ్వరు భరిస్తారని ప్రశ్నించింది.ఈ నేపథ్యంలో ఇళ్లనిర్మాణంపై హైకోర్టు స్టే విధించింది.హైకోర్టు తీర్పుపై ఎపి ప్రభుత్వ సుప్రీం కోర్టు ఆశ్రయించనున్నట్లు సమాచారం!

## వారం - వర్జ్యం

4-8-2023 శుక్రవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం,
అధిక శ్రావణ మాసం, కృష్ణ పక్షం, కార్తి ఆశ్లేష
తదియ సా.05-12; శతభిషం ఉ.11-58
వర్జ్యం సా.05-56 ల 07-25
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** విద్యార్థులకు విజయం. కుటుంబ గౌరవం పెరుగుతుంది.

**వృషభం:** ఖర్చులు అధికం. ఆరోగ్య సలహాలు, సూచనలు పాటించండి.

**మిథునం:** వృథా ఖర్చులుంటాయి. చెడు స్నేహం మంచిదికాదని తెలుసుకుంటారు.

**కర్కాటకం:** తీర్థ యాత్రలు చేస్తారు. ఆర్థికాభివృద్ధి బాగుంటుంది.

**సింహం:** ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. ఆరోగ్య సమస్యలుంటాయి.

**కన్య:** ఉద్యోగం లభిస్తుంది. ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**తుల:** సమస్యలను అధిగమిస్తారు. దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి.

**వృశ్చికం:** రుణాలు లభిస్తాయి. సంతానాభివృద్ధి సంతోషం కలిగిస్తుంది.

**ధనుస్సు:** సాహస యాత్రలు చేస్తారు. ఆర్థికంగా బాగుంటుంది. కార్య సిద్ధి.

**మకరం:** ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**కుంభం:** అన్ని వ్యవహారాల్లో విజయం. ఆర్థికంగా బాగుంటుంది.

**మీనం:** నూతన వస్త్రాభరణాలు కొనుగోలు. సమస్యలు తీరి ప్రశాంతత లభిస్తుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# మన్యం బంద్ విజయవంతం




## మణిపూర్ ఘటనపై మోడీ క్షమాపణ చెప్పాలి

### బోయవాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేర్పించి మరో మణిపూర్‌గా మార్చవద్దు

**పాడేరు, ఆగస్టు 3, ప్రభాతవార్త :** మణిపూర్‌లో ఆదివాసీలపై జరుగుతున్న దాడులు, మహిళలను నగ్న ప్రదర్శనకు నిరసనగా రాష్ట్ర మన్యం బంద్‌కు ఆదివాసీ గిరిజన ప్రజా సంఘాలు బంద్‌కు పిలుపు నివ్వడంతో అల్లూరి జిల్లా కేంద్రం పాడేరులో రాష్ట్ర బంద్ విజయవంతం అయ్యింది. ఉదయం నుంచి వర్షం పడుతున్నా బంద్ విజయవంతానికి నిర్వాహకులు వర్షంతోనే తడుస్తూ ర్యాలీగా తిరిగారు. పాడేరు ఆర్టీసీ బస్సులు డిపోకే పరిమితం అయ్యాయి. పట్టణంలో హోటళ్ళు, కిరాణా షాపులు, పెట్రోల్ బంకులు, బట్టల షాపులు, వైన్ షాపులు ఇతరదుకాణాలు మూసివేసి బంద్‌కు వ్యాపారులు సహకరించారు. మన్యం బంద్‌లో భాగంగా పాతబస్‌స్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కూడా రాధాకృష్ణ అధ్యక్షత వహించిన ర్యాలీ ముగింపులో ఆదివాసీ గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు పి.అప్పలనర్స మాట్లాడుతూ అటవీ సంపదను దోచుకోవడానికి అడ్డుగా ఉన్న ఆదివాసీలను అడవుల నుంచి గెంటి వేసి కార్పొరేట్ కోసమే మతోన్మాద శక్తులు మణిపూర్‌లో మారణహోమం సృష్టించారని ఆదివాసీ గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు పి.అప్పల నర్స ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రోత్సహంతోనే మణిపూర్ ఆదివాసీలపై పైశాచిక దాడులు జరిగాయని, అర్హత లేని ఎస్టీ జాబితాలో చేర్పించే ప్రక్రియకు కుక్కి నాగ తెగలు అడ్డుగా ఉన్నారని మైతిలను రెచ్చగొట్టి ఆదివాసీలపై దాడులు నిర్వహించారని ఆయన అన్నారు. భరత మాతను పూజించే మతోన్మాదులు భారత దేశ మహిళలకు కనీస విలువ ఇవ్వకుండా మణిపూర్ ఆదివాసీలపై అఘాయిత్యాలు, అత్యాచారాలకు పాల్పడ్డారనీ, ఆదివాసీ మహిళలను నగ్నంగా రోడ్డుపై ఊరేగిం పులకు గురిచేసి భారత దేశ పరువును ప్రపంచంలో మంటగలిపిన మోడీ ప్రభుత్వం పార్లమెంట్‌సాక్షిగా దేశానికి క్షమాపణ చెప్పాలని అప్పలనర్స డిమాండ్ చేశారు. మణిపూర్ ఘటనపై ప్రతిపక్ష పార్టీలు పార్లమెంట్లో అవిశ్వాస తీర్మా నంకు మద్దతు ఇవ్వకుండా ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న అధికార ప్రతిపక్ష పార్టీలు బిజెపి సపోర్ట్ చేయడం ఆదివాసి వ్యతిరేక విధానాలకు మద్దతు ఇవ్వడమేనని అప్పలనర్స ఆరోపించారు. మణిపూర్ ఆదివాసులపై జరుగుతున్న హింసలో 160 మంది ఆదివాసులు మరణించారని, 500 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారని, 10 వేల ఇళ్లు ధ్వంసం చేశారని 60వేల మంది ఆదివాసీలు పునరావాస కేంద్రాల్లో ప్రాణాలు అరచేతుల్లో పెట్టుకుని బిక్కుబిక్కు మంటూ గడుపుతున్నారని, 1200 చర్చ్‌లు ఇళ్లను తగలబెట్టి వందల కోట్ల ఆస్తులు నష్టం కలగజేశారని అన్నారు. వారికి రక్షణ కల్పించాలని శాంతి భద్రత నెలకొల్పాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు డిమాండ్‌చేశారు. ఆదివాసీ మహిళ రాష్ట్రపతి, గవ ర్నర్‌ను నియమించి దాడులు నిర్వహించే కుట్రను మోడీ ప్రభుత్వం చేసిందని ఆయన విమర్శించారు.

ఆదివాసీలకు రక్షణగా ఉన్న అటవీ సంరక్షణ చట్టాన్ని పార్లమెంట్‌లో సవరించి ఆమోదించిన అటవీ సవరణ చట్టం రద్దు చేయడానికి పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఆంధ్రరాష్ట్రాన్ని మరో మణిపూర్‌గా మార్చడానికి అధికార ప్రతిపక్ష పార్టీలు పోటీ పడి అర్హత లేని బోయ వాల్మీకీలను ఎస్టీ జాబితాలో చేర్పించడానికి అసెంబ్లీ చేసిన తీర్మానం రద్దు చేయాలని అప్పల నర్స డిమాండ్ చేశారు.

గిరిజన జిల్లా ఏర్పాటు చేసి గిరిజన నేతలకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ గిరిజన హక్కుల రక్షణ కోసం కృషి చేస్తున్నట్లు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రకటించడం హాస్యాస్పదం అన్నారు. జీవో నెం.3 రిజర్వేషన్‌కు చట్టబద్దత కల్పించకుండా ఆదివాసీలకు మోసం చేస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో స్థానిక ఆదివాసీలతో ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.


తిరుపతిలోని బాలమందిర్‌లో అదనపు హాస్టల్ భవనాన్ని గురువారం ప్రారంభించిన టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒ సదాభార్గవి

## బాలమందిరం విద్యార్థులు భవిష్యత్ మార్గనిర్దేశకులు కావాలి

**తిరుమల, ఆగస్టు 3 పభాతవార్త ప్రతినిధి:** ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో తల్లిదండ్రులు లేని, ఎలాంటి ఆదరణ లేకుండా ఉన్న పిల్లలను ప్రయోజకులు చేసేందుకు తిరుపతిలో నిర్వహిస్తున్న బాలమందిరం విద్యార్థులు భవిష్యత్ ప్రయోజకులు కావాలని టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి సూచించారు. ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ఇక్కడ చదువుకుంటున్న విద్యార్థులందరూ మంచి స్థాయికి చేరుకుని సమాజానికి ఉపయోగపడాలని పిలుపునిచ్చారు. వివిధ ప్రాంతాల నుండి ఇక్కడకు వచ్చి చదువుకున్న పిల్లలు నేడు మంచి స్థానాల్లో ఉన్నారని, 1వతరగతి నుండి డిగ్రీ వరకు 500మంది విద్యార్థులు బాలమందిరంలో వసతి పొందుతున్నారని చెప్పారు. వీరికి చదువుతోబాటు చక్కటి వసతి, భోజన సదుపాయాలు టిటిడి కల్పిస్తోందన్నారు. బాలమందిర్‌లో చదువుకుని పిజి, ఇంజనీరింగ్, ఎంబిఎ,ఎంసిఎ లాంటి కోర్సులు చదువుతున్న విద్యార్థులకు ఫీజులు చెల్లించడం జరుగుతోందని ఛైర్మన్ వివరించారు. తిరుపతిలోని బాలమందిర్‌లో 10.75కోట్ల రూపాయలతో నిర్మించిన అదనపు హాస్టల్ భవనాన్ని గురువారం సాయంత్రం టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒ సదాభార్గవితో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు లేని పిల్లలను చేరదీసి వారిని బాగా చదివించి ప్రయోజకులు చేయడానికి 1943లో ఎస్వీ అనాథ శరణాలయాన్ని టిటిడి ప్రారంభించిందన్నారు. 1961లో అప్పటి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ, ముఖ్యమంత్రి నీలంసంజీవరెడ్డి ఎస్వీ అనాథ శరణాలయాన్ని సందర్శించి ఎస్వీ బాల మందిర్‌గా పేరు మార్చారని చెప్పారు. బాల మందిరం నిర్వహణకు టిటిడి ప్రత్యేకంగా ట్రస్ట్‌నుప్రారంభించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిటిడి జెఇఒ సదాభార్గవి, సిఇ నాగేశ్వర రావు, ఎస్ఇ ఎలక్ట్రికల్ వెంకటేశ్వర్లు, స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్, విజిఒ మనోహర్, బాలమందిర్ ఎఇఒఅమ్ములు పాల్గొన్నారు.



## శ్రీమఠంలో ఘనంగా అధిక శ్రావణమాస ఉత్సవాలు

### ఆహ్వాన పత్రికను విడుదల చేసిన పీఠాధిపతి

**మంత్రాలయం, ఆగస్టు 3,ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో అధిక శ్రావణమాస ఉత్సవాలు గురువారం ఘనంగా జరిగాయి. శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థుల ఆధ్వర్యంలో ఈ ఉత్స వాలు నిర్వహించారు. ఈ ఉత్సవాల సందర్భంగా పీఠాధిపతి శ్రీ రాఘవేంద్రస్వామి బృందావనానికి విశేష పూజలు నిర్వహించారు. వేకువ జామునుండే సుప్రభాతసేవ, ని ర్మల విసర్జన సేవ, రాయ పాద పూజ, అష్టోదకం, కనాకాభిషేకం, పంచామృతాభిషేకం, మంగళ హారతి తదితర పూజలు చేశారు. అనంతరం శ్రీమఠంలో వందలాది భక్తులమధ్య అష్టోత్తర పారాయణం చేశారు. శ్రీ రాఘవేంద్ర స్వామి బృందావనానికి మహా అభిషేకం చేశారు. వేలాదిమంది భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలు పొందారు. అనంతరం పీఠాధిపతి ఈ నెల 29వ తారీఖు నుండి ప్రారంభం కానున్న రాఘవేంద్రస్వామి 352వ ఆరాధనోత్సవాల ఆహ్వాన పత్రికను విడుదల చేశారు. అనంతరం భక్తులకు అనుగ్రహ సందేశం ఇచ్చారు.

# గురుదక్షిణామూర్తికి విశేషపూజలు


శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న గురుదక్షిణామూర్తి అలంకారం

### ఆకట్టుకున్న అలంకరణ

### కిటకిట లాడిన ఆలయం

**శ్రీకాళహస్తి,ఆగస్టు 3 ప్రభాతవార్త:** చదువుల గురువు గురుదక్షిణామూర్తికి గురువారం షోడషాభిషేకాలు నిర్వహించారు. గురువుకు దండాలు పెడుతూ వరాలకై భక్తులు, విద్యార్థులు మొకరిల్లారు. చదువుల రేడు గురుదక్షిణామూర్తి అంటారు. అంతేకాక పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయంలో క్షేత్రపాలకుడుగా గురుదక్షిణా మూర్తి వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. గురువారం ఆలయంలోని గురుదక్షిణామూర్తికి నిత్యపూజలు, అభిషేకాలకు అలరారుతున్నారు. గురువారం పూజలు అభిషేకాల్లో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు హాజరయ్యారు. ఆలయ అభిషేక గురుకుల్ నిరంజన్ గురుకుల్ సారధ్యంలో పూజలు, అభిషేకాలు, అలంకారాలు నిర్వహించారు. ఆలయంలో పాఠశాలల పునఃప్రారంభం కారణంగా భక్తులసంఖ్య పరిమితంగా ఉంది. దాంతో వచ్చిన వారు సుదర్శనం, సత్వర దర్శనం చేసుకున్నారు. రాహుకేతుదోష నివారణ పూజలకు కూడా భక్తులు అంతంతమాత్రంగానే ఉన్నారు.

**ఆకట్టుకున్న అలంకారాలు:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన క్షేత్ర పాలకుడు గురుదక్షిణామూర్తికి గురువారం విశేష పూజలు, హోమాలు, అభిషేకాలు ఆలయ అభిషేక గురుకుల్ నిరంజన్ గురకుల్ పర్యవేక్షణలో భక్తి శ్రద్దలతో నిర్వహించారు. దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రంలో కాలుమోపిన వారికి తెలియని అనుభూతి కల్గిస్తుంది. ఆలయంలో ప్రవేశించిన వెంటనే బాహ్య ప్రపంచాన్ని మరచి పోతారు. శివయ్య సేవలో తరిస్తారు. అంతటి మహిమాన్విత దివ్యక్షేత్రంలో వెలసిన గురువు దక్షిణామూర్తికి గురువారం పండగలా పూజలు నిర్వహించటం ఈ దివ్యక్షేత్రంలో ఆచారంగా వస్తుంది.

ఉదయం నుంచి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద భక్తులు వరుస కట్టారు. ఉదయం ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో గురు దక్షిణామూర్తి ఆలయం ఎదుట కలశస్థాపన గావించారు. తరువాత స్వామికి హోమాలు నిర్వహించారు. అనంతరం పాలు, పెరుగు, పంచామృతం, చందనం, పసుపు, తేనె, నారికేళ్ళ జలంతో అభిషేకాలు జరిపారు. తరువాత సుగంధ పరిమళ పుష్పాలతో, స్వర్ణాభారణాలతో శోభాయమానంగా అలంకరించారు. వేదపండితుల వేద మంత్రాల మధ్య స్వామి వారికి 108 దీపాల పర్వత హారతి, చక్రహారతి, కుంభ హారతి మహామంగళ హారతులిచ్చారు. ఈ కార్యక్రమాల్లో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, టెంపుల్ ఇన్స్పెక్టర్ సుదర్శనం నాయుడు, హరియాదవ్, ఎపిఆర్‌ఓ వెంకటస్వామి, నాగభూషణం నాయక్, సూపరింటెండెంట్ నాగభూషణం యాదవ్ స్థానిక భక్తులు విశేష సంఖ్య హాజరైనారు.


గురువారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

## వయసు మీరడంతో మతి భ్రమించిన బాబు

### రాయలసీమ ప్రాజెక్టులన్నీ వైఎస్సార్ మానసపుత్రికలే: అవినాష్

**పులివెందుల, ఆగస్టు 3, ప్రభాతవార్త :** అనుభవం.. పెద్దరికం నేర్పుతుంది కానీ, చంద్రబాబుకు మతి భ్రమించేలా చేస్తోందని, ఏదైనా చేసిన పనులు సరిగా లేకపోతే విమర్శలుచేస్తే స్వాగతిస్తామని కానీ మాట్లాడిన ప్రతి మాట పచ్చి అబద్ధం మాట్లాడితే పులివెందుల ప్రజలు సహించరని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అన్నారు. పులివెందులలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బుధవారం టిడిపి అధినేత చంద్రబాబునాయుడు సాగునీటి ప్రాజెక్టుల సందర్శన కోసం వచ్చి పులివెందులలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడిన ప్రతి మాట పచ్చి అపద్దం అన్నారు. సాగునీటి ప్రాజెక్టులన్నీ తానేప్రారంభించినట్లు చెప్పుకోవడం దారుణం అన్నారు. తొమ్మిదేళ్లపాటు అధికారంలో ఉండి ఒక్క ప్రాజెక్టు కట్టలేదు అని, వ్యవసాయమే దండగ అని చెప్పిన మనిషి నేడు తాను చేసినట్లు చెప్పుకోవడం కుటిల నీతి తెలుస్తోందన్నారు. 11వేల క్యూసెక్కుల సామర్థ్యం ఉన్న పోతిరెడ్డిపాడును 44వేల క్యూసెక్కుల సామర్థ్యానికి పెంచి తద్వారా రాయలసీమలో కలిపి ఆరు జిల్లాలకు సాగునీరు అందించిన ఘనత దివంగత నేత వైఎస్ఆర్‌దే అన్నారు.

2019కి ముందు గండికోటలో 3టీఎంసీలు నిల్వ చాలు అని అప్పుడు సీఎంగా ఉన్న చంద్రబాబు జీవో జారీచేశారని, 2019లో అధికారంలోకి వచ్చిన జగన్‌మోహన్‌రెడ్డి గండికోట ప్రాజెక్టుకు సంబంధించి రూ.950కోట్లు భూ పరిహారాన్ని చెల్లించి 27టీఎంసీలు నీరు నిల్వ ఉండేలా చేశారన్నారు. కానీ నేడు తానే గండికోటకు నీళ్లు ఇచ్చాను అని చెప్పుకోవడం ఎంతవరకు సమంజసం అన్నారు. చిత్రావతి రిజర్వాయరునందు చంద్ర బాబు 14ఏళ్ల ముఖ్యమంత్రిగా ఉన్న హయాంలో 3టీఎంసీల నీరు కూడా నిల్వ చేయలేదన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సిఎం అయిన వెంటనే చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయరు సమీపంలో ఉన్న నాలుగు ముంపు గ్రామాలకు రూ.270కోట్లు పరిహారం చెల్లించి వారిని అక్కడ నుండి ఖాళీ చేయించి పది టీఎంసీలు నీరు నిల్వ చేశారన్నారు. అలాగే డ్రిప్ ఇరిగేషన్‌కు సంబంధించి మాట్లాడే ప్రతి మాట ఒక అబద్ధ బూటకమని, తాను ముఖ్యమంత్రిగా ఉన్నసమయంలో 2016నుండి 2019వరకు రెండున్నర సంవత్సరాలకు సంబంధించి రూ.1000 కోట్లు డ్రిప్ కంపెనీలకు నిధులు మంజూరు చేయకపోవడం వలన స్కీం నిర్వీర్యం అయిందన్నారు. పంటల బీమా విషయానికి వస్తే చంద్ర బాబు హయాంలో కంటే రెట్టింపు సొమ్మును ఈ నాలుగేళ్లలోనే సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చెల్లించారని తెలిపారు. కడపఎయిర్‌పోర్టుకు సంబంధించి రూ.5కోట్లు ఖర్చుచేసి రన్‌వే నిర్మించి అలాగే ఢిల్లీలో ఫారెస్టు అధికారులతో చర్చించి వారిని ఒప్పించి నైట్ ల్యాండింగ్ పనులను పూర్తి చేసి పెద్ద పెద్ద విమానాలు వచ్చేలా జగన్‌మోహన్‌రెడ్డి చర్యలు తీసుకుంటే కానీ నేడు తన వల్లే విమానాలు కడప జిల్లాకు వచ్చాయని తెలపడం హాస్యాస్పదం అన్నారు. పులివెందులలో మెడికల్ కళాశాల, హార్టికల్చర్, అగ్రికల్చర్ కళాశాలలు ప్రారంభం కానున్నాయని, అందులో సిబ్బంది రావాలన్నా, కనీస మౌలిక వసతులు పట్టణంలో ఉంటే వస్తారని, అందుకే పులివెందులలో సుందరీకరణ పనులు చేస్తున్నట్లు వివరించారు.


చంద్రబాబుకు జ్ఞాపికను అందజేస్తున్న కాలవ కుటుంబ సభ్యులు

## కాలువ ఇంటికి చంద్రబాబు

**అనంతపురం, ఆగస్టు 3 ప్రభాతవార్త బ్యూరో:** అనంతపురం నగరంలో గురువారం మధ్యాహ్నం మాజీ మంత్రి, టిడిపి అనంతపురం పార్లమెంట్ అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు ఇంటిని టిడిపి అధినేత చంద్రబాబునాయుడు సందర్శించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు కొడుకు, కోడలిని, కూతురు, అల్లుడిని చంద్రబాబు నాయుడు ఆశీర్వదించారు. ఈ సంద ర్భంగా మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు దంపతులు శాలువాతో సత్కరించిచిరు జ్ఞాపికను అందజేశారు.

# అనుబంధ ఆలయాల నిర్వహణ కష్టం

### ఆస్తులను కాపాడుకోవాల్సిన సంయుక్త బాధ్యత ఇఒ, ధర్మకర్తల మండళ్లపై ఉంది

### ఉమ్మడి చిత్తూరు జిల్లా ధర్మకర్తల మండళ్లకు శిక్షణ: సితా డైరెక్టర్ డి.రామచంద్రరావు


సమావేశంలో మాట్లాడుతున్న రామచంద్రరావు

**శ్రీకాళహస్తి,ఆగస్టు 3 ప్రభాతవార్త:** ఆంధ్ర రాష్ట్రంలోని చిన్న దేవాలయాల నిర్వహణ రోజు రోజుకు కష్టంగా మారుతుందని రాష్ట్ర దేవాలయ పాలన సంస్థ డైరెక్టర్ డి.రామచంద్రరావు అభిప్రాయపడ్డారు. ఉమ్మడి చిత్తూరుజిల్లాలోని దేవాలయాల ధర్మకర్తల మండళ్ల చైర్మెన్లు సభ్యులు ఒక్క రోజు సమావేశం గురువారం శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా శిక్షణ ఇవ్వటానికి వచ్చిన డి.రామచంద్రరావుతో ప్రభాతవార్త కలసి నపుడు ఆయన శిక్షణ ఆవశ్యకతను, అవసరాన్ని వివరించారు. నేడు రాష్ట్రంలోని చిన్న ఆలయాల ఆదాయాల పరిస్థితి ఆందోళనకరంగా మారిందన్నారు. కోవిడ్ తరువాత ఆర్థిక పరిస్థితి అస్తవ్యస్తంగా మారిందన్నారు. రాష్ట్రంలోని పది పెద్ద దేవాలయాల ఆదాయాలతో చిన్న ఆలయాలను కాపాడుకోవాల్సి వస్తుందన్నారు. చిన్న ఆలయాల నిర్వహణకు వస్తున్న ఆదాయాలకు పొంతన కుదరటం లేదన్నారు. దేవాలయాలను నిర్వహించుటకు ఆలయానికి సంబంధించిన భూములను కాపాడుకొని ఆలయ ఆదాయాలను పరిరక్షించుకొనుటకు ప్రభుత్వం ఒక్క రోజు శిక్షణను ఏర్పాటు చేసిందన్నారు. ఒక్క రాయలసీమలోని ఆలయాలకు సంబంధించి మినహా అన్ని జిల్లాల్లోని పాలకమండళ్ళకు శిక్షణ పూర్తి చేసామన్నారు.

**ఇఒలు పాలకమండళ్ళ మధ్య సమన్వయం ఎంతో అవసరం:**

రాష్ట్రంలోని చిన్న దేవాలయాల మనుగడకు అక్కడ పని చేసే ఇఒలు ధర్మకర్తల, పాలకమండళ్ల సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని గుర్తించిన ప్రభుత్వం ఆలయాల స్వయం ఆర్థిక ప్రతిపత్తి కోసం పాలక మండళ్ళకు శిక్షణ ఇచ్చి అధికారులతో సమన్వయంగా పనిచేయించేందుకు శిక్షణకు ఆదేశించిందని రామచంద్రారావు వివరించారు. అనుబంధ ఆలయాలకు ఆదాయాలు రావటం లేదని దాంతో అక్కడ పని చేసే సిబ్బందికి జీతాలు చెల్లించలేని స్థితి ఉందన్నారు. ఒకప్పుడు దేవాలయాల నిర్వహణకు కొందరు దాతలు తమ ఆస్తుల్ని ధారాదత్తం చేసారన్నారు. వాటిని కాపాడాల్సిన బాధ్యత సంబంధిత ఆలయాల ధర్మకర్తల మండళ్లపై ఉందని ధర్మకర్తల మండళ్లు ఆయా ప్రాంతాల్లోని ఇఒలు సమన్వయంతో పని చేయాల్సి ఉందన్నారు. ముఖ్యంగా దేవాలయ ఆస్తులు పరాధీనం కాకుండా కాపాడాలని దానిపై వచ్చే ఆదాయాలను అభివృద్ధి పరచాల్సి ఉందన్నారు. సమన్వయంతోపని చేయటానికి రాష్ట్ర దేవాదాయ పాలన సంస్థ తమ వంతు కృషి చేస్తుందన్నారు.



## పారాయణాలతో సనాతన ధార్మిక విలువలు పెంపు

### కంచి కామకోటి పీఠాధిపతి విజయేంద్రసరస్వతి

**తిరుమల, ఆగస్టు 3ప్రభాతవార్త ప్రతినిధి:** రామాయణం, మహాభారతం, భాగవతం వంటి ఇతిహాసాల పారాయణం వల్ల సమాజంలో ధార్మిక విలువలు పెంపొందుతాయని, ఇలాంటి బృహత్తర కార్యక్రమాలు చేపడుతున్న టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డిలను అభినందిస్తున్నానని కంచి కామకోటి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతి మహాస్వామి తెలిపారు. టిటిడి హిందూ ధర్మప్రచార పరిషత్, ఎస్వీ ఉన్నత వేదాధ్యయన సంస్థ సంయుక్తఆధ్వర్యంలో జులై 28నుండి ఆగస్టు 3వతేదీ వరకు వారణాసిలో జరిగిన శ్రీనివాస చతుర్వేదహవనం గురువారం పూర్ణాహుతితో ముగిసింది. కంచికామకోటి పీఠాధిపతి శంకర విజయేంద్ర సరస్వతి ఆశీస్సులతో లోకకల్యాణం కోసం 8రోజులు ఈ చతుర్వేద హవనం నిర్వహించారు. ఉదయం 8గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు వేదహవనం, సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. ఎస్వీఉన్నత వేదాధ్యయనసంస్థ ప్రాజెక్టు అధికారి డాక్టర్ ఆకెళ్ళ విభీషణశర్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ హవనంలో కేంద్రమంత్రులు, వారణాసి ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు.



## శ్రీవారిని దర్శించుకున్న సినీప్రముఖులు

**తిరుమల, ఆగస్టు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామిని గురువారం ఉదయం సినీప్రముఖులు దర్శించుకున్నారు. సినీ సంగీత దర్శకుడు కోటి, దర్శకుడు బి.గోపాల్ ఉదయం విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. టిటిడి అధికారులు స్వామివారితీర్థప్రసాదాలు అందజేశారు.

# పెన్షన్ కోసం భర్త లేడని నకిలీ పత్రాలు

### తనది కాని భూమిపై నకిలీ పత్రాలు సృష్టించి ఆ భూమిలో పాగా వేయాలని చూసిన మహిళ

**విశాఖపట్నం, ఆగస్టు 3, ప్రభాతవార్త :** అనకాపల్లి జిల్లా కె.కోటపాడు లంకవానిపాలెం గ్రామానికి చెందిన పెనగంటి కనకమహాలక్ష్మి అనే మహిళ భర్తతో కలిసి నివసిస్తూ భర్త లేడని తప్పుడు పత్రాలు సృష్టించి గత కొన్నేళ్లుగా ఒంటరి మహిళా పెన్షన్ అందుకుంటుంది. ఈ ఘటన కొద్ది నెలల ముందే వెలుగులోకి వచ్చింది. ఆమె అంగన్వాడి కేంద్రంలో తన కుమారుని పేరు నమోదు చేయడం జరిగింది. ఈ విషయమై ప్రస్తుత మండల రెవెన్యూ అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి గ్రామంలో సమగ్ర విచారణ జరిపి ఆమె ఒంటరి మహిళ కాదని ధృవీకరిస్తూ రిపోర్టు ఇచ్చారు. అంతే కాకుండా తనది కాని పంట భూమిపై నకిలీ పత్రాలు సృష్టించి ఫిర్యాదులు చేసి వాటిలో సాగుచేస్తున్న వారి దగ్గర నుంచి డబ్బులు వసూళ్లకు పాల్పడుతోంది. ఈ రోజు అదే గ్రామానికి చెందిన విఆర్‌పి శ్రీను తన పంట భూమిలో వేసిన టేకు మొక్కలు అన్ని నరికి వారిపై తప్పుడు కేసులు వేయడం ప్రారంభించింది. ఇలా తనకు కావలసిన వాటి కోసం తమ్ముడి వరుస అయ్యే వారిపై రేప్ కేసులు బనాయించి వారిని బెదిరింపులకు గురిచేస్తుంది. సదరు మహిళపై ఈ అరాచకాలకు వ్యతిరేకంగా ఏ కోడూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం, జిల్లా కలెక్టర్ ఆఫీసులో స్పందన ద్వారా ఫిర్యాదు చేయడం జరిగింది. కానీ ఫిర్యాదు చేసిన ఆమెపై చర్యలు తీసుకోకపోవడం వల్ల గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు ఆమెపై చర్యలు తీసుకోకపోవడంపై ఆమె వెనుక ఎవరు వున్నారు. అనే విషయంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ విషయమై గ్రామ సర్పంచ్ దొరబాబు గ్రామంలో ప్రజలతో, బాధితులతో చర్చించి మన పంచాయితీరాజ్ శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు దృష్టికి తీసుకొని వెళ్లారు. సదరు మహిళ తన స్వలాభం కోసం మన మినిస్టర్ పేరు కూడా వాడుకోవడం గమనార్హం. ఈ విషయంలో ఆమెపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామంలోని ప్రజలు కోరుకుంటున్నారు.

వార్త


కాలాన్ని అందంగా వృధా చేసే పద్ధతినే లేఖలు రాయడం అంటారు.

-జాన్‌యార్లే

# 'దోమ'ను గెలవలేమా?


ఏ వరిగోల వారి ఆనందం అంటారు. దేశంలో వివిధ వ్యాధులతో కోట్లాది మంది ప్రజలు విలవిల్లాడుతుంటే మరొక పక్క వ్యూహాలు, ప్రతివ్యూహాలు, విమర్శలు, ప్రతివిమర్శలతో రాజకీయ పార్టీలనేతలు మునిగి తేలుతున్నారు. దేశంలో సీజనల్ వ్యాధులు ప్రబలిపోతున్నాయి. డెంగ్యూ,చికెన్‌గున్యా, స్వైన్‌ఫ్లూ తదితర విషజ్వరాలతో పాటు మలేరియా, డయేరియా, ఒకటేమిటి అన్నిరకాల వ్యాధులు ప్రజారోగ్యంపై దాడిచేస్తున్నాయి. ఈ విషజ్వరాల బారినపడి ఎందరో అసువులు బాస్తుండగా లక్షలాది మందిఆస్పత్రుల పాలవుతున్నారు. దేశంలో ప్రజారోగ్యం పరిస్థితి ఇంత తీవ్రంగాఉంటే దేశ అత్యున్నత ప్రజాస్వామ్య వేదిక అయిన పార్లమెంటులో దీని గూర్చి కనీసం ప్రస్తావన రాకపోవడం దురదృష్టకరం. ప్రజల పరిస్థితిని పట్టించుకునేతీరిక, ఓపిక ఉన్నట్లు కన్పించడం లేదు. ఈ వ్యాధులే కాదు కేన్సర్, ఎయిడ్స్‌వంటి ప్రాణాంతక వ్యాధులు కూడాప్రబలిపోతున్నాయి. ఎంతో ఆధునిక విజ్ఞానం సముపార్జించుకున్నామని విర్రవీగే మానవజాతిపై ప్రకృతి విసురుతున్న సవాల్‌కు వారూవీరు అని లేకుండా అందరూ బలైపోతున్నారు. ఆ శక్తిముందు మానవుడుఎప్పుడూ తలవంచుకోవాలనే వాస్తవాన్ని చాటుతూ వ్యాధులుప్రజల ప్రాణాలు తీస్తున్నాయి. సైన్స్ ఎంతో అభివృద్ధిచెందిందని, ఎన్నో కొత్తకొత్తమందులు కనుగొంటూ సరికొత్తచికిత్స విధానాన్ని చేపడుతున్నట్లు చెప్పుకుంటున్నా మానవుని మేధాశక్తిని సవాల్ చేసి ఎప్పటికప్పుడు కొత్త జబ్బులు వస్తూనే ఉన్నాయి. ఈ యేడాది ప్రకృతి పగబట్టినట్టు వ్యవహరిస్తున్నది. అయితేఅతివృష్టి లేకుంటే అనావృష్టిగా ఉంది. ఇటీవల తెలుగు రాష్ట్రాలతోపాటు దేశవ్యాప్తంగా అనేక ప్రాంతాలు కుంభవృష్టి కారణంగా వరదలతో అతలాకుతలం అయ్యాయి. గోదావరి తెలుగురాష్ట్రాల్లో సృష్టించిన బీభత్సం అంతాఇంతాకాదు. ఇంకా ఆయాగ్రామాల ప్రజలు వరద ముంపు నుంచి బయటపడలేకపోతున్నారు. ఇప్పుడు వరదలు తగ్గుముఖం పట్టినా విజృంభిస్తున్న దోమలు, వాటివల్ల ప్రబలే రోగాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అధికారంలో ఉన్న నేతలు ఎంతగా చెప్తున్నా క్షేత్రస్థాయిలో పట్టించుకునేవారే లేరు. ఈ వ్యాధులు సోకిన లక్షీప్రసన్నుల సంగతిఅలావుంచినా మధ్యతరగతి, ముఖ్యంగా రెక్కాడితేకానీ డొక్కాడని రోజువారీ కూలీలు, చిన్నచితక వ్యాపారంపై ఆధారపడి జీవనం సాగించేవారి పరిస్థితి దారుణంగా ఉంది. కొత్త కొత్త వ్యాధులు వారిని గడగడలాడిస్తున్నాయి. ఈ సంవత్సరం ఆరంభానికి తెలంగాణ రాష్ట్రంలో కలుషితనీరు, దోమల వ్యాప్తి కారణంగా ఇప్పటివరకు దాదాపు లక్ష మందికిపైగా వాంతులు, విరోచనాలతో (గ్యాస్ట్రోఎంటర్‌ట్రైటెస్ట్) ఆస్పత్రుల పాలైనట్లు ప్రభుత్వ రికార్డులే వెల్లడిస్తున్నాయి. మరోవైపు చాపకింద నీరులా టైఫాయిడ్ విస్తరిస్తున్నది. ఇక డెంగ్యూ కేసులు గతంలో కంటే రెట్టింపుగా నమోదు అవుతున్నాయి. కొత్త నీరు వచ్చి పాతనీరు వెళ్లే క్రమంలో జలాలు కలుషితం కావడం దీనికితోడు వరదకారణంగా తాగునీటిపైప్‌లైన్‌లో లీకేజీలు ఏర్పడి కాలుష్యానికి అవకాశాలు పెరుగుతున్నాయి.నీటి అపరిశుభ్రతకూడా తోడవుతున్నది. ఇక్కడే కాదు దేశవ్యాప్తంగా కూడా వ్యాధులు పెరిగిపోతున్నాయి. ఆ మాటకొస్తే ప్రపంచవ్యాప్తంగా కూడా కొన్నివ్యాధుల పరంపర కొనసాగుతూనేఉంది.పొరుగునున్న బంగ్లాదేశ్,నేపాల్, ఫిలిప్పీన్స్, పాకిస్థాన్ తదితర దేశాల్లో డెంగ్యూ కేసులు కలవరపెడుతున్నాయి. ప్రపంచదేశాల మధ్య తగ్గిన ప్రయాణ సమయం పెరిగిన వాణిజ్యసంబంధాలతోపాటు వ్యాధులను వ్యాప్తి చేసే వైరస్‌లు అత్యంత వేగంగా దేశ సరిహద్దులు దాటుతున్నాయి.అందులోభాగంగానేడెంగ్యూ, చికెన్ గున్యా, ఎల్లోఫీవర్ వంటి వాహకజనిత వ్యాధులు ప్రపంచ దేశాలను పట్టిపీడిస్తున్నాయి. 1970కి ముందు కేవలం తొమ్మిది దేశాలకే పరిమి తమైన డెంగ్యూ చివరకు వందదేశాలకుపైగా విస్తరించింది. ఆసియా,ఆఫ్రికా, లాటిన్ అమెరికా తదితర దేశాల్లో దీని ప్రభావం మరీ ఎక్కువగా ఉంది. భారత్‌కు సంబంధించి 1960కి ముందు డెంగ్యూ బయటపడినా గత రెండు దశాబ్దాలుగా విజృంభించిపోతున్నది. ప్రపంచవ్యాప్తంగా అత్యంత వేగంగా సంక్రమిస్తున్న వ్యాధుల్లో డెంగ్యూ ఒకటిగా చెప్పొచ్చు.అంతేకాదు ప్రపంచాన్ని వణికిస్తున్న మొదటి పది వ్యాధుల్లో డెంగ్యూ కూడా చేరిపోయిందని ప్రపంచ ఆరోగ్యసంస్థ గతంలోనే హెచ్చరించింది.అత్యంత వేగంగా వ్యాప్తిచెందే ఇన్‌ఫ్లుయంజా, ఎబోలా, జికా,సార్స్‌లను నియంత్రించడం అత్యంత కష్టమైనవని. మహ మ్మారిగా వ్యవహరించే స్పానిష్‌ఫ్లూ 1918లో ప్రపంచవ్యాప్తంగా ఐదుకోట్ల మందిని పొట్టన పెట్టుకున్నది. మొన్న కరోనా కూడా ఎంతటి బీభత్సాన్ని సృష్టించిందో అందరికి తెలిసిందే. డెంగ్యూజ్వరాలకు ఇప్పటికీ ఖచ్చితమైన చికిత్స లేకపోవడం ఒక సమస్యగా చెప్పొచ్చు. అయితే డెంగ్యూ విస్తరణను కొంతవరకు శ్రీలంక అడ్డుకోగలిగింది.పోలియో,మశూచి వంటి మహమ్మారులను తరిమికొట్టగల మనదేశంలో డెంగ్యూను నిలువరించడం అసాధ్యమేమీకాకపోవచ్చు.పాలకపెద్దల్లో చిత్తశుద్ధి, ప్రజాచైతన్యం,అవగాహన, ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల భాగస్వామ్యంతో వీటిని నిరోధించవచ్చనేది నిపుణులఅభిప్రాయం. ఈవ్యాధికి ప్రధాన కారణాలు. పారిశుద్ధ్యం నిర్వహణ, దోమల ఉత్పత్తి స్థావరాలను గుర్తించి నిర్మూలించడం ద్వారా దీనిని విస్తరణకు అడ్డుకట్టవేయవచ్చు.అంతేకాదు ఈ దోమలపైయుద్ధం ప్రకటించి జాతీయస్థాయిలో ప్రత్యేక కార్యాచరణ చేపట్టిప్రజల్లో విస్తృతంగాతీసుకువెళ్లాలి.మంచి నీరు కలుషితంకాకుండా పంచాయతీరాజ్, పురపాలకసంస్థలు పటిష్టమైన చర్యలుచేపట్టాలి.ప్రజారోగ్యసంరక్షణబాధ్యత ప్రభుత్వంపై మాత్రమే వదలకుండా ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు కూడా ఈయజ్ఞంలో పాలుపంచుకోవాలి.

యజమాని కావడం కోసం సేవకుడిగా నటిస్తాడు రాజకీయ నాయకుడు.



డిగాల్

గొప్పగొప్ప వివాదాలను పరిష్కరించగలిగేది సమర్థులు లేదా వ్యతిరేకులు మాత్రమే. తటస్థులు కాదు.



సిసిరో

## ప్రజావాక్కు



### తస్మాత్‌జాగ్రత్త

**రాజకీయ** ప్రవేశానికి వయోపరిమితి, ఎలాంటి విద్యార్హతలు అవసరం లేకపోవడంతో ఎవరుపడితే వారు, రాజకీయ ఓనామాలు తెలియని వారు పార్టీలు పెంటుకుంటూ ప్రజాసేవ చేస్తామంటూ బయలుదేరుతున్నారు. ప్రస్తుత పాలకులు ఏమి చేయడం లేదని, మేము అధికారంలోకి వస్తే ప్రజల కోసం కష్టపడతామని పనులను చకచకా చేసి పడేస్తామని అరచేతిలో వైకుంఠం చూపిస్తామని ఒక్క అవకాశం ఇచ్చి చూడమని అడుగుతున్నారు. అధికారంకోసం అర్రులు చాస్తున్నారు. జట్టు కడుతున్నారు, పొత్తులుపెట్టుకుంటున్నారు.పాలకులను అధికారంలో నుంచి దింపేయాలనే కక్షతప్ప మరో లక్ష్యం లేని ఇలాంటి వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

-రాశి, హైదరాబాద్

### అశ్లీలతను అరికట్టాలి

**ప్రస్తుతం** ఒటిటిలహవా కొనసాగుతోంది. ఒటిటిలు వచ్చాక ప్రజలు సినిమాలని సినిమా థియేటర్‌కి వెళ్లి చూడడం తగ్గించి వేసి కుటుంబ సమేతంగా ఇంట్లోనే చూడడం ప్రారంభించారు. ఒటిటిలకి సెన్సార్ కట్‌లు లేకపోవడం వల్ల తమ వ్యూవర్‌షిప్ కోసం సినిమాలని, వెబ్‌సిరీస్‌లను అశ్లీలతతో కూడిన అలాగే అసాంఘిక కార్యకలాపాలతో కూడిన కంటెంట్‌తో డైరెక్ట్‌గా రిలీజ్ చేస్తున్నారు.ఇలాంటి వాటిని కుటుంబ సమేతంగా చూసేటప్పుడు చాలా ఇబ్బందిగా ఉంటుంది. స్మార్ట్‌ఫోన్ వచ్చాక ప్రపంచం మొత్తం అరచేతిలోకి వచ్చేసింది. ఇప్పుడు పిల్లలు, పెద్దలు అని తేడాలేకుండా ప్రతి ఒక్కరి చేతిలోకి స్మార్ట్‌ఫోన్ వచ్చేసింది. కాబట్టి ఒటిటిలని సెన్సార్ షిప్ పరిధిలోకి తెచ్చి అశ్లీలతను అరికట్టే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

-బోయ వీరస్వామి, సోగనూర్, కర్నూలు

### బోగీల సంఖ్య పెంచాలి

**రైళ్లు** భారత ప్రజల జీవనాడులుగా పేరు గావించినవి. మొన్నటి కరోనా లాక్‌డౌన్ ఎత్తివేసిన తరువాత క్రమక్రమంగా అన్ని రైళ్లను పునరుద్ధరించారు. కానీ ఉన్నత తర గతి ప్రజలు ప్రయాణించే ప్రీమియం రైళ్లఎక్కువగా అన్ని మార్గాల్లో ప్రవేశపెడుతున్నారు.సాధారణ మెయిల్, ఎక్స్‌ప్రెస్, ప్యాసింజర్ రైళ్లనుపూర్తిస్థాయిలో నడుపుటలేదు. ప్యాసింజర్ రైళ్లను రద్దు చేసి అవే రైళ్లను ఎక్స్‌ప్రెస్ రైళ్లుగామార్చి సాధారణ బోగీలను తగ్గించడంతో పేదలురైళ్లలో ప్రయాణించడం కష్టదాయకంగా ఉంది.

-ఎ. వేణుమాధవ్, హైదరాబాద్

### ఫేక్‌న్యూస్‌పై చర్యలు చేపట్టాలి

**దేశవ్యాప్తంగా** ఈఫేక్‌న్యూస్‌లతో అనేక ఘర్షణలు జరుగుతూనే ఉన్నాయి. మణిపూర్‌లో మొదలైన సంఘటనతో ఒక మతం మీద మరొక మతంవారు వారి ఇష్టంవచ్చినట్లు గూగుల్ నుండి ఫొటోస్ తీసుకొని పిచ్చి పిచ్చి రాతలు రాస్తూ దేశవ్యాప్తంగా మతకల్లోలాలు రేపేదిశగా ప్రయత్నాలుచేస్తున్నారు.ఇది దేశాన్ని పెద్దఎత్తున నష్టానికి గురి చేస్తుంది. ఈ ఫేక్‌న్యూస్ చేసేవారిపై ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవడం ఎంతైనా అవసరం. అలాగే అది నిజమో అబద్ధమో తెలియకుండానే దేశవ్యాప్తంగా దాన్ని షేర్ చేయడం వల్ల వివిధ మతాలు ఘర్షణలకు సిద్ధమవుతున్నాయి. జ్ఞానవంతులు తమకు షేర్ చేయబడిన విషయాన్ని పూర్తిస్థాయిలో వాస్తవాలు తెలుసుకొని ఇతరులకు పంపించడం మంచిది. లౌకిక దేశాన్ని కాపాడవలసిన బాధ్యత దేశ పౌరులమీద ఉందనే విషయాన్ని గుర్తుంచుకోవాలి.

-ముక్కపల్లిసాగర్, సిద్ధిపేటజిల్లా

### భూ వివాదాలు అరికట్టాలి

**రాష్ట్రప్రభుత్వం** ఆధ్వర్యంలో పేదలకు పంచిన ఇండ్ల స్థలాల వివరాలు స్థానిక తహసిల్దార్ ఆధ్వర్యంలో అందుబాటులో ఉంచాలి. ఇండ్ల స్థలాల విషయంలో కాలనీలలో భూమి కబ్జాలు జరుగుతున్నాయి. పోలీసు స్టేషన్‌వరకు సమస్యలు వెళ్తున్నాయి. కనుక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇండ్ల స్థలాల పట్టా వివరాలు విస్తీర్ణం కొనుగోలు అమ్మకం దారుల వివరాలు సరి చేయాలి. భూమి వివాదాలు చాలా పెద్దఎత్తున జరుగుతున్నాయి. కనుక ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలి.

-రాపాక రవీందర్, జనగాం

### ఆస్పత్రుల్లో శుభ్రతకు పెద్దపీటవేయాలి

**రాష్ట్ర ప్రభుత్వం**ప్రభుత్వ ఆస్పత్రుల అభివృద్ధిపట్ల ఎంతో శ్రద్ధాశక్తులు కనబరుస్తూ అక్కడి పరిసరాల పరిశుభ్రతను, మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు తగిన బడ్జెట్ ఏర్పాటు చేసి ఎన్నోచర్యలుతీసుకుంటున్నప్పటికీ ప్రభుత్వఆస్పత్రిలోని కొంత మంది సిబ్బంది నిర్లక్ష్యవైఖరిమూలాన అక్కడి రోగుల వార్డులు ఎలుకలకు, దోమలకు,పాములకు విషసర్పాలకు నిలయాలుగా మారుతూ అక్కడికి వైద్యనిమిత్తమై వస్తున్నరోగులకు ప్రభుత్వ ఆస్పత్రుల్లోని వార్డులు ఒక నరక కూపంగా మారుతుండటం కడు శోచనీయం. బీద,బిక్కి నిరుపేదలు తప్పనిసరి పరిస్థితుల్లో వైద్యం చేయించుకునే నిమిత్తమై ప్రభుత్వ ఆస్పత్రులకు వచ్చే వందలాది మంది రోగులకు సరైనవైద్యం అందించి, వార్డులు పరిశుభ్రంగా ఉండేలా తగుచర్యలు తీసుకోవాలి.

-బి. మాధు, నంద్యాలజిల్లా

# కడెం ప్రాజెక్టు ఆధునీకరణకు మోక్షమెప్పుడు?

**మళ్లీ వరదలొస్తే ప్రమాదం వాటిల్లకుండా తీసుకోవాల్సిన చర్యలపై సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్ నిపుణులు గత సంవత్సరమే పలు ప్రతిపాదనలు చేశారు. కడెం ప్రాజెక్టును సపోర్టు ఫర్ ఇరిగేషన్ మాడ్రనైజేషన్ ప్రోగ్రామ్ (సింప్) పరిధిలోకి చేర్చి రూ.225కోట్లతో ప్రతిపాదనలు తయారు చేశారు. ఈ స్కీముకు ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆర్థిక సహకారం లభించింది. ప్రతిపాదనలకు ఆమోదం లభిస్తే రూ.225 కోట్లు మంజూరవుతాయి. ప్రధాన కాలువ పూర్తిస్థాయిలో మరమ్మతు చేయడంవల్ల వరద నీరు వేగంగా కిందికి వెళ్తుంది. దీంతోపాటు డిస్ట్రిబ్యూటరీలు, కాలువల లైనింగ్ పనులు కూడా చేపట్టనున్నారు. సదరు ప్రతిపాదనలకు పరిపాలనా మంజూరు లభించినా, టెక్నికల్ సాంక్షన్ రావాల్సి ఉంది. అది మంజూరైతే తప్ప మరో మార్గం లేదు.**

**ఎస్. రామ కిష్టయ్య**

భారీ వరద నీరు తట్టుకునేలా, వరద తాకిడి నుండి కడెం ప్రాజెక్టును కాపాడుకునేలా శాశ్వత పరిష్కారం కోసం చేసిన ప్రతిపాదనలు కాగితాలకే పరిమితం అయ్యాయి. ఇటీవల ఇంజినీర్ ఇన్‌చీఫ్ సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్, స్టేట్ డ్యాంసేఫ్టీ ఆఫీసర్లు ప్రాజెక్టును సందర్శించి ఆధునికీకరణకు సంబంధించి చేసిన సూచనలు ఆచరణకు దూరంగా ఉన్నాయి. కడెం ప్రాజెక్టును సపోర్టు ఫర్ ఇరిగేషన్ మాడ్రనైజేషన్ ప్రోగ్రామ్ (సింప్) పరిధిలోకి చేర్చి రూ. 225 కోట్లతో చేసిన 36 ప్రతిపాదనలకు ఆమోదం లభించి, నిధులు మంజూరై కార్యాచరణ ప్రణాళిక అమలైతే, కడెం ప్రాజెక్టు ఆధునీకరణకు మోక్షం లభించనుంది. ఆదిలాబాద్ జిల్లాలోని 25వేల హెక్టార్ల వ్యవసాయ భూమికి నీరందించే లక్ష్యంతో అవిభక్త ఆదిలాబాద్ జిల్లా, ప్రస్తుత విభక్త నిర్మల్ జిల్లాలో గోదావరి నది ఉపనది అయిన కడెం, గోదావరి నదిలో కలిసే ప్రదేశంలో నిర్మల్ పట్టణం నుండి 40 కి.మీ దూరంలో పెద్దూరు గ్రామం వద్ద కడెం ప్రాజెక్టు నిర్మించారు. 1944లో నిజాం ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు ప్రతిపాదనలు తయారు చేయగా 1949 నుంచి 1952 మధ్యకాలంలో ప్రాజెక్టు నిర్మితమైంది. ఆ ప్రాంత నాయకుడు కడెం నారాయణ రెడ్డి జ్ఞాపకార్థం కడెం నారాయణరెడ్డి ప్రాజెక్టుగా అధికారికంగా నామాంకితమయింది. ఆదిలాబాద్ జిల్లా బోర్డు సమీపంలోని పొచ్చెర, ఇచ్చోడ వద్ద ఉన్న కుంటాల జలపాతం వరద నీరు ప్రాజెక్టులోకి చేరడంతోనే మొదలవుతోంది. కడెం ప్రాజెక్టు మొదట 5.5 టిఎంసిల సామర్థ్యంతో కొన్ని గేట్లు 2.50 లక్షల క్యూసెక్కుల డిశ్చార్జి కెపాసిటీతో నిర్మించారు. ఇది ఎడమ, కుడి కాలువల ద్వారా అనేక మండలాలకు నీరును అందిస్తుంది. ఎడమ కాలువ ద్వారా పెద్ద బెల్లాల్, చిన్న బెల్లాల్, చిట్యాల్, కొండుకూర్, కన్నాపూర్, మోరిగూడెం, పాత కొండుకూర్, ఉప్పరగూడెం, చిన్నాశిబిరం, పెర్కపల్లి, కడెం మండలాలకు చెందిన గ్రామాలకు నీరు ప్రవహిస్తుంది. కుడికాలువ ద్వారా జన్నారం, దండేపల్లి, తాళ్లపల్లి, మ్యాదార్‌పేట్, లక్సెట్టిపేట మండలాలకు చెందిన గ్రామాలకు నీరు ప్రవహిస్తుంది. 1984లో శ్రీరాంసాగర్ నార్తు కెనల్ సరస్వతీ కాలువ నుండి కడెం ప్రాజెక్టుకు లింకు చేశారు. దీంతో మొత్తం 68వేల ఎకరాల ఆయకట్టుకు కడెం ప్రాజెక్టు నుండి నీరు అందుతుంది. కడెం ప్రాజెక్టు దిగువన ఐదారు కిలోమీటర్ల దూరంలో కడెం నది గోదావరిలో కలుస్తుంది. అలా ప్రస్తుతం ఈ డ్యామ్ 68వేల హెక్టార్ల వ్యవసాయానికి సాగునీటి అవసరాలను తీరుస్తుంది.1958 ఆగస్టు 30, 31న వచ్చిన వరదకు ప్రాజెక్టు కొట్టుకుపోయింది. 5.19 లక్షల క్యూసెక్కుల వరద వచ్చి ఉంటుందని అప్పటి అధికారులు అంచనా వేశారు. తర్వాత ప్రాజెక్టు ఎత్తును 1.20 మీటర్ల



పాతవి, కొత్తవి కలిపి 18 గేట్ల 3.28 లక్షల క్యూసెక్కుల డిశ్చార్జ్ కెపాసిటీతో ప్రాజెక్టును 1959 నాటికి పునర్నిర్మాణం చేశారు.మళ్లీ 1995లో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాల వరద తాకిడికి కడెం ప్రాజెక్టు రెండు గేట్లు కొట్టుకుపోయాయి. పొచ్చెర,కుంటాల, బజార్ హత్నూర్ ప్రాంతాల్లో గుట్టలపై నుండి వచ్చే వరద నీరు చేరుతుండటం, ఇసుక మేటలు వేస్తున్న కారణంగా యేటా మామూలు రుతుపవన వర్షాలకే ప్రాజెక్టు నిండుకుండగా మారుతున్నది. ప్రస్తుతం కడెం ప్రాజెక్టు గరిష్ట ఎత్తు700 అడుగులు కాగా, గతంలో గరిష్టంగా 2.90 లక్షల క్యూసెక్కుల వరద రాగా, గత యేడు కురిసిన భారీ వర్షాలకు ఒకేసారి ఐదు లక్షల క్యూసెక్కుల పైన వచ్చిన కారణంగా అధికమైన నీరు గేట్ల పైనుండి పడిన నేపథ్యంలో అధికారులు చేతులెత్తక తప్పని పరిస్థితి ఏర్పడింది. ప్రాజెక్టు ఎడమ కాలువకు గండిపడటంతో భారీగా వరద నీరుబయటకు వెళ్లిపోయి ఊపిరి పీల్చుకునేలా చేసింది. మొత్తం ప్రాజెక్టు గరిష్ట నీటిమట్టం 7.6 టిఎంసిలు కాగా, మొత్తం గేట్లు కిందికి దిగని కారణంగా 40 టిఎంసిలకుపైగా వరద నీరు గోదావరి పాలైంది. ప్రాజెక్టు రెండో గేటు, మూడో గేటుకు సంబంధించి కౌంటర్వేటర్లు వరద ఉధృతికి పూర్తిగా దెబ్బతిన్నాయి. వరదనీటిలో మునిగి తొమ్మిది జర్మనీ గేట్లకు నష్టం కలిగింది. ఏడు స్వదేశీ గేట్లు చెడిపోయాయి. దాదాపు రూ.ఏడు కోట్ల మేరకు నష్టం వాటిల్లింది. ఇక ఈ యేడు కూడా అదే పరిస్థితి పునరావృతమై, 2,3,6,8 మొత్తం నాలుగు గేట్లు తెరుచుకొక, 14గేట్ల ద్వారా కాకుండా మిగిలిన వరద నీరు ఓవర్‌ఫ్లో అయింది. ఇన్‌ఫ్లో తగ్గి ప్రమాదం నుండి గట్టెక్కడం జరిగింది. స్వప్న ప్రాజెక్టు ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో గేట్ల ఎత్తివేత, ఆపరేషన్ పనులు చేపట్టారు. క్రేన్‌ఫుల్ లిఫ్ట్, మాన్యువల్ లేబర్ సాయంతో యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేపట్టారు. అయితే జర్మనీ సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన ప్రాజెక్టు గేట్ల పరిస్థితిని ప్రత్యేక నిపుణుల బృందం పరిశీలించింది. డ్యాంసేఫ్టీ రివ్యూ ప్యానెల్, స్టేట్ డ్యాం సేఫ్టీ ఆర్గనైజేషన్ సంబంధిత 24 మంది నిపుణులు కడెం ప్రాజెక్టు సందర్శన గావించి పరిస్థితిని పరిశీలించారు. రెండు రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించనున్నారు. మళ్లీ వరదలొస్తే ప్రమాదం వాటిల్లకుండా తీసుకోవాల్సిన చర్యలపై సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్ నిపుణులు గత సంవత్సరమే పలు ప్రతిపాదనలు చేశారు. కడెం ప్రాజెక్టును సపోర్టు ఫర్ ఇరిగేషన్ మాడ్రనైజేషన్ ప్రోగ్రామ్ (సింప్) పరిధిలోకి చేర్చి రూ.225కోట్లతో ప్రతిపాదనలు తయారు చేశారు. ఈ స్కీముకు ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆర్థిక సహకారం లభించింది. ప్రతిపాదనలకు ఆమోదం లభిస్తే రూ.225 కోట్లు మంజూరవుతాయి. ప్రధాన కాలువ పూర్తిస్థాయిలో మరమ్మతు చేయడం వల్ల వరద నీరు వేగంగా కిందికి వెళ్తుంది. దీంతోపాటు డిస్ట్రిబ్యూటరీలు, కాలువల లైనింగ్ పనులు కూడా చేపట్టనున్నారు. సదరు ప్రతిపాదనలకు పరిపాలనా మంజూరు లభించినా, టెక్నికల్ సాంక్షన్ రావాల్సి ఉంది. అది మంజూరైతే తప్ప మరో మార్గం లేదు. ●

# ఈ సమావేశాల్లోనైనా బిసిలకు న్యాయం జరిగేనా?

**నేదునూరి కనకయ్య**

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలైనప్పటికీ జనాభాలో 50శాతం ఉన్న బిసిలకు రాజ్యాధికారంలో వాటా ఇవ్వకపోవడం వల్ల బిసిలకు సామాజిక ఆర్థిక రాజకీయ పంపిణీ న్యాయం అందని ద్రాక్షే అయింది. ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంలో ప్రభుత్వాలు పాలకులు బిసిలకు స్వల్పకాలిక పథకాలు ప్రకటించి ఆశించిన మేరకు నిధులు కేటాయించక ఆశల పల్లకిలోకి తోసి అయోమయ విషవలయంలోకి నెట్టివేసే సంస్కృతి రాజ్యమేలుతుంది. సంతుష్టీకరణ జమిక్కులని ప్రదర్శించి మభ్యపెట్టే వాగ్దానాలతో ఓటు బ్యాంకుగా వాడుకునే సంస్కృతి నెలకొన్నది. రాజకీయపార్టీలు ఎన్నికలప్పుడే బిసి జపం చేస్తూ సార్వత్రిక ఎన్నికల్లో చట్టసభల్లో పోటీ చేయడానికి టిక్కెట్లు కేటాయింపులో బిసిలపట్ల వివక్ష పాటించడంవల్ల ఎంబిసిలు కులవృత్తిదారులు చట్టసభల్లో ప్రవేశించలేదు. ఎన్నికల సమయంలో పాలక పార్టీలు ప్రతిపక్ష పార్టీలు బిసి సాధికారితపై ఇచ్చిన మాటలు నీటి మూటలైనాయి. సార్వత్రిక ఎన్నికల్లో లోక్‌సభఅసెంబ్లీ అభ్యర్థులుగా బిసిలకు టికెట్లు నిరాకరించడంపాలక పార్టీ ప్రతిపక్ష పార్టీల రాజకీయ విధానమైంది. గెలుపు గుర్రాల పేరున జాతీయ, ప్రాంతీయ,ఉపప్రాంతీయ పార్టీలు ధనస్వాములకు, స్కాం వీరులకు, మాఫియా డాన్‌లకు, రియల్ వ్యాపారులకు, పెట్టుబడిదారులకు, వ్యాపార వాణిజ్యవేత్తలకు, కార్పొరేట్ వేత్తలకు, నేరచరితులకు టికెట్ల కేటాయింపులలో పోటీ పడడంవల్ల రాజకీయ రంగం అవినీతిమయమైంది. రాజకీయాల్లో బిసిలు అంటరాని వారుగా పరిగణించే ధోరణులు ప్రబలడం పట్ల సామాజిక ఆర్థికవేత్తలు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఎన్నికల్లో విజయం సాధించడానికి ధనప్రభావం అగ్రవర్ణకుల ప్రభావం గీటు రాయికావడం గమనార్హం. దేశ జనాభాలో 10 శాతానికి కంటే తక్కువ ఉన్న అగ్రకులాలవారు చట్టసభల్లో ప్రవేశించి రాజ్యాధికారం చెలాయిస్తున్నారు.జనాభాలో దాదాపు 56 శాతం ఉన్న బిసిలు రాజ్యాధికారానికి దూరంగా ఉన్నారు. కనీస వసతులు లేక దారిద్ర్యరేఖ కింద జీవిస్తున్నారు. విద్య, వైద్యసౌకర్యాలు అవస్థాపన సౌకర్యాలు అందుబాటులోలేక పేదరికం, నిరుద్యోగం నిరక్షరాస్యత అల్పపౌష్టికాహారం, అనారోగ్య సమస్యల్లో కొట్టుమిట్టాడుతున్నారు. ప్రజాస్వామ్యదేశంలో అన్ని కులాల వారికి వారి జనాభా నిష్పత్తి ప్రకారం ప్రజాస్వామిక ప్రాతినిధ్య వాటా కల్పించాలి. దేశంలో స్వేచ్ఛా సమానత్వం సౌభ్రాతృత్వం సమాన అవకాశాలు అందరికీ కలిపించినప్పుడే సామాజిక న్యాయం సామాజిక సమానత్వం, సమైక్యత సమగ్రత ఆర్థిక సమానత్వం, సౌభ్రాతృత్వం శాంతి నెలకొంటుంది. కేంద్ర ప్రభుత్వ గణాంకాలు, బిసిల ప్రాతినిధ్యం, దేశంలో బిసిలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు, రాజకీయ హక్కుల భద్రత కల్పించాలి. కేంద్ర ప్రభుత్వం ఇటీవల సేకరించిన గణాంకాల ప్రకారం 75 ఏళ్ల స్వాతంత్ర్య భారత్‌లో రాజకీయ రంగంలో బిసిల ప్రాతినిధ్యం 14 శాతం దాటలేదని వెల్లడించింది. కేంద్ర మంత్రివర్గంలో, రాష్ట్ర మంత్రివర్గంలో, లోక్‌సభ రాజ్యసభ, రాష్ట్ర అసెంబ్లీ కౌన్సిలింగ్‌లో బిసిల ప్రాతినిధ్యంపై జరిగిన సర్వేలో ఆసక్తికరమైన అంశాలు వెలువడ్డాయి.దేశ జనాభాలో 56శాతం ఉన్న బిసిలకు రాజకీయ రంగంలో ప్రాతినిధ్యం 14 శాతం మించకపోవడంవల్ల బిసిల సంక్షేమం అభివృద్ధి ఆశించిన మేరకు జరగలేదు.75యేళ్ల ప్రజాస్వామ్య గణతంత్ర భారత్‌లో రాజ్యాంగ లక్ష్యాలైన సామాజిక, ఆర్థిక, రాజకీయ పంపిణీ న్యాయం, బిసిలకు జరగలేదు. ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్స్ ఆశించిన ఫలితాలు ఇవ్వలేదు. అన్ని రంగాల్లో బిసిలకు అన్యాయం జరగడం శోచనీయం. బిసిలు అన్నిరంగాల్లో నిర్లక్ష్యం రాజ్యాంగంలో చట్టసభలకు ఎస్సీ, ఎస్టీలకు సీట్ల రిజర్వేషన్స్ ప్రవేశపెట్టి దేశ జనాభాలో 56శాతం ఉన్న బిసిలకు చట్టసభల్లో సీట్లు రిజర్వేషన్స్ ప్రవేశపెట్టక అణచివేశారు.దేశంలో ఉద్యోగ రంగంలో బిసిల వాటా తొమ్మిది శాతం. పారిశ్రామిక రంగంలో బిసిల వాటా ఒక శాతం మాత్రమే ఉంది. ప్రైవేట్ రంగంలో ఉద్యోగాల్లో బిసిల వాటా ఐదు శాతం దాటలేదు. ప్రపంచంలో అనేక దేశాల ప్రభుత్వాలు పీడిత తాడిత దళిత ఉపేక్షిత వర్గాలను సామాజిక ఆర్థిక రాజకీయ వైద్యవిద్య రంగాల్లో సమగ్రవికాసం కోసం కృషిచేస్తూ ఉంటే మనదేశంలో పీడిత కులాలను అణచివేయాలని చూడడం రాజ్యాధికారానికి దూరంగా ఉండడం వల్ల రాజ్యాంగ లక్ష్యాలైన అందరికీ విద్య అందరికీ వైద్యం, అందరికీ ఉపాధి అనేది అందని ద్రాక్షగా మారింది. బిసి సాధికారిత అధ్యయన కమిటీ కేంద్ర ప్రభుత్వం 75 ఏళ్లస్వాతంత్ర కాలంలో దేశ జనాభాలో 56 శాతం ఉన్న బిసిల సామాజిక ఆర్థిక, రాజకీయ, విద్యవైద్య రంగాలలో శాస్త్రసాంకేతిక వ్యాపార వాణిజ్య ఉద్యోగ రంగాల్లో సాధించిన ప్రగతి పురోగతి మీద అన్నిరంగాల్లో బిసిలు ఎదుర్కొంటున్న సమస్యల మీద, బిసిల అభివృద్ధి సంక్షేమం కొరకు అమలైన చట్టాల ఫలితాల పట్ల సామాజిక వేత్తలు, ఆర్థికవేత్తలు పాలనావేత్తలు న్యాయనిపుణులతో అధ్యయన కమిటీ వేసి బిసిల సాధికారిత పట్ల సమగ్ర అధ్యయనం చేయాలి. బిసిల జనాభా గణన కులాలవారీగా జనాభా గణనచేసే కులాల వారిగా పథకాలు రూపొందించాలి. బిసిలకు సబ్‌ప్లాన్ అమలు చేయాలి. బిసిల జనాభా నిష్పత్తి ప్రకారం బడ్జెట్లో నిధులు కేటాయించాలి. లోక్‌సభ రాజ్యసభ, రాష్ట్ర అసెంబ్లీ కౌన్సిలింగ్‌ల్లో బిసిలకు సీట్లు రిజర్వు చేస్తూ పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టాలి. 75 ఏళ్లలో చట్టసభల్లోకి ప్రవేశించని కులాలకు రాజకీయ ప్రాతినిధ్యం కలిపించాలి. జనాభాలో బిసిల వాటా ఎంతో రాజ్యాధికారంలో అంతే వాటా ఇవ్వాలి. బిసిలకు రాజ్యాంగం ప్రాథమిక హక్కులు రాజకీయ హక్కులు ఎన్నిక విధానం, రిజర్వేషన్స్ కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల ఏర్పాటు, కేంద్ర రాష్ట్ర ఉమ్మడి జాబితాస్థానిక సంస్థల పరిపాలన విధానాల మీద నిపుణుల చేత శిక్షణా తరగతులు నిర్వహించి రాజ్యాంగంపట్ల అవగాహన చైతన్యం కలిగించాలి. కేంద్రప్రభుత్వం జనాభాలో 56 శాతం ఉన్న బిసిలకు చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు ప్రవేశపెట్టాలి. 56 శాతం జనాభా ఉన్న బిసిలకు చట్టసభల్లో ప్రాతినిధ్యం కలిపించడానికి రాజ్యాంగాన్ని సవరించాలి. పార్లమెంట్‌లో బిసి బిల్లు ప్రవేశపెట్టి బిసిల రాజ్యాధికార సాధనకు ఉపక్రమించాలి. బిసిల అభివృద్ధే దేశాభివృద్ధి దిశగా ప్రభుత్వం కార్యాచరణతో సంక్షేమ భారత్ నిర్మాణానికి సమాయత్తం కావాలని ఆశిద్దాం. ●

# అంతర్జాతీయ శాంతి కోసం పాటుపడాలి!

**కనుమ ఎల్లారెడ్డి**

ఉత్తర కొరియా గతంలో ఇది రష్యా ప్రాపకంలో ఉండేది. 1948 సెప్టెంబర్ 9, కమ్యూనిస్టు దేశంగా మారింది. రాజధాని ప్యాంగాంగ్. భాష కొరియా, ఖనిజాలు, లోహ ఉత్పత్తులు ప్రధాన ఎగుమతులు. దక్షిణ కొరియా ఆగస్టు 15న గణతంత్ర రాజ్యం అయింది. రాజధాని సియోల్. వ్యవసాయం ప్రధాన వృత్తి. వరి వారి ముఖ్యపంట. ఈ రెండు దేశాలు ఆసియా ఖండంలోనివే. తూర్పు ఆసియాలో రెండు దేశాలు ఉన్నా ఇప్పటికీ వైరుధ్యాలు ఉన్నాయి. ఒక దేశం అంటే మరో దేశానికి పడదు. దక్షిణ కొరియా కంటే ఉత్తర కొరియా బలమైనది. అందు నిమిత్తమే దక్షిణ కొరియాను బెదిరిస్తూ ఉంటుంది. దక్షిణ కొరియాకు అగ్రరాజ్యం ఊతం. ఉత్తర కొరియాకు చైనా సహాయం. ఇప్పుడిప్పుడే చైనా మూలంగా రష్యా కూడా సహకారం అందిస్తోంది. 1950-1953 మధ్యకాలంలో రెండు దేశాల మధ్య యుద్ధం జరిగింది. ఇటీవల చైనా ప్రతినిధుల బృందం ఉత్తరకొరియాలో జరిగిన కొరియా యుద్ధం ముగింపు ఉత్సవాలలో పాల్గొంది. ఆ యుద్ధంలో విజయం ఉత్తర కొరియాను వరించింది. అది చూసుకుని ఉత్తర కొరియా మురిసిపోతోంది. తమదే బలమైన దేశమని దాని ఉద్దేశం. చైనాతో సహకారాన్ని కోరుకుంటున్నట్లు చైనా, ఉత్తర కొరియా వినూత్నమైన ఒరవడికి శ్రీకారం చుట్టాయని ఉత్తర కొరియా పేర్కొంది. ఉత్తర కొరియాకు విచ్చేసిన చైనా ప్రతినిధులకు కిమ్‌జాంగ్ ఉన్ ఘనమైన స్వాగతం పలికారు. ప్రతి ఒక్కరితో ఆత్మీయంగా మసలుకొని, రెండు దేశాలు దగ్గర కావడాన్ని మరింత మిత్రత్వంతో ముందుకు వెళ్తామని ఈ సందర్భంగా చైనా, కొరియా ప్రతినిధులు నిర్ణయించారు. మంచి సయోధ్య ఇరువురం పంచుకుందామని, అంతర్జాతీయంగా ఉన్న క్లిష్ట పరిస్థితులు (రష్యా, ఉక్రెయిన్ యుద్ధం) కలిసి ఎదుర్కోవాలని ప్రతినబూనాయి. ఇదంతా బాగానే ఉంది. కానీ రెండు దేశాలు ఎందులోనూ తగ్గవు. సహకారం మామూలే. అయితే విశ్వంలో సూపర్ పవర్‌గా ఉండాలని రెండు దేశాలు తలపోస్తున్నాయి. ప్రస్తుత పరిస్థితులలో ఉత్తరకొరియా, దక్షిణ కొరియాను భయభ్రాంతులకు గురి చేస్తూ క్షిపణుల ప్రయోగం, బాంబులతో ప్రయోగం చేస్తూ ఆందోళన సృష్టిస్తోంది. అయినా దక్షిణ కొరియా వెరవలేదు. అగ్రదేశం దక్షిణ కొరియాకు ప్రధాన అండ. అందు నిమిత్తమే ఉత్తర కొరియా ఏమి పాలుపోక చైనా పంచన చేరి మా మధ్యసహకారం ఒక కొత్త శిఖరాలకు చేరుతుందని ప్రకటించింది. ఉత్తర కొరియా ఎన్ని కుతంత్రాలు పన్నినా దక్షిణ కొరియాను ఏమి చేయలేదు. ఆ దేశంపై బాంబులు ప్రయోగించడం, గగన తలంపై విహరించడం, ఆ దేశానికి ఒకింత భయాన్ని సృష్టించగలదు. అంతకు మించి ఏమి చేయలేదు. అమెరికా అండ ఉన్నంతవరకు ఉత్తర కొరియా, దక్షిణ కొరియాను



నిలువరించలేదు. ఆసియాలోనే ఈ రెండు దేశాలు ఉన్నా దక్షిణ కొరియా పట్ల, ఉత్తర కొరియా సయోధ్య చూపించాల్సిందిపోయి యుద్ధ వాతావరణాన్ని సృష్టించింది. దక్షిణ కొరియా సహజంగా సౌమ్య దేశం. ఎటువంటి అపకారం ఆ దేశం నుంచి రాదు. పౌరులు కూడా భక్తిభావంతో ఉంటారు. అదే ఆ దేశానికి శ్రీరామ రక్షగా నిలుస్తోంది. ప్రజల వృత్తి ప్రధానంగా వ్యవసాయం. వరి బాగా పండుతుంది. వరి ద్వారా గణనీయ అభివృద్ధి దక్షిణ కొరియా సాధించింది. అదే ఉత్తరకొరియాకు మంట. అందుకనే దక్షిణ కొరియాతో ఎప్పుడూ యుద్ధ వాతావరణం సృష్టిస్తూ ఉంటుంది. చైనా, ఉత్తర కొరియా స్నేహం ఎప్పుడు ఊడుతుందో చెప్పలేం. రెండు దేశాలు కలవడం వెనుక అగ్రరాజ్యాన్ని నిలువరించాలనే. అందునిమిత్తమే చైనా, రష్యాతో కూడా సయోధ్య నెరపింది. ఉత్తర కొరియా కూడా చైనా, రష్యా స్నేహాన్ని స్వాగతించింది. ఈ మూడు దేశాలు కూడబలుకున్న అమెరికాను నిలువరించలేవు. అమెరికా బలం సాటిలేనిది. ఇప్పటికీ యుద్ధంలో ఉక్రెయిన్, రష్యాతో పోరాడుతూ ఉందంటే అది అగ్రరాజ్య సహాయమే. ఈ విషయం అందరికీ, అన్ని దేశాలకు తెలుసు. ఇక్కడ ఉత్తరకొరియా, ఒక్కటే తెలుసుకోవాలి. సమయానుకూలంగా వచ్చే స్నేహాలు ఎంతోకాలం నిలబడవు. అమెరికాతో దౌత్యం వహించి రష్యా, ఉక్రెయిన్ యుద్ధం నిలుపుదల చేయాలి. రష్యా కూడా పెద్ద మనసు చేసుకుని అమెరికాలో పర్యటించి, యుద్ధం ముగియాలని, శాంతి వీచికలు పూయించడానికి మేము సిద్ధం అని చెప్పాలి. కాని రష్యా ఆ పని చేయదు. రష్యా అడిగితే అమెరికా యుద్ధం ఆపాలనే యోచనలో ఉంది. అమెరికాతో ఎలాగు పొసగదు. కాబట్టి రష్యా, చైనాతో సంబంధాలు నెరపుతోంది. చైనా ఒక్క రష్యాతోనే కాకుండా ఉత్తర కొరియాతో కూడా స్నేహబంధం పటిష్టం చేసుకుంటోంది. ఉత్తర కొరియా ఎన్ని క్షిపణులు, బాంబులు దక్షిణ కొరియాపై ప్రయోగించినా అవి అన్నీ నిరుపయోగమే. ఇప్పుడు విశ్వంలో ఉద్రిక్తతలు కాదు, శాంతి కావాలి. రష్యా, ఉక్రెయిన్ యుద్ధం ఎవరైతే నిలుపుదల చేస్తారో వారే విశ్వంలో హీరోలు. భారత్ ఎప్పుడూ శాంతిపక్షమే. ప్రస్తుతం చైనా, ఉత్తర కొరియా, భారత్, అమెరికా దేశాలే యుద్ధాన్ని ఆపగలవు. చైనా, ఉత్తర కొరియాల కుటిల నీతులు భారత్‌కు బాగా తెలుసు. అందుకనే ఈ దేశాల మధ్య ఉండాలంటే అమెరికానే ఉండాల్సిందే. మరి ఉత్తర కొరియా, చైనాల స్నేహం ఎంతకాలం నిలుస్తుందో చెప్ప లేం. చైనా తమ పబ్బం గడుపుకోవడానికి ఉత్తర కొరియాను మంచి చేసుకుందామనేది నగ్నసత్యం. ఏదిఏమైనా మారుతున్న అంతర్జాతీయ పరిణామాలు దేశాల మధ్య సఖ్యత చూపాలి. దేశాల మధ్య చిత్తశుద్ధి ఉండాలి. నాయకులు ప్రజా సంక్షేమము పాటించాలి. పౌరులు బాగుంటే దేశాలు బాగుంటాయి. దేశాలు పోరాటాలు చేస్తే పౌరులు విసిగించుకుంటారు. ఆయా దేశాలపట్ల గౌరవం పోతుంది. కనుక దేశాలు శాంతిబాట పట్టాలి. శాంతినే కోరుకోవాలి. యుద్ధాన్ని కాదు. కవ్వింపు చర్యలు విడనాడాలి. ఒక దేశాన్ని అణగద్రొక్కాలనే ప్రయత్నం చేయరాదు. ఇది విశ్వంలోని అన్ని దేశాలు గ్రహించాలి. అంతర్జాతీయ శాంతి పెంపొందించుకోవాలి. దాని కొరకు పాటుపడాలి. విశ్వం శాంతిగా ఉంటే ప్రజలు సుఖంగా ఉంటారు. ●

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com



తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శుక్రవారం ఆగస్టు 4 2023



# చంద్రబాబు రోడ్డు షోను విజయవంతం చేయాలి



**గోపాలపురం, ఆగస్టు 3, (ప్రభాతవార్త):** సాగునీటి ప్రాజెక్టుల పట్ల రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ ప్రజలకు తెలియజేయాలనే సంకల్పంతో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు రోడ్డు షోను విజయవంతం చెయ్యాలని నియోజకవర్గ తెదేపా ఇంచార్జి మద్దిపాటి వెంకట్రాజు కోరారు. ఈ మేరకు గోపాలపురం మండల టీడీపీ సమావేశం వెదుళ్ళ కుంట గ్రామంలో గురువారం జరిగింది. వెంకట్రాజు మాట్లాడుతూ.. ఈ నెల 7వ తేదీన పోలవరం ప్రాజెక్ట్ సందర్శించి తిరుగు ప్రయాణంలో తాళ్లపూడి నుంచి గోపాలపురం నియోజకవర్గంలోని చిట్యాల మీదుగా గోపాలపురం నుంచు దేవరపల్లి చేరుకుంటారని తెలిపారు. అనంతరం అక్కడ బహిరంగా సభ జరుగుతుందని తెలిపారు. ఎన్నికల సమయం దగ్గరపడుతున్న తరుణంలో ఇది మనకొక మంచి సువర్ణ అవకాశమని, గ్రామ స్థాయి నుంచి కార్యకర్తలను తీసుకొచ్చి మన సత్తా చాటుకోవాలని వెంకట్రాజు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల టీడీపీ అధ్యక్షులు ఆర్.సత్యానారాయణ, ప్రధాన కార్యదర్శి వడ్లమూడి రమేష్, కాకర్ల శ్రీరామ్, కొర్లపాటి రాము, జ్యేష్ఠ శ్రీనివాసరావ్, ఏస్కె ఖాసీం, కాట్రగడ్డ సురేష్, దొరబాబు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వరద బాధితులకు నిత్యావసరాలను అందజేసిన హెూంమంత్రి తానేటి వనిత



**ఉమ్మడితూర్పుగోదావరిజిల్లా బ్యూరో, ఆగస్టు 3, (ప్రభాతవార్త):** గోదావరి వరద బాధితులకు రాష్ట్ర హెూంమంత్రి, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. గురువారం కొవ్వూరు మండలం వరద ప్రభావిత ప్రాంతమైన మద్దూరులంకలో 434 కుటుంబాలకు నిత్యాసర సరుకులను హెూం మంత్రి అందజేశారు. ఒక్కొక్క కుటుంబానికి 25 కేజీల బియ్యం, కందిపప్పు కేజీ, ఉల్లిపాయలు కేజీ, బంగాళాదుంపలు కేజీ, మంచినూనె ఒక లీటర్ చొప్పున పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెూంమంత్రి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం బాధితులకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మద్దూరు లంకలో చిన్నపాటి వరదకు కూడా గ్రామంలో ప్రతి కుటుంబానికి నిత్యావసరాలను సాయంగా అందించామన్నారు. ఈ గ్రామం భవిష్యత్తులో వరదకు ముంపు కాకుండా రిటైనింగ్ వాల్ నిర్మాణానికి కృషి చేస్తానని హెూంమంత్రి తానేటి వనిత హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కొవ్వూరు ఎమ్మార్వో బి.నాయక్, అధికారులు పాల్గొన్నారు.

# పోలవరం' పనులు శరవేగంగా చేపట్టేందుకు కేంద్రం శ్రద్ధ వహించాలి

## - లోక్‌సభలో ఎంపీ మార్గాని భరత్ రామ్

**ఉమ్మడితూర్పుగోదావరిజిల్లా బ్యూరో, ఆగస్టు 3, (ప్రభాతవార్త):** రాష్ట్ర ప్రభుత్వ అభ్యర్థనను దృష్టిలో ఉంచుకుని అడ్ హాక్ గ్రాంట్ అంచనాలను రూ.12,911 కోట్ల నుంచి రూ.17,148 కోట్లను సవరించేందుకు కేంద్రం అంగీకరించిందని, వాటిని వెంటనే శాంక్షన్ చేయాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ చీఫ్ విప్, రాజమండ్రి ఎంపీ మార్గాని భరత్ రామ్ కోరారు. గురువారం లోక్‌సభలో 379 నిబంధన కింద లేవనెత్తిన అంశంపై ఎంపీ భరత్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. గోదావరి నదిపై పోలవరం నీటి పారుదల ప్రాజెక్టు నుంచి ఇంటర్మీడియట్ ప్రయోజనాలకు ప్రాజెక్టు కనిష్ట డ్రా డౌన్ లెవెల్ ం41.15 మీటర్ల వరకూ వేగంగా అమలు చేయడం ద్వారా సాధించడానికి అంచనా వేయడానికి అవసరమైన తాత్కాలిక నిధులు రూ. 17,148 కోట్లు, పూర్తి రిజర్వాయర్ స్థాయి (ఎఫ్ఆర్ఎల్) ం45.72 మీటర్ల వరకూ ప్రాజెక్టును పూర్తి చేయడానికి అవసరమైన నిధులు రూ.55 వేల కోట్లు సవరించిన 2019-20 అంచనా వ్యయంగా ఎంపీ భరత్ లోక్‌సభలో వివరించారు. అయితే 2021, 2022 సమయంలో గోదావరిలో భారీ వరదలు సంభవించాయని, ఆ ప్రభావం చుట్టు ప్రక్కల ప్రాంతాలపై కూడా పడటంతో ప్రాజెక్టు నిర్వాసితులకు తక్షణ పునరావాసం, సహాయ సదుపాయాలను రాష్ట్ర ప్రభుత్వం వేగవంతంగా చేయాల్సి వచ్చిందన్నారు. కాబట్టి గోదావరి వరదల కారణంగా ఏర్పడిన పరిస్థితుల దృష్ట్యా..కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసేందుకు అంగీకరించిన నిధులను వెంటనే విడుదల చేయాలని కేంద్ర



ప్రభుత్వాన్ని ఎంపీ భరత్ కోరారు. తాత్కాలిక ప్రాతిపదికన నిధులు, సవరించిన ఖర్చుల తుది అంచనా పెండింగ్‌లో ఉందని కేంద్ర ప్రభుత్వానికి ఈ సందర్భంగా ఎంపీ భరత్ గుర్తు చేశారు. ఆ నిధులు శాంక్షన్ చేస్తే ప్రాజెక్టు నిర్మాణ పనులు సజావుగా సాగుతాయన్నారు. ఎటువంటి జాప్యం లేకుండా నిర్వాసితులకు పునరావాస సౌకర్యాలు కల్పించడానికి వీలవుతుందని తెలిపారు. భూసేకరణ సహా బహుళ ప్రయోజన నీటి పారుదల ప్రాజెక్టు అమలును ఏపీ రాష్ట్ర ప్రభుత్వం కొనసాగించడానికి వీలు కలుగుతుందని ఎంపీ లోక్‌సభలో గురువారం కేంద్ర ప్రభుత్వానికి తెలిపారు.

# సంక్షేమ పథకాలతో పేదల జీవన ప్రమాణాలు మెరుగు

## - అత్యంత పారదర్శకంగా పథకాల అమలు : ఎమ్మెల్యే పర్వత



**శంఖవరం, ఆగస్టు 3, (ప్రభాతవార్త):** పేద ప్రజల కష్టాలను అర్థం చేసుకొని వారి జీవన ప్రమాణాలు మెరుగుపడేందుకు గౌరవ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని ఎమ్మెల్యే పర్వత పేర్కొన్నారు గ్రామంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది, వాలంటీర్లతో కలసి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎవరూ ఎక్కడికీ తిరగాల్సిన అవసరం లేకుండానే ప్రజల ముంగిటకే పరిపాలనను, ప్రభుత్వ సేవలను చేరువచేసి అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలను గడప గడపకు వెళ్లి లబ్ధిదారులకు వివరించారు. పథకాలు, ప్రభుత్వ సేవల పంపిణీలో లబ్ధిదారుల సంతృప్తి స్థాయిని స్వయంగా తెలుసుకున్నారు. గ్రామంలో మౌలిక వసతుల పరంగా ఏవైనా సమస్యలు ఉన్నాయా? అనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పర్వత మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యమిస్తోందని.. గతంలో ఎన్నడూలేని విధంగా ఈ రంగాల్లో విప్లవాత్మక సంస్కరణలను ప్రభుత్వం అమలుచేసినట్లు తెలిపారు. నాడు-నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలతో పాటు ఆసుపత్రులను కూడా అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు. పేదవారిని విద్య, వైద్యం కోసం బయట అప్పుల చేయాల్సిన పరిస్థితి నుంచి తప్పించేందుకు జగనన్న అమ్మ ఒడి, జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన, జగనన్న విద్యా కానుక, ఆరోగ్యశ్రీ తదితర పథకాలను అమలు చేస్తున్నట్లు వివరించారు. ఎక్కడా రూపాయి అవినీతి లేకుండా అత్యంత పారదర్శకంగా సంక్షేమ పథకాలను అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ సత్తిబాబు కృష్ణ దడలబాబ్జి లక్ష్మణరావు మహేష్ జిలకర విష్ణు సత్య ప్రసాద్ పాల్గొన్నారు.

# అన్నవరం ఆలయంలో జలప్రసాద కేంద్రాలు ప్రారంభం : ఈఓ చంద్రశేఖర్ ఆజాద్

**అన్నవరం, ఆగస్టు 3, (ప్రభాతవార్త):** శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవస్థానంలో భక్తుల సౌకర్యార్థం, త్రాగునీటిని ఏర్పాటు చేయుటకు గాను దివీస్ ల్యాబొరేటరీస్ లిమిటెడ్, హైదరాబాద్ వివిధ ముఖ్య ప్రదేశాలలో నూతనంగా 6 జలప్రసాదం కేంద్రాలను సుమారు 90 లక్షల వ్యయంతో ఏర్పాటు చేయుట జరిగినది. జల ప్రసాద కేంద్రములను, దేవస్థానం కార్యనిర్వాహణ అధికారి చంద్రశేఖర్ ఆజాద్ గురువారం సాయంత్రం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దివిస్ లాబొరేటరీస్ లిమిటెడ్ ప్రతినిధులు సుధాకర్, వాసుబాబు, నాగరాజు, బాలకృష్ణ, తేజ శ్రీనివాస్, అలాగే దేవస్థాన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు నరసింహ రెడ్డి, దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# వారితో సెటిల్ అయ్యింది...విద్యుత్ స్తంభాలకు మోక్షం లేదు...స్తంభాలుగా కొబ్బరి చెట్లు

**అమలాపురం రూరల్, ఆగస్టు 3, (ప్రభాతవార్త):** వేగంగా వస్తున్న ఇసుక లారీ విద్యుత్ స్తంభాలను ఢీకొట్టింది.. దాంతో రెండు విద్యుత్ స్తంభాలు తునాతునకలయ్యాయి.. ఈ విషయం తెలుసుకున్న విద్యుత్ శాఖ అధికారులు ఆగమేఘాలపై అక్కడ వాలిపోయారు.. కేసులంటూ లారీ డ్రైవర్‌ను భయపెట్టారు... ఎస్టిమేట్ వేస్తాం... అంత డబ్బు కట్టాలంటూ పట్టుబట్టారు... దాంతో లారీ డ్రైవర్‌తో పాటు ఓనర్ కాళ్ళ బేరానికి వచ్చారు.. దాంతో అక్కడికక్కడే లారీ ఓనర్‌తో సెటిల్మెంట్ చేసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. కానీ ఇంతవరకు విద్యుత్ స్తంభాలు వేస్తే ఒట్టు.. చివరకు కొబ్బరి చెట్లను విద్యుత్ స్తంభాలుగా వాడేస్తున్నారు.. ఈ సంఘటన అమలాపురం రూరల్ మండలం నడిపూడి పంచాయితీ శివారు ఈదరపల్లి ఆర్ఆర్ నగర్ సమీపంలో కళ్ళకు కట్టినట్లు ప్రత్యక్షంగా కనిపిస్తోంది. పూర్తి వివరాల్లోకి వెళితే... సుమారు 20 రోజుల క్రితం ఇసుక లోడుతో వస్తున్న 10 టైర్స్ లారీ నడిపూడి శివారు ఈదరపల్లి ఆర్ఆర్ నగర్ సమీపంలో రోడ్డు మలుపు తిరుగుతుండగా విద్యుత్ స్తంభాలను ఢీకొట్టింది. దాంతో రెండు విద్యుత్ స్తంభాలు అక్కడికక్కడే ధ్వంసమయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న విద్యుత్ శాఖ అధికారులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. విరిగిన విద్యుత్ స్తంభాలకు ఎస్టిమేట్ వేస్తాం, అంత డబ్బు చెల్లించాల్సిందే, లేదంటే కేసు పెడతామంటూ హెచ్చరించారు. ఆ ఏస్టిమేట్ కాస్ట్ రూ 30 నుండి 35 వేలు వరకు ఉంటుందని చెప్ప డంతో లారీ డ్రైవర్ కంగారు పడినట్లు సమాచారం. దాంతో చేసేది ఏమి లేక కాళ్ళ బేరానికి వచ్చి రూ 20 వేలు ఇచ్చు కుంటానంటూ వారిని బ్రతిమలాడి ఆ సొమ్ము సమర్పించుకుని సెటిల్మెంట్ చేసుకున్నట్లు సమాచారం. విద్యుత్ స్తంభాలకంటూ సెటిల్ చేసుకున్నప్పుడు ఇంతవరకు ఎందుకు విద్యుత్ స్తంభాలు వేయలేదంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు. విద్యుత్ స్తంభాలు వేయకుండా కొబ్బరి చెట్లకు విద్యుత్ వైర్లను లాగేస్తారా అంటూ మండి పడుతున్నారు. కొబ్బరి చెట్లకు కాసారాలు ఏర్పాటు చేసి మరి విద్యుత్ వైర్లు లాగడం చూస్తుంటే విద్యుత్ శాఖ అధికారుల వనితీరు స్పష్టంగా అర్థమవుతోంది. వర్షాకాలం దృష్ట్యా ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యులంటూ ప్రశ్నిస్తున్నారు. కొబ్బరి చెట్లకు విద్యుత్ తీగలను లాగడంపై ఆ చెట్ల యజమాని విద్యుత్ శాఖ డిఈకి కూడా ఫిర్యాదు చేశారు. అయితే విద్యుత్ శాఖ అధికారులు స్పందించి నూతన విద్యుత్ స్తంభాలు వేస్తారో లేక కొబ్బరి చెట్లను విద్యుత్ స్తంభాలుగా కొనసాగిస్తూ ప్రమాదాలకు కారణమవుతారో వేచి చూద్దాం.



# 80 కిలోల గంజాయి స్వాధీనం

**గోకవరం, ఆగస్టు 3, (ప్రభాతవార్త):** ఏజెన్సీ ప్రాంతం నుంచి వస్తున్న గంజాయి స్వాధీనం చేసుకున్న ఫారెస్ట్ అధికారులు వివరాలు ఈవిధంగా ఉన్నాయి. ఎం భువనేశ్వరి దేవి భర్త రాజేష్ రంపచోడవరం మండలం పోక్స్ పేట చెక్ పోస్ట్ అధికారిగా వారితో పాటు ముగ్గురు సిబ్బంది 3.8.2023వ తేది డ్యూటీలో ఉండగా ఉదయం 9 గంటల సమయంలో ఒక ఆటో అతివేగంతో రావడంతో గమనించిన అధికారులు ఆటో ఆపడానికి ప్రయత్నించగా డ్రైవరు ఆపకుండా వెళ్లిపోవడంతో ఆటోను ఫారెస్ట్ సిబ్బంది రామన్నపాలెం వద్దకు వచ్చేసరికి ఆటో నడుపుతున్న వ్యక్తి ఆటోను ఆపి అతడికి సహాయంగా ఆటో వెనకనే వచ్చిన బైక్ ఎక్కి అక్కడ నుంచి పరారయ్యాడు. ఇంతలో అక్కడకు చేరుకున్న అటవీశాఖ సిబ్బంది ఆటో వెనక ఉన్న నాలుగు మూటలను



గుర్తించారు. అందులో ఒక మూట విప్పి చూడగా అందులో ప్యాకింగ్ చేసిన గంజాయి బయటపడింది. వెంటనే పోలీసులకు సమాచారం. అందించి ఆటోతో పాటు గంజాయిని పోలీసులకు అప్పగించారు. ఈ గంజాయి సుమారు 80 కిలోలు ఉన్నట్లు వీరు తెలిపారు. సదరు ఫిర్యాదుపై గోకవరం ఎస్ఐ శివ నాగబాబు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# జగనన్న పాల వెల్లువ కేంద్రాలను వినియోగించుకోవాలి



**యు.కొత్తపల్లి, ఆగస్టు 3, (ప్రభాతవార్త):** పాడిరైతుల కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన జగనన్న పాలవెల్లువ కేంద్రాలను ఉపయోగించుకోవాలని కాకినాడ ఆర్డీవో ఎన్.వీ.వీ సత్యనారాయణ అన్నారు. మండలంలోని కొండెవరంలో గురువారం ఉదయం జగనన్న పాలవెల్లువ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడిరైతుల రైతులను ఆదుకోవాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించింది. ప్రతి గ్రామంలో ఏర్పాటు పాలవెల్లువ కేంద్రాలు వినియోగించుకోవాలని సూచించారు. తద్వారా దళారులు ప్రమేయం లేకుండా పాలకు అధిక ధరలభిస్తుంది. డ్వాక్రా సంఘాల ద్వారా కేంద్రాల నిర్వహణ జరుగుతుంది. పాడి రైతులు సద్వినియోగం చేసుకుని అధిక లాభాలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ అబ్రహం లింకన్, తహశీల్దార్ జీవిఎస్ ప్రసాద్, డ్వాక్రా సంఘ మహిళలు పాల్గొన్నారు.

# ఉంగరాల రామును ఘనంగా సత్కరించిన జ్యోతుల నెహ్రూ

**గోకవరం, ఆగస్టు 3, (ప్రభాతవార్త):** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి, గోకవరం క్లస్టర్ 3 ఇంచార్జ్ ఉంగరాల రాముని తంటికొండ గ్రామంలో బుధవారం నాడు ఘనంగా సత్కరించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జగ్గంపేట మాజీ శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ తెలుగుదేశం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా గృహ సాధికారిక కమిటీలను నియమించడం జరుగుతుందని రాము తన క్లస్టర్‌లో గృహ సాధికారిక కమిటీలను పూర్తిచేసి జగ్గంపేట నియోజవర్గంలోనే రెండో స్థానంలో నిలిచారని అదేవిధంగా గోకవరంలో ప్రథమ స్థానంలో ఉన్నారని తెలిపారు. రాముకు దీర్ఘకాలిక రాజకీయ అనుభవం ఉందని, ప్రజా సమస్యలపై ధైర్యంగా ముక్కు సూటిగా పోరాడే తత్వం రాముకు సొంతమని నెహ్రూ అన్నారు. తెలుగుదేశం పార్టీ



విజయం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న రాముకి ఇది చిరు సత్కారం మాత్రమేనని రాబోవు రోజుల్లో ఉన్నత సత్కారాలను అందుకుని గొప్ప పదవులను పొందే అర్హత రాముకు ఉందని నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ, మండల, గ్రామస్థాయి నాయకులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన కృషి: ఎమ్మెల్యే పొన్నాడ



**ముమ్మిడివరం, ఆగస్టు 3, (ప్రభాతవార్త):** గ్రామాల్లో మౌలిక వసతులు పూర్తిస్థాయిలో మెరుగుపరిచేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని ముమ్మిడివరం ఎమ్మెల్యే పొన్నాడ సతీష్ కుమార్ పేర్కొన్నారు. ముమ్మిడివరం మండలం చిన్న కొత్తలంక గ్రామంలో 43 లక్షలతో జలజీవన్ మిషన్ పథకంలో ఏర్పాటు చేస్తున్న ఇంటింటికి కులాయి పథకంకు భూమి పూజ చేశారు 6 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డులను ఆయన గురువారం ప్రారంభించారు. అలాగే కొత్తలంక గ్రామంలో జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి కులాయి పథకంలో కోటి ఆరు లక్షల 36వేలతో నిర్మించే మంచినీటి పథకానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజాసంక్షేమానికి అభివృద్ధికి పలు పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోలా గంగాభవాని జడ్పిటిసి కుడుపూడి శంకర్రావు పేయ్యల చిట్టిబాబు సర్పంచ్ పోత్తూరి ఉమారాణి పిటీవీ వర్మ కోలా బాబ్జి జగతా బాబ్జి విత్తనాల నాగబ్రహ్మేశ్వరరావు పొత్తూరి వీణరాణి కాశి రామకృష్ణ పెద్దిరెడ్డి నాగ మునీంద్రరావు బొర్రా విష్ణులతోపాటు పలువురు పాల్గొన్నారు.

## రహదారి పాలవుతున్న త్రాగునీరు



**సీతానగరం, ఆగస్టు 3, (ప్రభాతవార్త):** మండలంలో రఘుదేవపురం పంచాయతీ పరిధిలో ప్రధాన రహదారిపై పంచాయతీ తాగు నీరు వృధాగా పోతున్న అధికారులు పట్టించుకోవడం లేదు. టెలిఫోన్ ఎక్స్చేంజ్ ఎదురుగా ఉన్న వీధిలో పైప్ లైన్ పగిలి పోయి నీరు వృధాగా పోతుంది గత కొన్ని రోజులుగా ఈ పరిస్థితి నెలకొనడంతో రహదారి మొత్తం త్రాగునీటితో నిండిపోయి రహదారిపై వెళ్లే ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మురుగు నీరుగా మారిన త్రాగు నీటితో గ్రామస్తులు ఆ నీటిని తాగలేక విరిగిపోయిన పైప్ లైన్ వల్ల సక్రమంగా నీరు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు పారిశుధ్యం అధ్వానంగా తయారై ప్రజలు అనారోగ్యాలు పాలవుతుండగా కలుషితమవుతున్న త్రాగునీటితో మరిన్ని ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనిపై అధికారులు తక్షణమే స్పందించి పైప్ లైన్ మరమ్మతులు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## వరద నీరు పంట పొలాల్లో నిలిచిపోతుందని రైతులు ఆవేదన



**యానం, ఆగస్టు 3, (ప్రభాతవార్త):** యానం నియోజకవర్గం యానం పంట పొలాల్లో వరద నీరు నిలిచిపోవడంతో రైతాంగానికి తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని కనకాల పేట రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవలే వచ్చిన వరదల కారణంగా ప్రభుత్వ అధికారులు వరద నీరు గ్రామాల్లోకి చొరబడకుండా బైపాస్‌లో గల కల్వర్టు వద్ద ఇసుక బత్తాలు వేసి నీటిని నిలుపుదల చేశారు.అదే నీరు వ్యవసాయానికి శాపంగా మారిందని రైతులు పరిపాలనాధికారి మునిస్వామి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వీర సెల్వంని కలిసి సమస్యను వివరించారు. పరిపాలన అధికారి మునిస్వామి స్పందిస్తూ తక్షణం ఇసుక బత్తాలను తొలగించాలని అధికారులను ఆదేశించడంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు కవల కోటేశ్వరరావు, కవల తిరుమల రావు, పోలిశెట్టి అబ్బులు, పోలిశెట్టి రామకృష్ణ, కవల వీరభద్రరావు, కాటంశెట్టి గాంధీ, కనకాల అబ్బులు, కనకాల ఈశ్వరరావు, కనకాల వసంతరాయుడు, కోన రామారావు, సోమిశెట్టి జానకి తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ క్రైమ్‌పై విద్యార్థులకు అవగాహన

**రౌతులపూడి, ఆగస్టు 3, (ప్రభాతవార్త):** రౌతులపూడిలోని ప్రైవేట్ జూనియర్ కాలేజ్ లో గురువారం సబ్ ఇన్స్పెక్టర్ ఎండి. అబ్దుల్ నబి వారధి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యార్థులకు సైబర్ క్రైమ్, ప్రమాదాలు, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ పై అవగాహన కల్పించారు. అదేవిధంగా వాటి చట్టాలను ఆయన వివరించారు. అసాంఘిక కార్యక్రమాలకు విద్యార్థులు దూరంగా ఉండాలన్నారు. నేటి విద్యార్థులే రేపటి పౌరులు కాబట్టి విద్యాభివృద్ధి చెంది ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

# జగనన్న సురక్ష కార్యక్రమం దిగ్విజయంగా పూర్తి

### సమిష్టి కృషితోనే జిల్లాకు ప్రథమ స్థానం : ఎమ్మెల్యే కొండేటి



**అంబాజీపేట, ఆగస్టు 3, (ప్రభాతవార్త):** జగనన్న సురక్ష కార్యక్రమాన్ని పి.గన్నవరం నియోజకవర్గంలోని అంబాజీపేట, అయినవిల్లి, మామిడికుదురు, పి.గన్నవరం మండలాలలో దిగ్విజయంగా పూర్తి చేసామని ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు అన్నారు. అంబాజీపేట మార్కెట్ కమిటీ కార్యాలయంలో విలేకర్ల సమావేశంను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిట్టిబాబు మాట్లాడుతూ ప్రభుత్వం అంటే ప్రజలకు సేవ చేసేదిగా ఉండాలన్న ప్రజల సంకల్పానికి దగ్గరగా జగనన్న సురక్ష కార్యక్రమం ఉందన్నారు. దళారుల ప్రమేయం లేకుండా వలంటీర్ల ద్వారా ప్రభుత్వ సేవలను నేరుగా అందించాలనే లక్ష్యంతో సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి ప్రతిపాదించిన జగనన్న సురక్ష కార్యక్రమం ఆశించిన లక్ష్యాన్ని చేరుకోగలిందన్నారు. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేసే అవసరం, పైసా ఖర్చు లేకుండా సర్టిఫికెట్లు పొందే అవకాశాన్ని ప్రజలు బాగా సద్వినియోగం చేసుకున్నారు. నియోజకవర్గంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో వలంటీర్లు, సచివాలయ సిబ్బంది, జేసిఎస్ కన్వినర్లు, గృహ సారథులు బృందాలుగా ఏర్పడి ప్రతి ఇంటికీ వెళ్లి జనన మరణ, ఆదాయ, కుటుంబ, కుల తదితర 11 రకాల సర్టిఫికెట్ జారీకి ప్రజల నుంచి సమాచారం సేకరించి అధికారులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో అప్పగించారన్నారు. ముఖ్యంగా ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్లు, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ -మొబైల్ అప్డేషన్, రెవెన్యూ హక్కుల రికార్డు, అడంగల్ సర్టిఫికెట్లు అత్యంత ప్రజాదారణ పొందాయన్నారు. నియోజకవర్గంలో జూన్ 23 నుండి 30 వరకు వారం రోజుల్లో 62 వేల గృహాలను సందర్శించి 90 వేల వివిధ రకాలు ధరఖాస్తులు నమోదు చేశారన్నారు. జూలై 1 నుండి 31 వరకు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో తహసిల్దార్లు, ఎంపీడీవోలు రెండు బృందాలుగా ఏర్పడి 30 రోజుల్లో లబ్ధిదారులకు ధృవీకరణ పత్రాలు అందజేశామన్నారు. రాష్ట్రంలో జూలై 18న ఒక్కరోజే 7.54 లక్షల సర్టిఫికెట్లు అందించారున్నారు. అందరు కలిసికట్టుగా కృషి చేసి డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపారన్నారు. అందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నాన్నని ఎమ్మెల్యే చిట్టిబాబు తెలిపారు. ఈ సమావేశంలోఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు, జడ్పీటీసీ సభ్యురాలు బూడిద వరలక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ వేటుకూరి వెంకట్రాజు, అంబాజీపేట, మామిడికుదురు మండలాల జేసిఎస్ కన్వీనర్లు దొమ్మేటి సత్యమోహన్, జక్కంపూడి వాసు, సొసైటీ చైర్మన్ నందుల ఆదినారాయణ, ఎంపిటిసిల సమాఖ్య అధ్యక్షుడు ముత్తాబత్తుల ప్రశాంత్, పార్టీ మండల శాఖ అధ్యక్షుడు వాసంశెట్టి చినబాబు, పేరి శ్రీను, కొర్లపాటి కోటబాబు, ఉందుర్తి నాగబాబు, బొర్రా రమేష్, బందారు మల్లి, నేదునూరి ఏసు, కడలి సుబ్రహ్మణ్యం, వాకపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఏడాది బాలుడికి గాయాలు..వైద్య ఖర్చులకు చేయి అందించిన మానవతావాదులు

**అంబాజీపేట, ఆగస్టు 3, (ప్రభాతవార్త):** ఏడాది వయసున్న బాలుడు వేడినూనె కళాయిలో పడి తీవ్రంగా గాయపడటంతో భీతిల్లిన తల్లి దండ్రులకు ధైర్యం చెప్పడంతో పాటు వైద్య ఖర్చులకోసం చేయి అందించేందుకు ముందుకు వచ్చారు మానవతావాదులు. మండలంలోని గంగలకుర్రు పెద గురువుకు చెందిన ఏడాది వయసున్న గుత్తుల సూర్యబాబు ప్రమాదవశాత్తు వంట నూనె కళాయిలో పడి తీవ్ర గాయాలపాలై హైదరాబాద్ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. సూర్యబాబు తండ్రి చంద్రరావు కుటుంబంతో కలిసి హైదరాబాదులో మిఠాయి దుకాణం నడుపుకుంటున్నాడు. చంద్రరావు నివాసం చెంతనే మరొక మిఠాయి దుకాణం నడిపే ఇంటికి ఆడుకునేందుకు సూర్యబాబు వెళ్ళాడని తెలిపారు. ఆ సమయంలోనే అక్కడ పొయ్యి నుండి దింపిన వేడి నూనె కళాయి క్రింద పెట్టడంతో ఏడాది బాలుడు ప్రాకుకుంటూ వెళ్లి అందులో పడిపోయాడన్నారు. బ్రతుకుతెరువు కోసం రెండేళ్ల క్రితం పరాయి రాష్ట్రం వెళ్లిన చంద్రరావు దంపతులకు గాయాలపాలైన కుమారుడికి వైద్యం చేయించే స్తోమత లేకపోవడంతో దాతల సహకారాన్ని అర్థించారు. రోజుకి వేలల్లో ఖర్చవుతుందని, తమ కుమారుడి



వైద్య చికిత్స కోసం దాతలు సహకరించాలని వాట్సప్ గ్రూప్ ద్వారా కోరారు. అంబాజీపేట ఫ్రెండ్స్ ఫరెవర్ హెల్పింగ్ ఆర్గనైజేషన్ సభ్యులు స్పందించి హుటాహుటిన రూ.4.50 లక్షలను సేకరించారు. గ్రూప్ సభ్యులు, దాతల నుండి నగదును అంబాజీపేట సొసైటీ త్రి సభ్య కమిటీ చైర్ పర్సన్ దొమ్మేటి సత్యమోహన్, దొమ్మేటి నాగన్న, గ్రామ పెద్దల సమక్షంలో సూర్యబాబు తండ్రి చంద్రరావు, అతని బంధువులకు గురువారం అందజేసినట్లు ఆర్గనైజేషన్ సభ్యులు నాగాబత్తుల జాను, ముడిదుడ్డి రాము, జీవన్, బూసి రాంబాబు, వరప్రసాద్, ప్రసాద్, సిద్దూ, రాజేష్, ఈశ్వర్, రమేష్ తదితరులు తెలిపారు.

## హింసపై మహిళల పోరు యాత్ర



**అమలాపురం, ఆగస్టు 3, (ప్రభాతవార్త):** ఐద్వా ఆధ్వర్యంలో జూలై 28 నుండి ఆగస్టు 8 వరకూ జరుగుచున్న రాష్ట్ర యాత్రను జయప్రదం చేయాలని ఆగస్టు 8 న జింఖానా గ్రౌండ్స్ జరిగే మహాసభను విజయవంతం చేయాలని ఐద్వా రాష్ట్ర అధక్షురాలు బి.ప్రభావతి అన్నారు. గురువారం రాష్ట్ర యాత్ర డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో నిర్వహించారు. తొలుత అమలాపురం స్థానిక వడ్డీగూడెంలో సాంఘిక సంక్షేమ శాఖ మహిళా వసతిగృహంలో ఐద్వా సభ్యులు విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం అమలాపురం శ్రీ చైతన్య కళాశాలలో విద్యార్థులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షురాలు ప్రభావతి మాట్లాడుతూ దేశంలోనూ రాష్ట్రంలోనూ చిన్నారులు, మహిళలపై హింస రోజురోజుకి విపరీతంగా పెరుగుతుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల పట్ల నిర్లక్ష్య ధోరణితో ఉన్నాయని అన్నారు. ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి సత్యవతి మాట్లాడుతూ ప్రభుత్వాలు హింసను అరికట్టే వరకూ మనం పోరు చేయాలని మహిళా మల్లయోధులు ఢిల్లీలో చేసిన ఆందోళన తడిఆరలేదు మరల మణిపూర్ కుకీ ఆడపడుచుల నగ్న ప్రదర్శన దేశాన్నే కుదిపేస్తున్నదని ఢిల్లీలో శ్రద్ధావాకర్, బొంబాయిలో సరస్వతీ వైద్యనిపై, చెఱుకుపల్లిలో అమరనాధునిపై అతిక్రూరంగా జరిగిన హత్యలు దేశానికి, సమాజానికి అప్రతిష్ఠ, దేశంలో ఏదో ఒక మూల ప్రతి నిమిషానికి ఒక అఘాయిత్యం జరుగుతుందనీ అన్నారు. మరో ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి పూర్ణ, ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి రమణి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వానికి మహిళల పట్ల చులకనభావం ఉందని స్త్రీలను రెండవ స్థాయి వ్యక్తులుగా, లైంగిక వస్తువులుగా మనువాద బి.జె.పి. మూకలను రెచ్చగొడుతున్నదని అన్నారు. ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యులు నాగ వరలక్ష్మి తదితర ఐద్వా నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని పలు డిమాండ్లు అమలు చేయాలని, మహిళలకు రక్షణ కల్పించాలని కోరారు.

## నియోజకవర్గంలో జగనన్న సురక్ష కార్యక్రమం విజయవంతం : ఎమ్మెల్యే పర్వత

### - జగనన్న సురక్ష శిబిరాల్లో ఉచితంగా సర్టిఫికెట్లు, సేవల అందజేత

**శంఖవరం, ఆగస్టు 3, (ప్రభాతవార్త):** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమం నియోజకవర్గంలో విజయవంతమైనదని ఎమ్మెల్యే పర్వత తెలిపారు. శంఖవరంలో గల స్వగృహంలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమంపై ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జూన్ 23వ తేదీన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారని.. ఇది జులై 31 వరకు కొనసాగినట్లు తెలిపారు. నూటికి నూరు శాతం సంతృప్తి స్థాయిలో పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందించడంతో పాటు ప్రజలకు అవసరం మేరకు 11 రకాల సర్టిఫికెట్లను ఉచితంగా అందించేందుకు ఈ కార్యక్రమాన్ని అమలు చేసినట్లు వివరించారు. గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది ప్రతి ఇంటికీ వెళ్లి.. సేవలు అవసరమైన వారిని గుర్తించారని.. టోకెన్ల జారీ అనంతరం సర్వీస్ రిక్వెస్టులను సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ చేయించినట్లు తెలిపారు. ప్రజల సమస్య పరిష్కారానికి, వివిధ రకాల సర్టిఫికెట్లను అందించేందుకు అవసరమైన డాక్యుమెంట్లు తీసుకొని దగ్గర ఉండి మరి దరఖాస్తులను నింపినట్లు వివరించారు. జులై 1వ తేదీ నుంచి



మండల స్థాయి అధికారులైన తహసీల్దారు, ఈవోపీఆర్డీ ఒక ఒక టీమ్‌గా.. ఎంపీడీవో, డిప్యూటీ తహసిల్దార్ మరో టీమ్‌గా ఏర్పడి ప్రతి సచివాలయం పరిధిలో పూర్తిగా ఒకరోజు ఉండేలా జగనన్న సురక్ష క్యాంపులు నిర్వహించి.. సర్టిఫికెట్లను, సేవలు అందించినట్లు తెలిపారు. ప్రత్తిపాడు నియోజకవర్గంలో (24,060), అర్జీలు పరిష్కరణ అయిందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ పర్వత రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

## తాడిపూడి నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే



**గోపాలపురం, ఆగస్టు 3, (ప్రభాతవార్త):** రైతులకు అన్ని విధాలా సహాయం అందిస్తూ రైతు బాంధవుడిగా సీఎం జగన్ వున్నారని ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు. గోపాలపురం శివారులోని తాడిపూడి ఎత్తిపోతల పథకం లిఫ్ట్-2ను గురువారం స్విచ్ ఆన్ చేసి సాగునీటిని ఎమ్మెల్యే విడుదల చేసారు. రైతు బాగుంటేనే దేశం బాగుంటుందన్న ఆలోచనతో రైతులను అన్ని విధాలా సీఎం ఆదుకుంటున్నారన్నారు. రైతు భరోసా ద్వారా ఏడాదికి రూ.13వేల 5 వందల ఆర్థిక సహాయం అందిస్తున్నారని, వ్యవసాయ రంగానికి నాణ్యమైన విద్యుత్ ను అందిస్తూ, పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తున్నారన్నారు. విపత్తుల సమయంలో రైతును ఆదుకునేందుకు స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేశారన్నారు. తాడిపూడి లిఫ్ట్-2 ద్వారా 27 వేల ఎకరాలకు సాగునీరు అందించాల్సి ఉండగా.. కొన్ని సాంకేతిక కారణాల వలన ప్రస్తుతం 12 వేల ఎకరాలకు సాగునీరు విడుదల చేస్తున్నట్లు చెప్పారు. వర్షాలు పడతాయన్నా వాతావరణ శాఖ సూచనతో నీరు విడదల చేయడం రెండుమూడు రోజులు ఆలస్యం అయిందే కాని, ప్రతి ఎకరాకు నీటి ఎద్దడి సమస్య రాకుండా సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే తలారి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ, జడ్పిటీసీ లలిత, ఇరిగేషన్ డీఈఈ శ్రీనివాస్, సొసైటీ చైర్మన్ కూసం మోహన్, శ్రీనివాస రెడ్డి, దాసరి కుటుంబరావు, ఏస్కె వలి, కప్పల వరలక్ష్మి, ఎఈ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

**BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, HYDERABAD (SOUTH), AT: ERRAGADDA**
**ABR.CF.NO : 425 OF 2022**

BETWEEN:-
**M/S. MARGADARSI CHIT FUND PRIVATE LIMITED,** AMEERPET BRANCH, Represented by its Foreman/ Branch Manager. **...DISPUTANT**

And

**MRS: BARANGI SATHI SUMATHI & OTHERS. ...OPPONENTS**

**02. Mr. Kadali Kasi Visweswara Rao** S/o Kadali Raju, DOB: 25/06/1964, W/As: Tahsildar, Emp. Code: 0325666, O/o Mandal Revenue Office, Karapa Mandal, East Godavari District, Andhra Pradesh-533005. R/o D.No.10-151, Swamy Ayyappa Nagar, Near Little Buds School, Indrapalem Kakinada, East Godavari A.P-533005. Mob.No: 9550533777.

**03. Mr Nakka Ramesh** S/o Nakka Satyam, DOB: 31/08/1972, W/As: M P H S (Male), Emp.Code: 0307316, Deputation To, Covid Cell, Collecturate, Kakinada, East Godavari District, A.P-533001. R/o D.No:24-8-151/A, Venkateswara Colony, Kakinada, East Godavari District, A.P-533001, Mob.No:9849323600.

04. Mr Kandelli Veera Babu S/o Kandelli Surya Narayana, DOB: 22/04/1971, W/As: Statistical Officer, Emp.Code: 0306906, Dist Medical & Health Office, Visakhapatnam, A.P-533005. R/o D.No: 3-109, SC Peta, Divili Peddapuram (Mdl), East Godavari District, A.P-533437. Mob.No:8639146098.

05. Mr Golakoti Narasimha Murthy S/o Golakoti Satya Narayana, DOB: 15/04/1981, W/As: Shroff / Cashier, Emp. Code: 0359848, Dist Medical & Health Office, Kakinada, East Godavari District, A.P- 533001. R/O H.No:16-25-3, Sambamurthy Nagar, Kakinada East Godavari District, A.P-533001. Mob. No: 7013511088.

06. Mr Yarlagadda Raja Chowdary S/o Yarlagadda Chalamayya, DOB: 26/02/1980, Occ:Property Holder, H.N0.52-11-71/3, Ghati Center,. Kakinada, East Godavari District, A.P-533429. Mob.No:9059779999

Please take notice that the above Dispute is filed against you of **Rs.14,10,670=00** (Rupees fourteen lakhs ten thousand six hundred and seventy only) and the same is Posted to **29-08-2023** for your appearance before the office of Deputy Registrar of Chit/Arbitrator, Hyderabad (South) at Erragadda, at 03.00 P.M. If you fail to attend this office of Deputy Registrar of Chits / Arbitrator on that day the matter will be heard and decided exparte.

//BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR//

**Sd/- R. CHAKRADAR**
**ADVOCATE**
H.NO.6-1-295/1 PADMARAO NAGAR, SECUNDERABAD.

బిఆర్ఎస్ అంటే భారత రైతు సమితి

# మళ్లీ రుజువైంది

## కెసిఆర్ సంకల్ప బలానికి ఇది నిలువెత్తు నిదర్శనం

### ట్విట్టర్‌లో మంత్రి కె.తారకరామారావు

**హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ అంటే భారత రైతు సమితి అని మరోసారి రుజువైందని పురపాలక, ఐటి శాఖల మంత్రి కె.తారకరామారావు అన్నారు. రాష్ట్రంలో రైతు రుణమాఫీ ప్రక్రియను వెంటనే పూర్తిచేయాలని సిఎం కెసిఆర్ ఇచ్చిన నేపథ్యంలో హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ట్వీట్ చేశారు. జై కిసాన్ అనేది మాకు కేవలం నినాదం కాదని, మా ప్రభుత్వ విధానమని మరోసారి తేలిపోయిందన్నారు. కేంద్ర అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్ర ప్రభుత్వం ఆదాయం తగ్గినా, కేంద్రంలోని బిజెపి సర్కారు అడుగుడుగునా ఆర్థిక ఇబ్బందులు సృష్టించినా, రైతు రుణమాఫీని సంపూర్ణయంగా చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ సంకల్ప బలానికి ఇది నిలువెత్తు నిదర్శనం అన్నారు. రైతు సంక్షేమంలో తొమ్మిదేళ్ల తెలంగాణ ప్రస్తానం దేశ చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయం అన్నారు. రైతుకు రక్షణ కవచంగా అమలు చేసిన ప్రతి పథకం, వ్యవసాయ రంగం చరిత్రపై చెరగని సంతకం అన్నారు. దేశవ్యాప్తంగా వ్యవసాయం అంటే సంక్షోభం కాదని, ఒక్క తెలంగాణలోనే వ్యవసాయం అంటే సంతోషం అంటూ మంత్రి ట్వీట్ చేశారు.



## అసెంబ్లీ ముట్టడించిన యూత్ కాంగ్రెస్

### నిరుద్యోగభృతి ఇవ్వని సిఎంకు వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్తాం

### యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనారెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి వెంటనే చెల్లించడగో పాటు ఉద్యోగాల భర్తీ చేయకపోతే వచ్చే ఎన్నికలలో సిఎం కెసిఆర్ బుద్ధి చెప్తామని యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనారెడ్డి అన్నారు. బుధవారం అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో యూత్ కాంగ్రెస్ నేతలు అసెంబ్లీ ముట్టడించేందుకు ప్రయత్నించారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనారెడ్డి ఆధ్వర్యంలో నేతలు అసెంబ్లీ ముట్టడించేందుకు ప్రయత్నించారు. ఈక్రమంలో పోలీ సులకు, యూత్ కాంగ్రెస్ నేతల మధ్య వాగ్వాదం జరిగింది. ఈ క్రమంలో పోలీసులు యూత్‌కాంగ్రెస్ నేతలను అదుపులోకి తీసుకునే క్రమం లో చాలామంది నేతలు కిందపడిపోయారు. ఈన క్రమంలో శివ సేనారెడ్డితో నగర అధ్యక్షులు మోతె రోహిత్‌లను పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనారెడ్డి మాట్లాడుతూ నిరు ద్యోగ భృతి వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో హామిలు ఇచ్చి మరిచిపోయారని, మళ్లీ ఎన్నికలు వచ్చాయన్నారు. ఇప్పటికైనా బకాయి సొమ్ముతోపాటు నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇస్తాం

### డెక్కన్ జర్నలిస్టు హౌసింగ్ సొసైటీకి మంత్రి కెటిఆర్ హామీ

**హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త:** జర్నలిస్టులకు ఇంటిస్థలాలు ఇస్తామని ఐటీ, పరిశ్రమలు, మున్సిపల్ శాఖ మంత్రి కె.తారకరామారావు హామీ ఇచ్చారు. ఈ అంశం ముఖ్యమంత్రి పరిశీలనలో ఉందన్నారు. అసెంబ్లీలో గురువారం మంత్రి కెటిఆర్‌ను డెక్కన్ జర్నలిస్టు హౌసింగ్ సొసైటీ (డిజెహెచ్ ఎస్) అధ్యక్షుడు బొల్లోజు రవి, ఉపాధ్యక్షుడు మరిపాల శ్రీనివాస్, డైరెక్టర్లు డేగా కుమార్, ప్రతాప్‌రెడ్డి, దండా రామకృష్ణ, సలహాదారులు విక్రంరెడ్డి, సభ్యులు వేములపల్లి రాజు, పోలంపల్లి ఆంజనేయులు కలిశారు. ఈ సందర్భంగా వారు తమకు ఇంటి స్థలాలు కేటాయించాలని కెటిఆర్‌కు వినతిపత్రం అందజేశారు. మంత్రి కెటిఆర్ డిజెహెచ్ఎస్ గురించి అడిగి తెలు సుకున్నారు. రాష్ట్రంలో ఏర్పడిన తొలి జర్నలిస్టు హౌసింగ్ సొసైటీ డిజె హెచ్ఎస్ అని ప్రతినిధులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. కాగా జర్నలిస్టుల ఇంటి స్థలాల విషయంపై సిఎం కెసిఆర్‌తో మాట్లాడుతానని కెటిఆర్ పేర్కొన్నారు.

## దొరకు ఎన్నికల ముందే హామీలు యాదికొస్తాయి

### వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త :** దేశంలో ముఖ్యమంత్రులు ప్రమాణ స్వీకారం తరువాత హామీలు నెరవేరిస్తే దొరకు మాత్ర ఎన్నికల ముందే హామీలు యాదికొస్తాయని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ఈమేరకు ట్వీట్ చేశారు. నాలుగేండ్లు గడీల్లో కుంభకర్ణుడిలా మొద్దునిద్రపోయిన ముఖ్యమంత్రి, ఓట్ల కోసం అటక మీద దాచిన మేనిఫెస్టో తిరగేస్తున్నారన్నారు. ఇప్పుడు మళ్లీ రైతులను ఓట్లు అడిగే ముఖం లేక రుణమాఫీ చేస్తానని నక్క వినయం ప్రదర్శిస్తున్నారన్నారు. అమలు చేసేందుకు చిల్లిగవ్వలేని పరిస్థితి ఉందన్నారు. బిఆర్ఎస్ బందిపోట్లకు నాలుగున్నరేళ్లుగా తెలంగాణ సొమ్మంతా దోచుకోవడం, దాచుకోవడానికి సరిపోయిందన్నారు. ఇక మేనిఫెస్టోలో హామీలు నెరవేర్చడానికి డబ్బులు ఎక్కడి నుంచి వస్తాయన్నారు. అందుకే రుణామాఫీకి డబ్బులు లేక నవంబరులో చేయాల్సిన మద్యం టెండర్లను మూన్నెళ్ల ముందే ముంగటేసు కున్నారన్నారు. జనాలకు మద్యం తాగిస్తాడటం, వచ్చిన సొమ్ముతో రుణమాఫీ చేస్తాడట అంటూ ప్రశ్నించారు. మద్యం తాగించి, మహిళల మంగళసూత్రాలు తెంపి, జనాలకు మద్యానికి బానిస చేసి ఓట్లు దండు కుంటున్నాడన్నారు. నిధుల కొరత లేదని ఇన్నాళ్లు గప్పాలు కొట్టిన దొరకు రుణమాఫీ చేయడానికి కరోనా అడ్డుతగిలిందంట అన్నారు. అరచేతిలో డబుల్ బెడ్‌రూం ఇండ్లు, నిరుద్యోగ భృతి, ముస్లింలకు రిజర్వేషన్లు, చట్ట సభల్లో బిసిలకు 33శాతం రిజర్వేషన్లు, మహిలలకు 33శాతం రిజర్వేషన్లు, దళిత బంధు, మైనారీస్ట బంధు, బిసి బందు, ఎన్నికల ముందే రెండు దఫాల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు.

# అనాథలకు అండగా కెసిఆర్ సర్కార్

## పలు సిఫార్సులపై చర్చించిన మంత్రివర్గ ఉపసంఘం

**హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త:** తెలంగాణలోని అనాథలకు కేసీఆర్ సర్కార్ అండగా ఉండాలని నిర్ణయించింది. అనాథ పిల్లల సంరక్షణ బాధ్యను ప్రభుత్వం తీసుకోవాలని నిర్ణయించింది. వారికి 21 ఏళ్లు వచ్చేంత వరకూ ప్రభుత్వమే బాధ్యత తీసుకోనుంది. అనాథల సంరక్షణపై ప్రస్తుతం ఉన్న వేర్వేరు ఉత్తర్వులను ఒకే విధానం కిందకు తీసుకువచ్చేందుకు, వారి సంక్షేమానికి అవసరమైన నిర్ణయాలు తీసుకునేందుకు మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటైంది. ఈ మేరకు దీనికి సంబంధించి కల్వకుంట్ల తారకరామారావు, సత్యవతిరాథోడ్, ఇంద్రకరణ్‌రెడ్డి, టి శ్రీనివాసయాదవ్, జగదీశ్‌రెడ్డి, ఎ దయాకర్‌రావు, శ్రీనివాస్‌గౌడ్, సబితాఇంద్రారెడ్డి నేతృత్వంలోని మంత్రివర్గ ఉపసంఘం గురువారం హైదరాబాద్‌లో భేటీ అయింది. సంఘం ప్రభుత్వానికి పలు సిఫార్సులు చేసింది. అనాథ పిల్లల చదువుకు పూర్తి సహకారం అందించడంతో పాటు, వారిని వివాహం చేసుకుని కుటుంబ పరంగా స్థిరపడేందుకు అవసమైన సహాయం అందించాలని సూచించింది. అలాగే అనాథ బాలలకు బిసి ఏ కేటగిరి కింద ధృవీకరణ పత్రాల జారీని మరింత సులభతరం చేయడం, గురుకులాల్లో మూడు శాతం రిజర్వేషన్లు కచ్చితంగా అమలు చేయడం, ఆనంద నిలయాలు, బాల సదనాలను ఒకే పరిపాలన కిందకు తీసుకువచ్చి వాటిని బలోపేతం చేయడం, విక్టోరియా మెమోరియల్ హోంలో 10వ తరగతి వరకూ చదువుకునే అవకాశాలు కల్పించడం, ఈ విద్యాలయాలను కేజీ టు పీజీ విద్యా కేంద్రంగా అప్‌గ్రేడ్ చేయడం, ఇందుకు అవసరమైన మౌలిక సదుపాయలు కల్పించడం వంటి పలు సిఫార్సులు చేసింది. దీనిపై ఇటీవల సీఎం కేసీఆర్ అధ్యక్షతన మంత్రివర్గ సమావేశంలో చర్చించారు, ఈ నివేదికలో మరిన్ని అంశాలను చేర్చాలని సీఎం సూచించారు. అలగే ప్రతీ జిల్లాలో ప్రత్యేకంగా అనాథ నిలయాలు ఏర్పాటు చేయడం వంటి కొన్ని సూచనలు రావడం వీటిపై మంత్రివర్గ ఉప సంఘం చర్చించింది. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి దివ్య తదితరులు పాల్గొన్నారు.

# అవయవదానంతో మరొకరికి పునర్జన్మ ఇవ్వొచ్చు

- ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు
- అవయవదాతల కుటుంబీకులకు ఘనసత్కారం చేసిన మంత్రులు హరీశ్‌రావు, శ్రీనివాసయాదవ్, మహమూద్‌అలీ

**హైదరాబాద్ (రవీంద్రభారతి), ఆగస్టు 3, ప్రభాతవార్త :** బ్రెయిన్‌డెత్ వ్యక్తి మరణించాక వ్యర్థంగా ప్రకృతిలో కలిసిపోయేదానికంటే అవయవదానంతో మరణించినా మరొకరికి పునర్జన్మ ప్రసాదించి కాపాడి మరోరూపంలో జీవించవచ్చునని ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖల మంత్రి హరీశ్‌రావు అన్నారు. సమాజంలో మారుతున్న ఆహార అలవాట్లు, జీవనశైలితో చాలా ఇబ్బందులు వస్తున్నాయని, ప్రజలు అనునిత్యం వ్యాయామం, యోగా, ప్రాణామాయం లాంటివి చేయడం ద్వారా తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని, ముఖ్యంగా బిపి, షుగర్ వచ్చినవాళ్లు క్రమంతప్పకుండా ప్రతిరోజూ డాక్టర్లు సూచించిన మందులనువాడి ఆరోగ్యాన్ని కాపాడుకోగలిగితే అవయవాల వైఫల్యం నుండి అధిగమించవచ్చని, మద్య, ధూమపానం వల్ల కూడా లివర్ దెబ్బతిని ప్రమాదకర క్యాన్సర్ వ్యాధికికు దారితీస్తోందని, నిర్లక్ష్యం చేస్తే కిడ్నీలు, లివర్ వైఫల్యాలపై ప్రభావం కనబడుతుందని, ప్రజలంతా తమచేతిలోనే ఉన్న ఆరోగ్యరక్షణ చర్యలు పాటిస్తే తీవ్రమైన జబ్బుల నుండి దూరంగా ఉండే అవకాశముంటుందని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ జీవన్‌దాన్ ఆధ్వర్యంలో 13వ జాతీయ అవయవదాన దినోత్సవం శుక్రవారం ఉదయం రవీంద్రభారతి ప్రధాన మందిరంలో వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖల మంత్రి తన్నీరు హరీష్‌రావు గౌరవ అతిథులు మహ్మద్ మహ్మూద్‌అలీ, తలసాని శ్రీనివాసయాదవ్, ఎమ్మెల్యే దానం నాగేందర్, ఎమ్మెల్సీలు సురభి వాణిదేవి, ఎం.ఎస్. ప్రభాకర్‌రావు, ఎగ్రోల్ల శ్రీనివాస్, ఆత్మీయ అతిథులు డా. ఎన్.బీరప్ప, డా. కె.రమేష్‌రెడ్డి, డా. బి.నాగేందర్, డా. ఎం.రాజారావు తదితరులతో కలిసి అవయవదానం చేసిన కుటుంబాలను ఘనంగా సత్కరించి జ్ఞాపిక, ప్రశంసాపత్రాలను అందజేసి ప్రసంగించారు.

మనిషి పుట్టుక, చావు మనచేతిలో ఉండదని, కాని మూఢనమ్మకాలతో అవయవదానం చేయకూడదన్న ఆలోచనలు చేస్తున్నారని, ఒక బ్రెయిన్‌డెడ్ అయిన వ్యక్తి నుండి సేకరించే గుండె, కాలేయం, ఊపిరితిత్తులు, మూత్రపిండాలు, పాంక్రియాస్, చర్మం, కార్నియా, ఎముక కణజాలం, గుండె కవాటాలు, రక్తనాళాలను అవసరమైన 8మంది రోగులకు ప్రాణదానంచేసి పునర్జన్మ ప్రసాదించే అవకాశముందని, ఆ మనిషి మరణించాక కూడా ఈలోకంలో జన్మించడానికి, చనిపోయినా మనం దానం చేసిన అవయవాలు మరొకరిలో పనిచేస్తూనే ఉంటూ మరొకరూపంలో జీవించే అవకాశముందంటే కూడా కేవలం అవయవదానం వల్లనేనని, అవయవదానమనేది ఎంతో దుఖ సమయంలో తీసుకునే చాలా గొప్ప నిర్ణయమని, తెలంగాణ రాష్ట్రంలో అవయవదానం చేసిన వందలాదిమందిని ఈరోజు సత్కారం పొందుతున్న వందలాదిమందిని చూసి ప్రతీఒక్కరూ స్ఫూర్తినిపొంది ప్రతిఒక్కరూ అవయవదానంతో ముందుకురావాలని, దేశంలో తెలంగాణ రాష్ట్రం అవయవదానం, అవయవమార్పిడి ప్రక్రియను ఆన్‌లైన్‌లో పోర్టల్‌ను ప్రారంభించి పారదర్శకంగా నిర్వహిస్తూ మొదటిస్థానంలో ఉండి మార్గదర్శకంగా ఉన్నా ఇంకా ముందుకుపోదామని మనవిచేస్తూ అవయవదానంలో భాగస్వాములు కావాలని మంత్రి తన్నీరు హరీష్‌రావు పిలుపు నిచ్చారు. అనంతరం వైద్యశాఖాధికారులు ఆయా గణాంకాలను విశదీకరించారు.




అవయవదాన కుటుంబీకులను సన్మానిస్తున్న మంత్రులు హరీశ్‌రావు, మహమూద్‌అలీ, శ్రీనివాసయాదవ్, వైద్యశాఖాధికారులు

# విద్యుత్ బకాయిల స్టే పొడింపుపై కోర్టులో పిటిషన్‌కు తెలంగాణ నిర్ణయం

## ఆంధ్రప్రదేశ్ తమకే చెల్లించాలంటున్న డిస్కంలు

**హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌కు విద్యుత్ బకాయిల చెల్లింపు విషయమై స్టే ముగియడంతో దాని పొడిగింపు కోసం తెలంగాణ ప్రభుత్వం అన్వేషణ చేస్తున్నట్లు తెలియవచ్చింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యుత్ బకాయిల రికవరీపై స్టే విధింపునకు సంబంధించి మధ్యంతర ఉత్తర్వులను పొడిగించే విషయమై న్యాయ శాఖతో తెలంగాణ సర్కార్ సంప్రదింపులు జరుపుతోంది. విద్యుత్ బకాయిలకు సంబంధించి కోర్టులో కేసు అనేక సందర్భాల్లో జాబితా చేయబడింది. కానీ విచారణకు రాలేదు. ఈ నేపథ్యంలో స్టే పొగించాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం. ఆంధ్రప్రదేశ్‌కు విద్యుత్ బకాయిల నిమిత్తం 6 వేల కోట్ల రూపాయల వరకూ తెలంగాణ చెల్లించాల్సి ఉందని, దీనిని కేంద్ర పన్నుల వాటా కింద రాష్ట్రానికి విడుదల చేసే నిధుల్లో కోత పెట్టి వాటిని జమ చేసే విషయమై రిజర్వ్ బ్యాంక్, న్యాయ, ఆర్థిక శాఖలతో చర్చిస్తున్నట్లు విద్యుత్ బకాయిల విషయమై మంగళవారం రాజ్యసభలో కేంద్ర విద్యుత్ మంత్రి ఆర్కే సింగ్ స్పష్టం చేశారు. అంతేకాకుండా విద్యుత్ బాకాయిలు చెల్లింపు విషయమై తెలంగాణ ప్రభుత్వం కోర్టు నుండి స్టే తెచ్చుకోగా, దాని గడువు కూడా ముగిసిందని కేంద్ర మంత్రి చేసిన వ్యాఖ్యల నేపథ్యంతో తెలంగాణ ప్రభుత్వం స్టే పొడింపు విషయమై జరుగుతున్న పరిణామాలకు ప్రాధాన్యత సంతరించుకుంది. కాగా రాష్ట్ర పునర్విభజన చట్టం 2014 ప్రకారం తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలు ఆంధ్రప్రదేశ్‌కు చెల్లించాల్సి ఉందనేదానిపై వివాదం నడుస్తోంది. ఆంధ్రప్రదేశ్ విద్యుత్ పంపిణీ సంస్థలు 2014 జూన్ 2 నుండి 2017 జూన్ 10వ తేదీ రకూ విద్యుత్ సరఫరా చేయగా, దీనికి సంబంధించి 3,441.78 కోట్ల రూపాయలు చెల్లించాల్సి ఉందని, అది 2022 జూలై 31 నాటికి ఆలస్య రుసుం కింద మరో 3,315 కోట్ల రూపాయలు మొత్తంగా 6 వేల కోట్ల రూపాయలకు పైగా చెల్లించాలని కేంద్రం ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదేశించింది. దీనిపై తెలంగాణ ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణకు 12,900 కోట్ల రూపాయలు మేర బకాయిలు రావాల్సి ఉందని వాదిస్తోంది. విద్యుత్‌తో పాటు, బకాయిలు, పిపిఎలలోనూ తెలంగాణకు నష్టమే చేసిందని అంటోంది. విద్యుత్ బకాయిలు 6 వేల కోట్ల రూపాలు పోను ఇంకా తమకు 5 వేల కోట్ల రూపాయలకు పైగా ఆంధ్రప్రదేశ్ నుండి తమకు రావాల్సి ఉందని తెలంగాణ ప్రభుత్వం అంటోంది. విద్యుత్ బకాయిలపై లెక్కలు క్లియర్ చేసుకుందామని ఆంధ్రప్రదేశ్‌కు లేఖలు రాసినా స్పందించడం లేదని చెబుతోంది.

# రేషన్ డీలర్ల సంక్షేమానికి ప్రభుత్వ కృషి

## మానవతా దృక్పథంతో రూ.900లకు పెంచిన కమీషన్

## సిఎం దృష్టికి సమస్యలను తీసుకెళ్తా: మంత్రి గంగుల కమలాకర్



గురువారం సచివాలయంలో మంత్రి గంగుల కమలాకర్‌తో భేటీ అయిన రాష్ట్ర డీలర్ల సంఘాల జెఎసి ప్రతినిధులు

**హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రతి ఒక్కరి సంక్షేమం కోసం సిఎం కెసిఆర్ ప్రభుత్వ నిర్విరామంగా పనిచేస్తుందని, రేషన్ డీలర్ల సంక్షేమంలో సైతం తీవ్ర కృషి చేస్తున్నామని పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. గురువారం సచివాలయంలో చీఫ్ విప్ ధాస్యం వినయ్‌భాస్కర్, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, రేషన్ డీలర్ల గౌరవ అధ్యక్షులు దేవేందర్‌రెడ్డితో కలిసి రాష్ట్ర డీలర్ల సంఘాల జెఎసి ప్రతినిధులు భేటి అయ్యారు. 2014కు ముందు కేవలం క్వింటాలుకు రూ.200 మాత్రమే ఉన్న కమిషన్‌ను ముఖ్యమంత్రి కెసిఆర్ మానవతాదృక్పథంతో రూ.900లకు పెంచడంతో పాటు అనేక సంక్షేమ చర్యలు తీసుకున్నారన్నారు. ఈ సందర్భంగా డీలర్ల సంఘం ప్రతినిధులు మంత్రి దృష్టికి పలు సమస్యలను తీసుకుని వచ్చారు. రేషన్ పోర్టబులిటీ ఇతరత్రా కారణాలతో గ్రామీణ ప్రాంతాల్లోని రేషన్ డీలర్లు గణనీయంగా ఆదాయం కోల్పోయారని, వారికి గౌరవ ప్రదమైన కమిషన్ వచ్చేలా చేయాలన్నారు. దీంతో గ్రామీణ, మున్సిపల్, కార్పోరేషన్ పరిధుల్లో రేషన్ డీలర్లకు సమన్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటానని మంత్రి గంగుల కమలాకర్ పేర్కొన్నారు. రేషన్ డీలర్ల సమస్యలపై కులకషంగా చర్చించి వారి అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వెళ్తానని ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ వారికి హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు కమిషనర్‌న అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

నిరుద్యోగ బ్రాహ్మణ యువతీయువకులకు

## ఉపాధికల్పనా నైపుణ్య శిక్షణ

### తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు

**హైదరాబాద్ (నాంపల్లి), ఆగస్టు 3, ప్రభాతవార్త :** జిహెచ్ఎంసి పరిధిలో నివాసముంటున్న పేద బ్రాహ్మణ కుటుంబ నేపథ్యం కలిగి కనీసం పదవ తరగతి పాసైన 18 నుండి 24 సంవత్సరాల వయస్సు కలిగిన నిరుద్యోగులైన బ్రాహ్మణ యువతి యువకులకు తెలంగాణ అకాడమీ ఆఫ్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) సంస్థలో (ఉపాధి కల్పనా నైపుణ్య) శిక్షణిచ్చి, వారిని జిహెచ్ఎంసి పరిధిలోనున్న పేరొందిన రిటైల్ సంస్థలో ఉపాధి కల్పించుటకు తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు ఒక కార్యక్రమ ప్రణాళిక రూపొందించినట్లు పరిషత్తు కార్యనిర్వహణాధికారి యు.రఘురాం మీడియాకు తెలిపారు. దీనిని సంబంధించి జిహెచ్ఎంసి పరిధిలో నివాసం ఉంటున్న బ్రాహ్మణ యువతియువకులు తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు వెబ్‌సైట్ హెచ్‌టిటిపి://బ్రాహ్మిణ్‌పరిషత్.తెలంగాణ.జీఓవి.ఇన్ ను సందర్శించి అందులో పొందుపరిచిన దరఖాస్తును పూర్తిచేసి, పదవ తరగతి పాస్ సర్టిఫికెట్‌ను జతపరుస్తూ ఈ నెల 18వ తేదీ శుక్రవారం లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గడువు తేదీలోగా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి పై అర్హతలు కలిగివున్న వారిని మౌకిక ఇంటర్వ్యూకు పిలవడం జరుగుతుందని, మౌకిక ఇంటర్వ్యూలు ఆగస్టు 23వ తేదీ బుధవారం నుండి బొగ్గులకుంటలో ఉన్న రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయశాఖ కమిషనర్ కార్యాలయం ధార్మికభవన్‌లో 3వ అంతస్తులో ఉన్న బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు కార్యాలయంలో జరుపబడతాయన్నారు. అర్హులుగా ఎంపికైన బ్రాహ్మణ యువతీయువకులకు టాస్క్ నందు మూడురోజుల ఉచిత మౌకిక శిక్షణ ఇచ్చి ఈ నెల 28 సోమవారం నుండి రిటైల్ సంస్థలో ఉపాధి కల్పించబడుతుందని తెలిపారు. ఉద్యోగంలో అంతర్భాగంగా వారికి మూడువారాలపాటు ప్రాక్టికల్ శిక్షణ ఇవ్వబడుతుందని చెప్పారు.

## రైతులకు అసలు, వడ్డీ రుణమాఫీ చేయాలి

### టిపిసిసి అధికార ప్రతినిధి భవానీరెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రైతులకు అసలు, వడ్డీతో కలిసి మొత్తం రుణమాఫీ చేయాలని టిపిసిసి అధికార ప్రతినిధి భవానిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వం గురువారం నుంచి రైతులకు రుణమాఫీ చేస్తున్నామని ఆర్భాటంగా ప్రకటన చేశారన్నారు. కానీ టిఆర్ఎస్ ప్రభుత్వం 2018 మేనిఫెస్టోలో రైతులకు ఒక లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని ప్రకటించిందన్నారు. ప్రభుత్వం ఇప్పుడు ప్రతి లెక్క తీసి 2018లో లక్ష రూపాయలు ఉన్న రైతులందరికి ఎంత మొత్తం ఉన్నా వడ్డీతో కలిసి రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.



కేంద్రమంత్రి రేణుకాసింగ్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ తదితరులు

## వాల్మీకి, బోయలను ఎస్టీలో చేర్చండి

### కేంద్రమంత్రి రేణుకాసింగ్‌కు డికె అరుణ వినతి

**హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త:** వాల్మీకి, బోయలను ఎస్టీలలో చేర్చాలని కోరుతూ కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ సహాయమంత్రి రేణుకాసింగ్‌కు బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ, పాలమూరు పార్లమెంటు కన్వీనర్ పవన్‌కుమార్‌తో కలిసి వినతి పత్రం అందించారు. గురువారం ఢిల్లీలోని కార్యాలయంలో రాష్ట్ర వాల్మీకి ఐక్య కార్యచరణ కమిటీ నాయకులు సైత్ణం కేంద్ర మంత్రిని కలిసిన వారిలో ఉన్నారు. వాల్మీకి నాయకులు తమ సమస్యలను కేంద్రమంత్రికి వివరించారు. సానుకూలంగా సమస్యలు విన్న కేంద్ర మంత్రి వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. మంత్రి స్పందించిన తీరుపై వాల్మీకి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మంత్రిని కలిసిన వారిలో నాయకులు రామాంజనేయులు, రాములు, బాల మనమ్మ, కృష్ణవేని, దేవదాసు, రాములు, నాగరాజు, నల్లారెడ్డిలు ఉన్నారు.

# జిల్లా పరిషత్‌లలో కారుణ్య నియామకాలు వెంటనే చేపట్టాలి

**హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని వివిధ జిల్లా పరిషత్‌లలో కారుణ్య నియామకాలు వెంటనే చేపట్టాలని పలువురు అభ్యర్థులు డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన సమావేశానికి వందకుపైగా అభ్యర్థులు హాజరై తమకు ప్రభుత్వం న్యాయం చేయాలని ప్లకార్డుల ప్రదర్శించారు. ఈసందర్భంగా అభ్యర్థులు సబిత, రాహుల్‌రెడ్డి, సుశీల్,నాగమణి తదతరులు మాట్లాడుతూ జిల్లాపరిషత్‌లలో కారుణ్య నియామకాలు గత ఏనిమిదేళ్లుగా భర్తీ చేయడం చేయకపోవడం వల్ల కుటుంబ పెద్దలను కోల్పోయిన తమకు కుటుంబపోషణ, ఆర్థిక సమస్యలు, పిల్లల చదువులకు డబ్బులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు

. సిపిఎస్ అభ్యర్థులకు కనీసం పెన్షన్ కూడా లేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయన్నారు. దీంతో నియామకాలు చేపట్టాలని పలుమార్లు జిల్లా పరిషత్ అధికారుల దృష్టికి కూడా తీసుకెళ్లామని అయినా ఎటువంటి ఫలితం లేదన్నారు. ఇటీవల కాలంలో ప్రభుత్వం పెండింగ్‌లో ఉననన కారుణ్య నియామకాల కొరకు గతనెల 20న జీవో 79 ద్వారా సూపర్ న్యూమర్‌క్రింద 1266 పోస్టులను మంజూరు చేశారని దీంతో తాము కలెక్టర్ కార్యాలయాలకు వెళ్లగా ఇవి మీకు వర్తించవని..జిల్లాపరిషత్ లోకల్ బాడీస్ పరిధిలోకి వస్తాయని తెలిపారన్నారు.అలాగే అయితే విఆర్‌వో,విఆర్‌ఏలను జిల్లా పరిషత్‌లోని ఖాళీల్లో సర్దుబాటు చేయడం వల్ల తమకు తీవ్ర అన్యాయం జరుగు తుందన్నారు. కావున సిఎం కెసిఆర్ స్పం దించి జిల్లా పరిషత్‌లో ఉన్న పోస్టులను తమకు ఇచ్చి న్యాయం విజ్ఞప్తి చేశారు.



# లక్ష్మీ పోలవరంలో మహాశక్తి ప్రచార యాత్ర

## - అమ్మ ఒడి పేరుతో తల్లులను మోసగిస్తున్న సిఎం జగన్ : మాజీ ఎమ్మెల్యే బండారు



**రావులపాలెం, ఆగస్టు 3, (ప్రభాతవార్త):** అమ్మ ఒడి పేరుతో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తల్లులను మోసం చేసారని, అమ్మఒడి పథకంలో జగన్ చెప్పేవన్నీ పచ్చి అబద్దాలే అని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కొత్తపేట నియోజకవర్గ ఇన్చార్జి బండారు సత్యానందరావు ఆరోపించారు. టీడీపీ ప్రకటించిన భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా గురువారం రావులపాలెం మండలం లక్ష్మీ పోలవరంలో ఆయన ఆధ్వర్యంలో మహాశక్తి మహిళా చైతన్య రథయాత్ర కార్యక్రమం నిర్వహించారు. మహిళలతో కలసి సత్యానందరావు ఇంటింటికీ వెళ్లి మహాశక్తి పథకాలను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేసారు. ఈసందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ అమ్మ ఒడి పథకంలో భాగంగా ఇంట్లో ఎంత మంది విద్యార్థులు ఉంటే అంతమందికీ రూ.15 వేలు చొప్పున ఇస్తానని ఎన్నికలకు ముందు చెప్పిన జగన్ నెగ్గిన తరువాత మాట మార్చి మడం తిప్పారని ధ్వజమెత్తారు. ఇంట్లో ఇద్దరు బిడ్డలు ఉంటే ఒక్కరికే లబ్ధి ఇవ్వడం మోసం కాదా అని ప్రశ్నించారు. అంతేకాకుండా 300 యూనిట్ల కరెంట్ వాడారని, 75 శాతం హాజరు లేదని, జీవనోపాధిగా ట్యాక్సీ ఉంటే కారు ఉందని, ఇలా సవాలక్ష కొర్రీలతో కోతలు పెట్టి ప్రజలను మోసం చేసింది నిజమా కాదా అన్నారు. పాఠశాలల నిర్వహణ పేరు చెప్పి అమ్మ ఒడి పథకంలో రూ.2 వేలు కోత పెట్టిన ఘనత జగన్ కే దక్కుతుందన్నారు. విద్యారంగంపై జగన్ మాటలు కోటలు దాటుతున్నాయి కానీ విద్యా ప్రమాణాలు మాత్రం గడప దాటడం లేదని, అమ్మఒడి అంటూ నాన్న బుడ్డీతో చేసే దోపిడీకి సమాధానం చెప్పగలరా అని ఎద్దేవా చేసారు. విద్యతోనే బతుకు మారుతుందని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత మహాశక్తి పథకంలో భాగంగా తల్లికి వందనం పేరుతో ఇంట్లో చదువుకునే పిల్లలందరికీ ఏడాదికి రూ.15 వేలు చొప్పున ఇస్తామని, ఈ ప్రభుత్వం ఆపేసిన ఫీజు రీయింబర్స్మెంట్ ఇచ్చి విద్యార్థుల ఉన్నత చదువుకు ఏ ఆటంకం లేకుండా చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మహిళా విభాగం నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సర్పంచ్‌ల హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వం



**గోపాలపురం, ఆగస్టు 3, (ప్రభాతవార్త):** గ్రామాల అభివృద్ధికి నిరంతరం పాటు పడుతున్న సర్పంచ్ హక్కులను కలరాస్తున్న రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఈ నెల 10న రాజమండ్రి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద బీజేపీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ధర్నా నిర్వహించనున్నట్లు జిల్లా బీజేపీ అధ్యక్షులు బొమ్ముల దత్తు తెలిపారు. రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు పురందేశ్వరి ఆధ్వర్యంలో ఈ ధర్నా జరుగుతుందన్నారు. అందులో భాగంగానే గోపాలపురం విచ్చేసిన ఆయన కార్యకర్తలతో మాట్లాడారు. దత్తు మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఎన్నో నిధులు కేటాయిస్తుందని వాటిని దారిని మళ్ళించి వేరే పనులకు ఉపయోగించుకుంటు గ్రామాల అభివృద్ధిని కుంటు పరుస్తున్నారన్నారు. సర్పంచ్‌లు, బీజేపీ నాయకులు ఈ ధర్నాను విజయవంతం చెయ్యాలని కోరారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు గెల్లా శ్రీనుబాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నాయకులు పిక్కి నాగేంద్ర, రామచంద్రరావు, సెట్టిపల్లి నాగరాజు, కాట్రగడ్డ రవీంద్ర, అడపా సుబ్రహ్మణ్యం, వేముల నరేంద్ర, కెవివి రత్నాజీ, ఇల్లూరి పెంటలరాజు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల అభ్యున్నతకై ఎఫ్‌పిఓ సంస్థ



**యానం, ఆగస్టు 3, (ప్రభాతవార్త):** యానాం నియోజకవర్గంలో యానాంలోని రైతులను ఆత్మనిర్భర్ (స్వావలంబన) గా మార్చడంతోపాటు ఆర్థిక సంక్షోభం నుంచి వారికి ఉపశమనం కలిగించడమే పీఎం కిసాన్ ఎఫ్‌పీఓ పథకం లక్ష్యమని ఎన్జీవో ప్రమోటర్ బాలాజీ అన్నారు. ఈ సందర్భంగా గురువారం స్థానిక మార్కెట్ కమిటీ యార్డ్‌లో ఎఫ్ పి ఓ పథకంపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పథకం ప్రయోజనాన్ని పొందడానికి, రైతులు కలిసి ఒక సంస్థ లేదా కంపెనీని ఏర్పాటు చేసుకోవాలని అందులో కనీసం 15 మంది రైతులు ఉండాలని అన్నారు. ఎఫ్ పి ఓ అనేది రైతుల కోసం పనిచేసే ఉత్పత్తిదారుల ఒక రకమైన సమగ్ర సంస్థ అని అధికారులు పేర్కొన్నారు. సంస్థ భవిష్యత్ కార్యాచరణ, ప్రణాళికలను అధికారులు రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఈలప్రోలు విష్ణువర్ధన్ రావు, మాజేటి సత్య భాస్కర్, కొండమూరి భాస్కరరావు, కోన వి బి పెహెచ్ సత్యనారాయణ, మల్లాడి శ్రీనివాస్, మెల్లం చిన్న, తిరుగుకోటి నాగేశ్వరరావు, కవల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



**అమలాపురం, ఆగస్టు 3, (ప్రభాతవార్త):** దాదాపు 50 సంవత్సరాల క్రితం తన వద్ద విద్య నేర్చుకున్న పూర్వ విద్యార్థుల అపూర్వ అభిమానంతో గెజిటెడ్ విశ్రాంత ప్రధానోపాధ్యాయులు చీర్ల సాంబశివరావుకి గురు సత్కారం ఆనందోత్సాహాలతో జరిగింది. అమలాపురంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా 1989 లో పదవీవిరమణ చేసిన చీర్ల సాంబశివరావు స్థానికంగా నివసిస్తున్నారు. మోరి జెడ్పీ హైస్కూల్‌లో 1968-69 ఎస్ఎస్ఎల్సీ విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు చీర్ల సాంబశివరావు ఇంటికి వచ్చి సమావేశం నిర్వహించి ఆనాటి సంగతులు, గురువుగా వారు నేర్పిన విద్యాబుద్ధులు ముచ్చటించుకొని గురువు పట్ల వున్న అభిమానం ప్రదర్శించారు. ఆనాటి విద్యార్థుల వలే మరలా నేడు వారి ముందు కూర్చొని వారు నేటి సమాజంకు సంబంధించిన అంశాలు చెబుతుంటే ముగ్ధులై వినడం నిజంగా అపురూపంగా వుందని ఈ సందర్భంగా చీర్ల అన్నారు. పూర్వ విద్యార్థులు ఒక్కొక్కరు తమ గురువు వల్ల ఏ విధంగా జీవితంలో విజయపథాలనందుకొన్నది వివరించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ కోనసీమ జిల్లా అమలాపురం ప్రధాన కార్యదర్శి కెవివి నాయుడు పాల్గొని ఉపాధ్యాయులుగా ప్రధానోపాధ్యాయులుగా చీర్ల సాంబశివరావు విద్యాభివృద్ధికి చేసిన కృషిని కొనియాడారు. అనంతరం 70 వసంతాలు పైబడిన పూర్వ విద్యార్థులు తమ గురువుని ఘనంగా సత్కరించుకోవడం,వారి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి యెనుముల సుబ్బారావు, జాన సుబ్రహ్మణ్యేశ్వరరావు, చెల్లుబోయిన రామచంద్రరావు సారథ్యం వహించారు.

# మంత్రి అంబటి రాంబాబుకు బ్రో సినిమా మీద ఉన్న ఆసక్తి పోలవరం మీద లేదు



**పి.గన్నవరం, ఆగస్టు 3, (ప్రభాతవార్త):** రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి లాంటి ఉన్నతమైన పదవిలో ఉన్న అంబటి రాంబాబుకు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ నటించిన బ్రో సినిమా మీద ఉన్న ఆసక్తి పోలవరం ప్రాజెక్టు మీద గాని, రాష్ట్ర ప్రయోజనాల మీద గాని లేదని జనసేన పార్టీ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు కందుల దుర్గేష్ ఆరోపించారు. ఈ మేరకు పి.గన్నవరం మండలంలోని బెల్లంపూడి గ్రామంలో నిర్వహించిన మండల జనసేన పార్టీ శ్రేణుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టుకు నిధులు ఇవ్వాలని ఏరోజైనా మంత్రి అంబటి రాంబాబు కేంద్ర మంత్రి షెకావత్‌ను కలిసారా అని ప్రశ్నించారు. ఢిల్లీ వెళ్లిన అంబటి రాంబాబుకు పోలవరం ప్రాజెక్టు విషయంలో లేని ఆసక్తి బ్రో సినిమా మీద ఎందుకని అన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రాష్ట్రంలోని సమస్యల గురించి మాట్లాడుతుంటే వైకాపా మంత్రులు గాని, ఎమ్మెల్యేలు గాని చెప్పే సమాధానం పవన్ కళ్యాణ్ మూడు పెళ్లిళ్ల లేనని అన్నారు. పవన్ కళ్యాణ్ నిరుద్యోగుల గురించి జాబ్ కేలండర్ అడిగిన, ఉద్యోగాలు ఎందుకు ఇవ్వటం లేదని అడిగిన, కౌలు రైతులకు ఎందుకు న్యాయం చేయడం లేదని అడిగిన వైకాపా మంత్రులు ఎమ్మెల్యేలు వ్యక్తిగత దూషణలకు పాల్పడుతున్నారన్నారు. ఒక సంస్కారం కలిగిన వ్యక్తిగా పవన్ కళ్యాణ్ ఏ రోజు వైకాపా నాయకులపై వ్యక్తిగత దూషణలకు పాల్పడలేదన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో వైకాపా ప్రభుత్వం అంత దౌర్భాగ్యమైన ప్రభుత్వం మరోటి లేదన్నారు. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి రాష్ట్రంలో దౌర్జన్యం పెరిగిందన్నారు. వచ్చే ఎన్నికలలో వైకాపా మరల అధికారంలోకి వస్తే సామాన్య ప్రజలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని విడిచి వెళ్లిపోయే దుస్థితి పడుతుందన్నారు. అదేవిధంగా జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ కార్యకర్తల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రూ.500 ప్రీమియం చెల్లించడం ద్వారా సభ్యత్వ నమోదు చేపట్టి బీమా సదుపాయాన్ని అందిస్తున్నారన్నారు. దీనివలన జనసేన పార్టీ కార్యకర్తలకు దురదృష్టవశాత్తు ఏదైనా ప్రమాదం జరిగితే బీమా వర్తింప చేస్తున్నారన్నారు. బీమా సదుపాయం అనే అంశాన్ని ఏ రాజకీయ పార్టీ జనసేన పార్టీ అంతా సక్రమంగా నిర్వహించడం లేదన్నారు. అనంతరం ఆయన బెల్లంపూడి గ్రామంలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వాన్ని నమోదు చేయించుకున్న కార్యకర్తలకు పార్టీ అధిష్టానం మంజూరు చేసిన కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు శిరిగినీడి వెంకటేశ్వరరావు, జిల్లా సంయుక్త కార్యదర్శి మద్దా చంటిబాబు, గ్రామ ఎంపీటీసీ సభ్యురాలు ఎర్రప్రగడ స్వర్ణలత, సర్పంచులు యల్లమెల్లి కృష్ణవేణి, పసలపూడి రామకృష్ణ, జనసేన పార్టీ మండలాల అధ్యక్షులు జేఎస్సార్, దొమ్మేటి సాయి కృష్ణ, మామిడికుదురు మండల సర్పంచుల సమాఖ్య అధ్యక్షుడు అడబాల తాతకాపు, జనసేన నాయకులు పోలిశెట్టి రాజేష్, తుండూరి బుజ్జి, ఆదిమూలం వెంకన్న, అన్నాబత్తుల అనుబాబు, తాటికాయల శ్రీను, తాటికాయల వెంకటేష్, ఏడిద సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళకు మహాశక్తి పథకంపై టిడిపి ప్రచారం



**అల్లవరం, ఆగస్టు 3, (ప్రభాతవార్త):** అల్లవరం గ్రామంలో అల్లవరం మండల అధ్యక్షులు దెందుకూరి సత్యనారాయణ రాజు ఆధ్వర్యంలో పార్లమెంట్ మహిళ అధ్యక్షురాలు పెచ్చెట్టి విజయలక్ష్మి అధ్యక్షతన అమలాపురం అసెంబ్లీ ఇన్చార్జి మాజీ శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు ముఖ్యఅతిథిగా అల్లవరం గ్రామ కమిటీ అధ్యక్షులు మామిడిశెట్టి శ్రీరామ్ ఆతిథ్యంలో మహాశక్తి కార్యక్రమంలో ఇంటింటికీ తిరుగుతూ చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మేనిఫెస్టో కరపత్రాలు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో విజయలక్ష్మి మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన మహాశక్తి పథకం మహిళలను అభివృద్ధి వైపు నడిపిస్తుందని, రాష్ట్రంలోని మహిళలందరూ నారా చంద్రబాబునాయుడు తమ మద్దతు తెలియజేయాలని ఇంటింటికి తిరుగుతూ మహిళలకు మహాశక్తి పథకం గురించి వివరించారు. అలాగే రాష్ట్రంలో ఉన్న మహిళలందరూ తెలుగుదేశం పార్టీని బలపరచాలని, తెలుగుదేశం పార్టీతోనే మహిళలు అభివృద్ధి, తెలుగుదేశం పార్టీ గతంలో మహిళలకు పథకాలు పెట్టిందని, వాటన్నిటికంటే గొప్పగా మహిళలు అభివృద్ధి చెందే విధంగా మహాశక్తి పథకాన్ని చంద్రబాబు నాయుడు ప్రకటించారని, మహిళలందరూ తమకాళ్లపై తాము నిలబడాలని ఎవరి దగ్గర చేయి చాచకూడదనేది చంద్రబాబు నాయుడు ధ్యేయమని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు మాజీ శాసనసభ్యురాలు చిల్లా జగదీశ్వరి, నియోజవర్గ అధ్యక్షురాలు, గల్లా మీనా కుమారి, గెద్దాడ సత్యవాణి, బోడ సీత, అనురాజేశ్వరి, గుమ్మడి నాగమణి, మోకా పార్వతి, మాకిరెడ్డి పూర్ణిమ, యన్నదల లక్ష్మి, పేరూరు లక్ష్మి, పోతుల నాగలక్ష్మి, అప్పారి సుశీల, మామిడిశెట్టి గంగాదేవి, జల్లి ప్రసన్న, మండల ఉపాధ్యక్షులు మండా రాంబాబు అల్లవరం గ్రామ సెక్రెటరీ రాసూరి అయిబాబు చిల్లాపురుషోత్తమరావు, పోతుల సుభాష్ చంద్రబోస్, పోతుల నరసింహారావు, అడపా కృష్ణ, పోతుల నాగరాజు, గెద్దాడ శ్రీనివాసరావు, కొల్లు విష్ణుమూర్తి, కొప్పిశెట్టి రామకృష్ణారావు, నార్ని కుమారస్వామి, యాసకాను సాంబశివరావు, వేగిరాజు శ్రీనివాసరాజు, నడింపల్లి చంటిరాజు, పోతుల అప్పారావు, నర్సన శ్రీనివాసరావు, కుదుపూడి నాగేశ్వరరావు, యల్లమెల్లి సత్తిబాబు, నడింపల్లి నాగరాజు, మట్టపర్తి సత్యనారాయణ, పెమ్మాని వెంకట రామారావు, నిచ్చెన కోళ్ల వెంకట్రావు పెచ్చెట్టి గనిరాజు, కడలి వెంకటరమణ, దొమ్మేటి సత్యనారాయణ, అయినవిల్లి ఏడుకొండలు, తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీలో ఉన్న ప్రతి కార్యకర్తకు గుర్తింపు : జ్యోతుల



**జగ్గంపేట, ఆగస్టు 3, (ప్రభాతవార్త):** వైఎస్ఆర్సీపీలో ఉన్న ప్రతి కార్యకర్తకు ప్రత్యేక గుర్తింపు ఉంటుందని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు గురువారం స్థానిక వైసీపీ కార్యాలయంలో టీమ్ జగనన్న సోషల్ మీడియాలో ప్రథమ స్థానం పొందిన ఐదుగురు సభ్యులకు చంటిబాబు చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా చంటిబాబు మాట్లాడుతూ జగ్గంపేట నియోజకవర్గంలో టీం జగనన్న సోషల్ మీడియాలో టాప్ 5 లో ఉన్న సభ్యులను ప్రశంసించారు. రాష్ట్రంలో జరిగే సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని చంటిబాబు సూచించారు. సర్టిఫికెట్ తీసుకున్న అభ్యర్థులలో మేడిశెట్టి సత్యనారాయణ, పాపికొండ రమణ, పందూరి చినబాబు, కాపురపు రాజేష్, ఒమ్మి నాగేంద్ర ప్రసాద్‌లు ఉన్నారు.

## విఘ్నేశ్వర స్వామి వారి ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్, పాలకవర్గ సభ్యులు వీరే

## అధికారికంగా ప్రకటించడమే తరువాయి



**అయినవిల్లి, ఆగస్ట్ 3 ( ప్రభాత వార్త ):** ప్రసిద్ధి చెందిన అయినవిల్లి విఘ్నేశ్వర స్వామి వారి ఆలయ ట్రస్ట్ బోర్డ్ పదవీకాలం జూలై నెలలో ముగిసిపోవడంతో నూతన ట్రస్ట్ బోర్డు నియామకానికి ఏర్పాట్లు చకచకా జరిగిపోతున్నాయి. ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్‌గా పి గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు అనుచరుడు అయినవిల్లి గ్రామానికి చెందిన గుత్తుల నాగబాబును ఖరారు చేశారు. నాగబాబు తండ్రి గుత్తుల నీలయ్య అప్పటి అమలాపురం ఎమ్మెల్యే దివంగత నేత కుడుపూడి చిట్టబ్బాయికు అత్యంత సన్నిహితుడు. 2004లో నీలయ్యను ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్‌గా నియమించారు. నీలయ్య అన్ని వర్గాల పట్ల, పార్టీలకు అతీతంగా అందరిని కలుపుకుని పోయే మనస్తత్వం ఉండడంతో తన పదవీకాలం ముగిసినా తన పదవీకాలం ముగిసిన 2014 వరకు ఆలయ ఆపద్ధర్మ చైర్మన్‌గా కొనసాగడం విశేషం. తండ్రికి తగ్గ తనయుడిగా నాగబాబు పార్టీ, పార్టీ పెద్దలు పట్ల అంకితభావంతో గుర్తింపు తెచ్చుకున్నాడు. ఆ గుర్తింపే నేడు నాగబాబు ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్‌గా దాదాపు ఖరారైంది. కాగా ట్రస్ట్ బోర్డు సభ్యులుగా మండలం నుంచి 50 మంది వరకు పోటీ పడ్డారు. వీరులో గడిచిన సార్వత్రిక ఎన్నికల్లో పరాజయం పాలైన వారిని పార్టీ గుర్తించింది. ఈ మేరకు వీరవల్లిపాలెం గ్రామానికి చెందిన దామిశెట్టి బుజ్జి, చింతనలంకకు చెందిన కర్రి బాలసుబ్రహ్మణ్యం, తొత్తరమూడికి చెందిన కంపసత్తి దుర్గ, అయినవిల్లికి చెందిన దిగుమర్తి మంగతాయారు, కొండకుదురు లంకకు చెందిన సీలం సత్యనారాయణ, మడుపల్లికి చెందిన పులగుర్తి మంగాదేవి, అయినవిల్లి లంకకు చెందిన కగోడి హేమలత, మాగం గ్రామానికి చెందిన వేటుకూరి చందు రాజు పేర్లు దాదాపు ఖరారు అయ్యాయి. అయితే ట్రస్ట్ బోర్డు నియామకానికి సంబంధించి అధికారికంగా ప్రకటించాల్సి ఉంది.

# పోషకాహార లోపాన్ని నిర్మూలించేందుకు ప్రభుత్వం చర్యలు



**పి.గన్నవరం, ఆగస్టు 3, (ప్రభాతవార్త):** పిల్లలలో, గర్భిణీ స్త్రీలలో, బాలింతలలో పోషకాహార లోపాన్ని నిర్మూలించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని, వీటిలో భాగంగా వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ కార్యక్రమం కింద ప్రభుత్వం టేక్ హోమ్ రేషన్ కార్యక్రమాన్ని చేపట్టిందని పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు అన్నారు. ఈ మేరకు ఆయన పి. గన్నవరం ఐసిడిఎస్ సిడిపిఓ కార్యాలయం వద్ద నిర్వహించిన టేక్ హోమ్ రేషన్ కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు ప్రభుత్వం మంజూరు చేసిన పోషకాహార కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అంబటి భూలక్ష్మి, మండల తహసిల్దార్ రవీంద్రనాథ్ ఠాగూర్, ఎంపిడిఓ భారతి, ఐసిడిఎస్ సిడిపిఓ వై. విజయశ్రీ, పి.గన్నవరం గ్రామ సర్పంచ్ బొందాడ నాగమణి, ఎంపీటీసీ పులపర్తి చిన వెంకటలక్ష్మి, వైకాపా మండల అధ్యక్షుడు నక్క వెంకటేశ్వరరావు, అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

# వరద బాధితులకు నిత్యావసర వస్తువుల పంపిణీ



**రావులపాలెం, ఆగస్టు 3, (ప్రభాతవార్త):** ఊబలంక గ్రామ శివారు తోకలంకకు చెందిన గోదావరి వరద బాధితులకు ప్రభుత్వం తరపున గురువారం నిత్యావసర వస్తువులు పంపిణీ చేసారు. జెడ్పీటీసీ కుడుపూడి శ్రీనివాసరావు, ఉపసర్పంచ్ కొవ్వూరి వెంకట కనక దుర్గారెడ్డి, తహశీల్దార్ బి.మృత్యుంజయరావు, ఎంపీడీవో జి.రాజేంద్రప్రసాద్ చేతుల మీదుగా ఒక్కో కుటుంబానికి 25 కేజీల బియ్యం, కందిపప్పు, వంట నూనె, కూరగాయలు తదితర నిత్యావసర వస్తువులు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలోఎంపీటీసీ కంతేటి శివ శ్రీను, వార్డు సభ్యుడు గుత్తుల వెంకన్న, వైసీపీ నాయకులు కర్రి వీరెడ్డి, మల్లిడి రామిరెడ్డి, కొక్కిరిగడ్డ నరసింహమూర్తి, పంచాయతీ కార్యదర్శి బి.వి.ప్రసాద్ బాబు, రెవెన్యు సిబ్బంది జి.సంతోషివాణి, సి.హెచ్.రవికుమార్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

Print and Published Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajahmahendravaram - 533 103, Phone : 2469407, 2469408, RNI No. 64863/96, Editor: Damerla Sai Baba, Responsible for election of News-under the PRB Act. Regd.No. H/SD/337/90-11 Air Surcharge : Delhi : 40Ps



ఆలోచిస్తున్నప్పుడే ఒక రోజు కొంతమంది మా ఇంటికి వచ్చారు. పాత, చినిగి పోయిన బట్టలను ఉపయోగించి ప్యాచ్‌వర్క్‌తో కుట్టిన కుషన్లు, బెడ్‌షీట్లు చూపించారు. వారికి ఒక కుట్టు మెషిన్ ఇప్పించమని కోరారు. అప్పుడే ఒక ఆలోచన తట్టింది. దీన్నే వ్యాపారంగా మలచి వారికి ఒక దారి చూపించాలని. అనుకున్నదే తడవుగా మూడు మెషిన్లను అద్దెకు తీసుకున్నాను. ఢిల్లీలో నా స్నేహితుల దగ్గర నుంచి వస్త్రాలు, దారాలు రప్పించాను. మూడు నెలల

# గిరిజన మహిళల జీవనోపాధికి..

కుంబయాని మధ్యప్రదేశ్‌లోని నీమ్‌ఖేడ్ గ్రామ ప్రజలు దేవాలయంలా భావిస్తారు. మహిళలకు ఆర్థిక కష్టాలు, లైంగిక వేధింపుల నుంచి రక్షించిన సామాజిక భవనమిది. దీన్ని ప్రారంభించింది నివేదితా బెనర్జీ. వేల మంది గిరిజన మహిళల జీవనోపాధికి కారణమయిన నివేదిత మనోగతమిది.

మాది దేవాస్ జిల్లా. ఢిల్లీ జెఎన్‌టియూలో



చదువుకున్నా. విద్యార్థినిగా ఉన్నప్పుడే మహిళలకు జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నించేదాన్ని. చదువు పూర్తై బయటికి వచ్చాకా. 20 మంది స్నేహితులం కలిసి సామాజ్ ప్రగతి సహాయోగ్‌ను (ఎస్‌పిఎస్) స్థాపించాం. 'నర్మదా బచావో' ఉద్యమం జరుగుతున్న రోజులవి. నీటి నిల్వలు, నదుల సంరక్షణ వంటి వాటిపై ఊరూరా తిరిగి ప్రచారం చేసే వాళ్లం. ఆ క్రమంలోనే నీమ్‌ఖేడ్‌ను సందర్శించాం. అక్కడ మహిళల దుస్థితి చూసి నిద్ర పట్టలేదు. ఇంటికి వెళ్లినా అదే ఆలోచన. వాళ్లకు పనులు లేవు. కూలికి వెళ్తే యజమానులు అసభ్యంగా ప్రవర్తించేవారు. అన్నిటిని ఓర్చుకుని రోజంతా కష్టపడితే రూ.14 కూలీ. వ్యసనాలకు బానిసలై మద్యం కోసం ఆడవారిని అంగట్లో అమ్మడానికి సిద్ధమైన మగ వారిని చూశా.

**ఉపాధి చూపించాలని..**

మహిళలకు ఆ దుస్థితి నుంచి బయట పడేయాలనుకున్నా. ఏం చేయాలి. నేనేం చేయగలను? ఇలా శిక్షణ ఇచ్చాం. నలుగురు కాస్తా 20 మందిగా మారారు.

**రాళ్లతో కొట్టారు...** పేదరికం, ఆకలి బాధలు ఉన్నా ఆడవారు బయటికి వచ్చి పనిచేయడానికి చాలా మంది ఒప్పుకోలేదు. వాళ్లని మేం తప్పు దోవ పట్టిస్తున్నామటూ మాపై దాడులకు దిగారు. రాళ్లతో కొట్టారు. వారందరికీ అర్థమయ్యేట్లు చెప్పేవాళ్లం. వీరు చేస్తున్న పనిపట్ల అవగాహన కల్పించాం. మూడు నెలల శ్రమ తర్వాత ప్యాచ్‌వర్క్‌తో అమెరికాకూ ఎగుమతులు ప్రారంభించాం. కుంబయాలో పనిచేసిన మహిళలకు రోజుకు రూ.100 వేతనం వచ్చేది. వీళ్లనే ఉదాహరణగా చూపిస్తూ అవగాహన కార్యక్రమాలు చేశాం. ఇప్పుడు 100 గ్రామాల ప్రజలు ఈ సంస్థలో పనిచేస్తున్నారు. సంవత్సరంలో 300 రోజులు ఇక్కడ పనిని కల్పిస్తున్నాం. ఎంత పని చేస్తే అంత ఆదాయం. ప్యాచ్‌వర్క్‌తో డ్రెస్‌లూ డిజైన్ చేస్తున్నాం. వస్త్రాల వ్యర్థాలు లేకుండా ప్రతిదీ ఇక్కడ వినియోగిస్తాం. వాటితోనూ దుస్తులు కుట్టడం మా సంస్థ ప్రత్యేకత. ❑

# పాలిచ్చే తల్లులకు తగు జాగ్రత్తలు అవసరం

పసి పిల్లలకు తల్లిపాలే ప్రాణాధారం అన్న విషయం తెలిసిందే. అందుకే అప్పుడే పుట్టిన పిల్లల దగ్గర్నుంచి వారికి సంవత్సరం లేదా సంవత్సరంన్నర వయసొచ్చేదాకా తల్లులు పాలిస్తూనే ఉంటారు. ఇది కేవలం బిడ్డకే కాదు.. తల్లి ఆరోగ్యానికీ ఎంతో మంచిది. అయితే ఈ సమయంలో తల్లి చేసే కొన్ని పనులు బిడ్డ ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయి. ఉదాహరణకు.. చిన్న చిన్న అనారోగ్యాలకే మాత్రలు మింగడం, చక్కెరలు అధికంగా ఉండే ఆహార పదార్థాలు తీసుకోవడం.. వంటి వాటివల్ల చిన్నారులకూ పలు ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది. అందుకే పాలిచ్చే తల్లులు కొన్ని అంశాల్లో తగిన జాగ్రత్తలు పాటించడం ఇటు తల్లికీ, అటు పాపాయికీ.. ఇద్దరికీ మంచిది. మరి , బ్రెస్ట్ ఫీడింగ్ మదర్స్ ఏయే విషయాల్లో జాగ్రత్త వహించాలో తెలుసుకుందాం..



**ఆ మాత్రలు వద్దు...** బిడ్డకు పాలిస్తున్నంత కాలం మరోసారి గర్భం ధరించే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయనేది చాలామంది తల్లుల భావన. అయితే ఇది వంద శాతం నిజం కాదంటున్నారు నిపుణులు. దీంతో కొంతమంది మహిళలు ఈ సమయంలో గర్భనిరోధక మాత్రల్ని ఆశ్రయిస్తుంటారు. పిల్లలకు పాలిచ్చే సమయంలో గర్భనిరోధక మాత్రలు వేసుకోవడం వల్ల ఇవి పాల ఉత్పత్తిపై ప్రతికూల ప్రభావం చూపుతాయి. తద్వారా పాల ఉత్పత్తి ఆగిపోయే అవకాశాలూ లేకపోలేదు. కాబట్టి ఈ సమయంలో గర్భం ధరించకుండా ఉండాలంటే ఇలాంటి మాత్రలు ఉపయోగించడానికి బదులుగా ఇతర పద్ధతుల్ని పాటించడం మంచిది.

**నిర్ణీత వ్యవధిలో....** పిల్లలకు ఆకలేసినప్పుడు పాలిద్దాంలే.. ఇపుడేగా వాడు పాలు తాగింది. ఇంకా రెండు మూడు గంటల దాకా పాలివ్వాల్సిన పనే లేదు. ఇలా ఒక్కొక్కరూ ఒక్కోలా అనుకుంటూ ఉంటారు. కానీ పిల్లలు పుట్టినప్పటి నుంచి వారికి ఆరు నెలల వయసొచ్చే వరకు రోజూ కనీసం పది నుంచి పన్నెండు సార్లు పాలివ్వడం మంచిదని చెబుతున్నారు నిపుణులు. తద్వారా తల్లుల్లో పాల ఉత్పత్తి బాగా జరుగుతుందని వారి అభిప్రాయం అలాగే ఇలా చేయడం వల్ల చిన్నారులకు అందాల్సిన అన్ని పోషకాలు తల్లిపాల ద్వారా వారికి అందుతాయి.



ఇక్కడ గుర్తుంచ కోవాల్సిన మరో విషయం ఏంటంటే. రాత్రుళ్లు కూడా ప్రతి రెండు గంటలకోసారి బిడ్డకు పాలు పట్టడం తప్పనిసరి. ఎందుకంటే రాత్రంతా పిల్లలకు పాలు పట్టకుండా ఉండడం వల్ల చిన్నారులు ఆకలికి తట్టుకోలేరు. అలాగే తల్లులు కూడా ఎక్కువ సమయం పాలివ్వకుండా ఉండడం వల్ల కొన్నాళ్లకు వారిలో పాల ఉత్పత్తి కూడా తగ్గిపోతుందంటున్నారు నిపుణులు. కాబట్టి పగలులాగే రాత్రుళ్లు కూడా నిర్ణీత వ్యవధిలో తల్లులు బిడ్డలకు పాలివ్వడం మర్చిపోకూడదు.

**ఇవి తింటున్నారా...** గర్భధారణకు ముందు, గర్భం ధరించిన తర్వాత.. ఇలా ప్రసవమయ్యే దాకా తల్లులు కఠినమైన ఆహార నియమాలు పాటించడం తప్పనిసరి. హమ్మయ్య.. బిడ్డ పుట్టింది. ఇక ఎలాంటి ఆహార నియమాలు పాటించాల్సిన పనిలేదు. అనుకొని చేతులు దులిపేసుకుంటే పొరపడ్డట్లే, ఎందుకంటే నిజానికి ప్రసవానంతరం అనుసరించాల్సిన ఆహార నియమాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరింత ఎక్కువగా ఉంటాయి. కాబట్టి ఈ సమయంలో మరిన్ని అంశాలు దృష్టిలో ఉంచుకోవడం తప్పనిసరి. ముఖ్యంగా చాక్లెట్లు, బిస్కట్లు, స్వీట్లు, శీతల పానీయాలు.. మొదలైన వాటిని బాగా తగ్గించాలి. ఎందుకంటే వీటిలో ఉండే కెఫీన్, చక్కెరలు తల్లుల్లో పాల ఉత్పత్తిని తగ్గిస్తాయి. అలాగే పిల్లలు తల్లిపాలు తాగడం వల్ల వారికీ దగ్గు, జలుబు , జీర్ణ సంబంధ సమస్యలు తలెత్తుతాయి. కాబట్టి పిల్లలకు పాలివ్వడం ఆపే వరకు తల్లులు ఇలాంటి ఆహార పదార్థాలకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిది.

**చిన్న చిన్న సమస్యలకు...** కొంతమంది రోగనిరోధక శక్తి తక్కువగా ఉంటుంది. అది గర్భం ధరించిన సమయంలో, ప్రసవం తర్వాత కూడా అలాగే కొనసాగుతుంది. దీంతో వాతావరణంలో కలిగే మార్పులు, ఇతర పరిణామాల వల్ల వారు త్వరగా జబ్బు పడే అవకాశాలుంటాయి. మరి, వీటి బారి నుంచి బయటపడడానికి వారే స్వయంగా ఏవో ఒక మాత్రలు వేసుకుంటూ ఉంటారు. ఇలాంటి మందుల వల్ల పాల గ్రంథులు కుచించుకుపోయి పాల ఉత్పత్తి క్రమంగా తగ్గుముఖం పడుతుంది. తద్వారా బిడ్డకు సరిపడా పాలు ఉత్పత్తి కాకపోగా.. పాపాయికి లేనిపోని ఆరోగ్య సమస్యలు కూడా ఎదురయ్యే అవకాశాలుంటాయి. కాబట్టి తల్లులు ఏ చిన్న ఆరోగ్య సమస్యతో బాధపడినా.. దానికి స్వయంగా మందులు తీసుకోవడం కాకుండా. ఓసారి సంబంధిత వైద్య నిపుణుల్ని సంప్రదించి వారు సూచించిన మందులు వేసుకోవడమే తల్లీబిడ్డలిద్దరికీ శ్రేయస్కరం.

**ఒత్తిడి అనర్థదాయకం...** బిడ్డకు జన్మనిచ్చిన తల్లుల్లో ఒత్తిడి, ఆందోలనలు సహజం. ఓవైపు బిడ్డ ఆలనాపాలనా చూసుకుంటూనే.. మరోవైపు ఇతర పనుల్ని చక్కబెట్టుకోవాలి. వీటితో పాటు సిజేరియన్ అయిన తల్లుల్లో పలు ఆరోగ్య సమస్యలు తలెత్తడం సర్వసాధారణం. వీటిన్నింటినీ తట్టుకొని ముందుకు సాగాలంటే చాలా ఓపిక అవసరం. కానీ కొందరు మహిళలు ఏకకాలంలో ఇవన్నీ నిర్వర్తించుకోవడానికి తెగ ఇబ్బంది పడిపోతూ టెన్షన్‌కి గురవుతుంటారు. కానీ ఇలా బిడ్డకు పాలిచ్చే సమయంలో ఒత్తిడికి గురవడం అంత మంచిది కాదంటున్నారు నిపుణులు. దీనివల్ల తల్లుల్లో పాల ఉత్పత్తి క్రమంగా తగ్గిపోతుందనేది వారి అభిప్రాయం. ఇలా పిల్లలకు సరైన మొత్తంలో తల్లిపాలు అందకపోవడం వల్ల వారి ఎదుగుదలకు అవసరమైన పోషకాలూ లభించకుండా పోతాయి.




కాబట్టి ఇలాంటి సమయంలో ఎలాంటి ఒత్తిళ్లు, ఆందోళనలకు గురికాకుండా నిరంతరం మనసును ప్రశాంతంగా ఉంచుకోవడానికి ప్రయత్నించాలి. ఇందుకోసం నచ్చిన పుస్తకాలు చదవడం, సంగీతం వినడం, ధ్యానం చిన్న చిన్న వ్యాయామాలు..ఇలా వయసుకు నచ్చిన పనులతో ఆనందంగా ముందుకు సాగాలి. పాలిచ్చే తల్లులు ఎలాంటి విషయాల్లో జాగ్రత్తగా వ్యవహరించాలో! మరి, మీరూ ఇవన్నీ పాటించి ఇటు మీ ఆరోగ్యాన్ని అటు మీ పాపాయి ఆరోగ్యాన్ని సంరక్షించుకుంటారు కదూ ! ❑

# పొట్ట తగ్గాలంటే ఇవి..

వ్యాయామం చేయకపోవడం, జీవనశైలిలో మార్పుల నేపథ్యంలో బరువుతో పాటు పొట్ట కూడా పెరుగుతుంది. అలాంటప్పుడు కొవ్వు పదార్థాలు తగ్గించడం మాత్రమే కాదు. .కొన్ని పదార్థాలను రోజూ తీసుకోవాలి. వాటిలోని పోషకాలు పొట్ట చుట్టూ కొవ్వు పేరుకోకుండా చూస్తాయి.





**బ ఓట్స్..** ఉదయం పూట నూనెతో చేసిన అల్పాహారాలకు బదులుగా ఓట్స్‌కి ప్రాధాన్యం ఇవ్వాలి. తద్వారా జీవక్రియల రేటు వృద్ధి అవుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. తక్షణ శక్తి అంది ఎక్కువ సమయం ఆకలి వేయదు. దీనిలోని పీచు కూడా జీర్ణవ్యవస్థకు ఎంతో మేలు చేస్తుంది. ఓట్స్ తీసుకునేటప్పుడు అందులో చక్కెరకు బదులుగా ఏవైనా తాజా పండ్ల ముక్కలు, రసాలు కలిపితే సహజ చక్కెర్లు అందుతాయి. పొట్ట వస్తుందనే భయం కూడా ఉండదు.

**గుడ్డు....** మాంసకృత్తులు అధికంగా అందించే గుడ్డు పొట్ట చుట్టూ ఉండే కొవ్వుని కరిగించడంలో కీలకపాత్ర పోసిస్తుంది. ముఖ్యంగా తెల్లసొన తీసుకోవడం వల్ల బి12, డి విటమిన్లు, ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు శరీరానికి అధికంగా అందుతాయి. ఇవి బరువు తగ్గడంలో కీలక పాత్ర పోషిస్తాయి. దీనివల్ల ఎముక సాంద్రత పెరుగుతుంది. గుండె పని తీరు కూడా మెరుగవుతుంది.



**బాదం., పండ్లు ..** మోనోశ్యాచు రేటెడ్ ఫ్యాట్స్ శరీరంలో కొవ్వును కరిగించే శక్తిని పెంచుతాయని పలు అధ్యయనాలు బెబుతున్నాయి. వీటివల్ల శరీరంలో నీరు కూడా పేరుకోకుండా ఉంటుంది. ఆ పోషకాలు అందాలంటే బాదంతో పాటు ఇతర నట్స్ పండ్లు కూడా తినాలి. ❑

# ఆన్‌లైన్‌లో ఫౌండేషన్ కొంటున్నారా ..

షాపింగ్ చేసేటప్పుడు ముఖ ఛాయకు సరిపడే ఫౌండేషన్ ను చెక్ చేసుకొని మరీ కొనుక్కో వచ్చు. ఆన్‌లైన్‌లో ఆ అవకాశం ఉండదు. అది సరిపడక పోతే శ్రమ, కొన్ని సార్లు డబ్బూ వృథా. కాబట్టి.. పొడి చర్మం ఉన్నవారికి లిక్విడ్ ఫౌండేషన్ సరైన ఎంపిక ఇది చర్మాన్ని తేమగా ఉంచుతుంది. పొడి చర్మం ఉన్నవారికి లిక్విడ్ ఫౌండేషన్ సరైన ఎంపిక. ఇదిచర్మాన్ని తేమగా ఉంచుతుంది. జిడ్డు చర్మం వారు మ్యాటిఫైయింగ్ లేదా పౌడర్ తరహాది తీసుకొంటే మేకప్‌ను ఎక్కువసేపు తాజాగా ఉంచుతుంది. కొందరికి మొటిమల సమస్య ఉంటుంది. వారికి మైల్డ్ మినరల్ బేస్ట్ ఫార్ములేషన్స్ అయితే ముఖం నునుపుగా కనిపించేలా చేస్తాయి.



పరిశీలించి.. ప్రస్తుతం పలు సౌందర్య సాధనాల సంస్థలు ఆన్‌లైన్‌లో కొనుగోలు చేస్తే వినియోగదారులకు వర్చువల్ ట్రై-ఆన్ సర్వీస్ సౌకర్యాన్ని అందిస్తున్నాయి. ప్రత్యేక సాంకేతికత ద్వారా చర్మవర్ణం తీరులను గుర్తించి తగిన షేడ్స్‌ను ఎంపికచేసి మరీ సూచిస్తున్నాయి. ఈ సౌకర్యాలనూ వినియోగించుకోవచ్చు. ముఖానికి నప్పితే సరిపోదు నాణ్యతకు కూడా పెద్దపీట వేయడం మంచిది. ఉత్పత్తులను ఎంపిక చేసుకొనేముందు వాటి రివ్యూలను పరిశీలించాలి. అలాగే రసాయనరహితమైన వాటిని ఎంచుకొంటే ముఖచర్మం ఎటువంటి చెడు ప్రభావానికీ లోను కాకుండా సంరక్షించుకో వచ్చు. ❑

## చెలిచిట్కా



నెయిల్ పాలిష్ రిమూవర్‌ను తరచూ వాడటం వల్ల గోళ్లు నునుపూ.. మరుపూ కోల్పోయి రంగుమారినట్లు కనిపిస్తున్నాయా. ఈ సారి గోళ్లకు రంగువేయకంఉడా నాలుగైదు రోజుల పాటు ఆలివ్ అయిల్‌తో గోళ్ల చుట్టూ మెల్లగా మర్దన చేసి చూడండి. ❑

# జొన్న దోసె..



**కావలసినవి :** మినపప్పు-కప్పు, జొన్నపిండి-3 కప్పులు, అటుకులు - పావుకప్పు, మెంతులు-పావుటీస్పూన్, ఉప్పు-అరటీస్పూన్, నూనె లేదా నెయ్యి - టీ స్పూన్‌లు.

**తయారీ :** మినపప్పు, మెంతులను కడిగి మంచి నీటిలో ఐదారు గంటలు సేపు నానబెట్టాలి. ఆ తర్వాత నీటిని వంపేసి మిక్సీలో వేసి, ఉప్పు, కలిపి మెత్తగా గ్రైండ్ చేయాలి. ఆ పిండిని ఒక పెద్ద పాత్ర లోకి తీసుకుని, అదే జార్‌లో జొన్నపిండి, నీరు వేసి బాగా కలపడం కోసంకొద్దిసేపు గ్రైండ్ చేయాలి. దీనిని మినపప్పు మిశ్రమంలో వేసి బాగా కలిపి గట్టిగా మూత పెట్టి రాత్రంతా ఉంచాలి. ఉదయం పిండిని గరిటెతో కలిపి చూసుకుని తగినంత నీరు, ఉప్పు కలిపి దోసెలు వేసుకోవడమే. ఈ దోసెలు వేరుశనపప్పు చట్నీ లేదా కొబ్బరి-పచ్చిశనగపప్పు చట్నీతో తింటే చాలా రుచిగా ఉంటాయి. ఇవి బరువు తగ్గాలనుకునే వారికి, డయాబెటిస్ పేషెంట్‌లకు మంచి ఆహారం. ❑

# మెటబాలిజం రేటు పెంచేద్దామిలా..

ఈ మధ్య ఆరోగ్య ప్రస్తావన వచ్చినప్పుడల్లా.. ఎక్కువగా చర్చకొచ్చే అంశం మెటబాలిజం. తీసుకునే ఆహారంలోని పోషకాలని శరీరం సమర్థంగా ఉపయోగించుకుని వాటితో మనక్కావాల్సిన శక్తిని అందించడమే మెటబాలిజం మారిన జీవనశైలితో చాలామందిలో ఇది మందగిస్తోంది. దాని ఫలితమే ఊబకాయంతో పాటు అనేక అనారోగ్య సమస్యలు. ఇది వేగమందుకోవాలంటే..



**తిండి మానొద్దు..** జీవక్రియ రేటు మందగించడానికి ఆహార వేళలు పాటించకపోవడం, పోషకాహారం తీసుకోకపోవడం వంటివీ కారణలే. ముఖ్యంగా ఉదయం అల్పాహారాన్ని దాటేయడం, డైటింగ్ పేరుతో పొట్ట మాడ్చుకోవడం వల్ల కావాల్సిన పోషకాలు అందవు. దాంతో శరీరం తన అవసరాల కోసం కండర కణజాలంలో ఉండే శక్తిని వాడుకుంటుంది. దీనివల్ల మరింత బలహీనమవుతారు. ఈ పరిస్థితి దాటి జీవక్రియా రేటు బాగుండాలంటే.. ఆకుకూరలూ, కాయగూరలూ, పండ్లూ, గుడ్లు, చేపలూ, నట్స్, చిరు, తృణ ధాన్యాలు.. ఉండే సమతులాహారాన్ని ఎంచుకోవాలి.

**నీళ్లూ తాగాలి..** శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపి జీవక్రియని వేగవంతం చేయడంలో నీటిది కీలకపాత్ర రోజూ కనీసం ఎనిమిది గ్లాసుల నీళ్లు తాగగలిగితే అవయవాలన్నీ వాటి విధుల్ని అవి సక్రమంగా నిర్వర్తిస్తాయి. నిద్రా ముఖ్యమే.. రోజుకి ఎన్ని గంటలు నిద్రపోతున్నారు. ఎంత గాఢంగా కునుకు తీస్తున్నారు వంటివీ మెటబాలిజం రేటు హెచ్చు తగ్గులపై ప్రభావం చూపేవే. అందుకే నిద్రవేళల్ని పాటించాలి. షిఫ్టుల్లో పనిచేస్తుంటే కనీసం ఎనిమిదిగంటల తప్పనిసరి నిద్ర అవసరమనే విషయం మరిచిపోవద్దు. ఫలితంగా ఒత్తిడి దరిచేరదు. శరీర వ్యవస్థా సరిగా పని చేస్తుంది.

**శ్రమ ఉంటేనే..** అవయవాలన్నీ సరిగా పనిచేయాలంటే వ్యాయామం తప్పనిసరి కానీ, మారిన జీవనశైలితో ఎక్కువ సేపు కూర్చుకోవడం చాలామందికి అలవాటుగా మారింది. దీంతో మన శరీరంలో కొవ్వు కరిగించే ఎంజైమ్‌లు తగ్గిపోతాయి. జీవక్రియల రేటు తగ్గిపోతుంది. ఈ పరిస్థితిని అధిగమించాలంటే రోజూ కనీసం నలభై ఐదు నిమిషాలు వ్యాయామానికి కేటాయించాలి. అప్పుడు ఆహారం సరిగా జీర్ణమవడమే కాదు అదనంగా కొవ్వూ చేరదు. ❑

## ఆధ్యాత్మికం

# యోగముద్రలో అమ్మవారు

ప్రసిద్ధ పుణ్యక్షేత్రాల్లో కంచి ఒకటి. కాంచీపురం, కాంజీవరం పేర్లతోనూ పిలుచుకుంటాం.



మధురైలోని మీనాక్షి అమ్మవారి ఆలయం, తిరుచిరాపల్లి సమీపంలోని తిరువనైకవిల్ అఖిలాండేశ్వరి అమ్మవారి ఆలయం. కంచి కామాక్షమ్మ దేవాలయం తమిళనాట పేరు పొందిన అమ్మవారి ఆలయాలు. అమ్మవారి అష్టాదశ శక్తి పీఠాల్లో ఒకటైన కంచిలో అమ్మవారు పద్మాసనంలో యోగముద్రలో ఉండటం ప్రత్యేకత. ఈ ఆలయం ఐదెకరాల స్థలంలో ఉంది. ఆవరణలో పెద్ద తటాకం కూడా ఉంది. ఈ ఆలయ సమీపంలో వరాహ దేవాలయం (తిరు కాల్వనూర్ దివ్యదేశ) ఉండేది. గుడి శిథిలమవటంతో మూల విగ్రహాన్ని అమ్మవారి ఆలయంలో పునఃప్రతిష్టించారు. గర్భగుడి ఎదుట గాయత్రీ మండపం, అరూపలక్ష్మి, స్వరూపలక్ష్మి విగ్రహాలున్నాయి. అమ్మవారి ఉగ్రరూపాన్ని శాంతపరచటానికి, ఆదిశంకరాచార్యులు స్థాపించిన శ్రీచక్ర యంత్రం ఉంది. కామాక్షి అమ్మవారిని పరబ్రహ్మ స్వరూపిణిగా పూజిస్తారు. చేతుల్లో చెరకుగడ, చిలుక, పాశ, అంకుశాలను ధరించి దర్శనమిస్తుంది. అమ్మవారు ఇసుకతో చేసిన శివలింగంతో మామిడిచెట్టు కింద తపస్సు చేయగా శివుడు ప్రత్యక్షమై కామాక్షి దేవతను వివాహం చేసుకున్నాడు.కంచిలో ఏటా రథోత్సవం, తెప్పోత్సవం, శంకర జయంతి, వసంత ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు. ❑

# అభివృద్ధి చేతకాని సిఎం జగన్

# కియాతో యువతకు ఉపాధి అవకాశాలు

## టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు



కియా వద్ద సెల్ఫీ తీసుకుంటున్న చంద్రబాబు

**పెనుకొండ, ఆగస్టు 03 ప్రభాతవార్త** :అభివృద్ధి చేయని వేస్టు సీయం జగన్ అని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అన్నారు. సాగునీటి ప్రాజెక్టులపై విధ్వంసం యుద్ధభేరి కార్యక్రమంలో భాగంగా గురువారం చంద్రబాబు నాయుడు పెనుకొండ నియోజకవర్గం పర్యటించారు. యర్రమంచి వద్ద ఉన్న కియా పరిశ్రమ వద్ద ఆయన సెల్ఫీ తీసుకుని చాలెంజ్ విసిరారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ...ీ వైసీపీ ప్రభుత్వం ఉమ్మడి అనంతపురం జిల్లాకు తెచ్చిన పరిశ్రమలెన్నో? పూర్తి చేసిన సాగునీటి ప్రాజెక్టులెన్నో చెప్పాంటూ? జగన్‌ను ప్రశ్నించారు. హంద్రీనీవా తీసుకువచ్చిన ఘనత ఎన్టీఆర్ చలువే, కృష్ణా జలాలను రాయలసీమకు ఇచ్చన ఏకైక పార్టీ తెలుగుదేశంపార్టీనే. ఆనాడు కియాను అనంతపురం జిల్లాకు తెచ్చా, ఒకప్పుడు హైదరాబాద్ అంటే చార్మినార్ చూపేవారు, నేడు హైటెక్ సిటీ చూపిస్తున్నారు. ఆనాడు అనంతపురం అంటే టవర్ క్లాక్ చూపేవారు, ఇప్పుడు కియా చూపిస్తున్నార్ణు అని చంద్రబాబు అన్నారు.ీ కియాను తెచ్చింది నేనే, భూమిపూజ చేసింది నేనే, మొదటి కారును విడుదల చేసింది నేనే. మొన్న లక్షకార్ల ఉత్పత్తి జరిగి కియా సిబ్బంది ఆనందంతో బాలయ్య సాంగ్ తో చిందులు వేసి ఆనందం పంచుకున్నారు. యుద్ద ప్రాతిపదికన పనులు పూర్తి చేసి గొల్లపల్లి ప్రాజెక్టు నుంచి కియా కార్ల పరిశ్రమ అవసరాలకు నీటి సరఫరా చేశాం. రికార్డు సమయంలో రూ.13వేల కోట్లు పెట్టుబడులతో పరిశ్రమ ఏర్పాటైంది. కియా కార్ల అమ్మకాలు ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వివిధ పన్నుల రూపంలో రూ.56వేల కోట్లు ఆదాయం వచ్చింది. ఇది తెలుగుదేశం పార్టీకీ ఉన్న విజన్ణ్ అని ఆయన వివరించారు.ీ ఇక్కట చాలా గ్రేట్ ఎంపీ ఉన్నాడు, అతడిని చూస్తే నాకు భయమేస్తుంది. ఎందుకంటే ఎప్పుడు బట్టలు విప్పి బయటకు వస్తాడో అని, ఇలాంటి ఉన్మాదులున్న పార్టీ వైకాపా. పనికి మాలిన సైకో జగన్‌కు ప్రజలు చమరగీతం పాడే రోజు దగ్గరలో ఉంది. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే రాయలసీమకు మరిన్ని పరిశ్రమలు తెస్తా, ప్రతి ఒక్క యువతకు ఉద్యోగం ఇస్తా అని చంద్రబాబు అన్నారు.ీ మాటతప్పను మడమ తిప్పను అని యూటర్న్ తీసుకుని అన్ని మరచిపోయిన పిచ్చి తుగ్లక్ ఈ జగన్.ఈ రోజు ఒకవైపు కియా, మరో వైపు మిమ్మల్ని చూస్తేంటే ఆనందంగా ఉంది.

# తక్కువ సమయంలో సురక్షిత ప్రయాణానికి వందే భారత్



## సామర్లకోట జంక్షన్‌లో రైలుకు ఎంపి వంగా గీత ఘన స్వాగతం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో సామర్లకోట ,ఆగష్టు 3, (ప్రభాతవార్త):** తక్కువ సమయంలో సుదీర్ఘ దూరం సురక్షితంగా ప్రయాణించే విధంగా వందే భారత్ రైలును ఏర్పాటు చేయడం జరిగిందని కాకినాడ పార్లమెంటు సభ్యురాలు వంగా గీత పేర్కొన్నారు. వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలుకు సామర్లకోటలో హాల్ట్ ఇచ్చిన నేపథ్యంలో గురువారం ఉదయం సామర్లకోటలో కాకినాడ పార్లమెంటు సభ్యురాలు వంగా గీత, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ దవులూరి దొరబాబు, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చిన రాజప్ప, ఇతర ప్రజా ప్రతినిధులు, రైల్వే అధికారులతో కలిసి వందే భారత్ రైలుకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వందే భారత్ రైలు సామర్లకోట స్టేషన్‌కి చేరుకోగానే ఎంపి వంగా గీత ఇతర ప్రజా ప్రతినిధులు కొబ్బరికాయ కొట్టి, జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపి వంగా గీత మాట్లాడారు. వందే భారత్ రైలుకు సామర్లకోట జంక్షన్‌లో స్టాఫ్ ఇవ్వడం చాలా సంతోషమన్నారు. రైలు గురించి ఇతర దేశాల్లో చాలా ప్రతిష్టాత్మకంగా చెప్పుకుంటారన్నారు. విజయవాడలో కూడా మెట్రో ట్రైన్ ఏర్పాటుకు కృషి చేయడం జరుగుతుందని ఎంపి వంగా గీత తెలిపారు. ఈ సంవత్సరం జనవరి 15న విశాఖపట్నం, సికింద్రాబాద్ మధ్య వందే భారత్ రైలు ప్రారంభమైందన్నారు. ఈ రైలుకు మన రాష్ట్రంలో సామర్లకోట, రాజమహేంద్రవరం, తెలంగాణాలో ఖమ్మం, వరంగల్ ప్రాంతాల్లో నాలుగు చోట్ల మాత్రమే స్టాఫ్ ఇవ్వడం జరిగిందన్నారు. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి మార్గదర్శకత్వంలో స్థానిక ప్రజా ప్రతినిధులు ఇతర సభ్యుల అభ్యర్థనను కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ దృష్టికి తీసుకు వెళ్లి చర్చించగా వెంటనే స్పందించి రైల్వే అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. కాకినాడ జిల్లాలో రైలు ప్రయాణం చేసే ప్రజలకు వందే భారత్ రైలు చాలా సౌకర్యంగా ఉంటుందని, ఈ సదావకాశాన్ని కాకినాడ జిల్లా వాసులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపి తెలిపారు. ఈ కార్యక్రమంలో సామర్లకోట పురపాలక సంఘ చైర్మన్ గంగిరెడ్డి అరుణ, జెడ్.ఆర్.యు.సి.సి మెంబర్ రావుల మాధవరావు, డీ.ఆర్.యుసి.సి మెంబర్ మద్దాల శ్రీను, సామర్లకోట రైల్వేస్టేషన్ మేనేజర్ ఎం.రమేష్, రెడ్‌క్రాస్ చైర్మన్ వైడీ రామారావు, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు హాజరయ్యారు.

# చంద్రబాబు పర్యటనలో గందరగోళం

## - టిడిపి నేతలతో గొడవకి దిగిన కార్యకర్తలు

**అనంతపురం, ఆగస్టు 3 ప్రభాతవార్త బ్యూరో** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు పర్యటనలో గందరగోళం చోటు చేసుకుంది. టీడీపీ నేతలు పైనే కార్యకర్తలు గొడవకు దిగడం చర్చనీయాంశం అయింది. గురువారం ఉదయం అనంతపురం శివారులోని బళ్లారి రోడ్‌లోగల వైవిఆర్ కళ్యాణ మండపంలో ఈ సంఘటన చోటు చేసుకుంది. కొందరు టిడిపి నాయకులు ముఖ్యంగా న్యాయవాదులు మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులుతో ఘర్షణకు దిగారు. ప్రాజెక్టుల పరిశీలన కోసం చంద్రబాబునాయుడు జిల్లాకు వచ్చారు. ఎంవైఆర్ ఫంక్షన్ హాల్‌లో మేధావులు, మీడియా ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. అయితే కార్యకర్తలు, నాయకులు ఈ సమావేశానికి గుంపులుగా గుంపులుగా రావడంతో గందరగోళం నెలకొంది. టీడీపీ అనంతపురం పార్లమెంట్ అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు లీగల్ సెల్ నాయకునితో దురుసుగా వ్యవహరించడంతో వివాదం చెలరేగింది. కొందరు టీడీపీ కార్యకర్తలు చెప్పుకొచ్చారు. నన్ని చావనీలే అంటున్నారంటూ సదరు వ్యక్తి గొడవకు దిగినట్లు తెలియవచ్చింది. అందులో కొందరు న్యాయ వాదులు కూడా ఉన్నారు. దీంతో మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌చౌదరి వారిని శాంతింపజేసే ప్రయత్నం చేశారు. అవతలి వర్గం వారు కూడా దూసుకుని రావడంతో గొడవ పెద్దదైంది. పార్టీలో మీరు ఒక్కరే ఉన్నారా.. మేము లేమా అంటూ నేతల్ని నిలదీశారు. సుమారు అరగంటపాటు ఈ గొడవ సాగింది. అయితే సమావేశం సజావుగా జరగ కుండా కొందరు టీడీపీ కార్యకర్తలు అనవసరంగా రభస చేశారని, పనికట్టుకుని గొడవ చేశారని మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు తన సన్నిహితుల వద్ద అభిప్రాయ పడినట్లు తెలియవచ్చింది. క్రమశిక్షణ గల పార్టీలో ఇలాంటి గొడవలేమిటని కాలువ హెచ్చరించినట్లు సమాచారం.



# 80 కిలోల గంజాయి స్వాధీనం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో ,ఆగష్టు 3, (ప్రభాతవార్త):** ఏజన్సీ ప్రాంతం నుంచి వస్తున్న గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఫారెస్ట్ అధికారులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి.. ఎం.భువనేశ్వరి దేవి భర్త రాజేష్ రంపచోడవరం మండలం పోక్స్‌పేట చెక్‌పోస్ట్ అధికారిగా, వారితో పాటు ముగ్గురు సిబ్బంది గురువారం డ్యూటీలో ఉన్నారు. అయితే ఉదయం 9గంటల సమయంలో ఒక ఆటో అతివేగంతో వచ్చింది. దీనిని గమనించిన అధికారులు ఆటో ఆపడానికి ప్రయత్నించారు. డ్రైవర్ ఆపకుండా వెళ్లిపోయాడు. దీంతో ఆటోను ఫారెస్ట్ సిబ్బంది గుర్తించారు. రామన్నపాలెం వద్దకు వచ్చే సరికి ఆటో నడుపుతున్న వ్యక్తి ఆటోను ఆపి అతడికి సహాయంగా ఆటో వెనుకనే వచ్చిన బైక్ వ్యక్తి అక్కడి నుండి పరారయ్యాడు. ఇంతలో అక్కడకు చేరుకున్న అటవీశాఖ సిబ్బంది ఆటో వెనుక ఉన్న నాలుగు మూటలను గుర్తించారు. అందులో ఒక మూట విప్పి చూడగా అందులో ప్యాకింగ్ చేసిన గంజాయి బయటపడింది.

వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఆటోతో పాటు గంజాయిని పోలీసులకు అప్పగించారు. ఈ గంజాయి విలువ సుమారు 80కిలోలు ఉన్నట్లు తెలిపారు. సదరు ఫిర్యాదుపై గోకవరం ఎస్సై శివ నాగబాబు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



# పులివెందులలో పనులు జరిగాయి కుప్పంలో ప్రచారం జరిగింది

## - రాష్ట్ర ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు

**కుప్పం, ఆగస్టు 3 ప్రభాతవార్త** సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న పులివెందులలో పనులు జరిగితే ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు నియోజకవర్గంలో ప్రచారాలు మాత్రమే గతంలో జరిగాయని రాష్ట్ర ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు వ్యాఖ్యానించారు. గురువారం కుప్పం ఆర్‌అండ్‌బి అతిథిగృహంలో ఆయన పాత్రికేయుల సమావేశంలో ప్రసంగించారు. రాష్ట్రంలో ఓ వర్గం మీడియా కావాలనే సిఎం జగన్‌పై బురదచల్లుతోందని వ్యాఖ్యానించారు.తెలంగాణా రాష్ట్రంలో వరదలు వచ్చి నలభైమంది చనిపోతే చిన్నగా చూపుతారని అదే ఎపిలో ముంపు గ్రామాల్లో నీరు వస్తే మొత్తం మునిగిపోయినట్లు చూపుతారని విమర్శలు చేశారు. సిఎం జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. పేదల పాలిటి పెన్నిధి సిఎం జగన్ అన్నారు. చంద్రబాబు హయాంలో పాలన జరగలేదని వ్యాఖ్యలు చేశారు. పులివెందుల నియోజకవర్గంలో దివంగత వైఎస్ఆర్, సిఎం జగన్‌లు ఎంతో అభివృద్ధి చేశారన్నారు. రింగ్ రోడ్లు, బిర్లా సంస్థలు, ప్రభుత్వ కళాశాలలు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్. జెఎన్‌టియు ఇలా పులివెందుల హైదరాబాద్‌తో పోటీ పడుతోందన్నారు. పులివెందులతో పోల్చితే కుప్పంలో అభివృద్ధి తక్కువేనని పేర్కొన్నారు. ఇక్కడ రోడ్లు మామూలుగా ఉన్నాయని పరిశ్రమలు తక్కువ ఉన్నాయన్నారు. చంద్రబాబు నాయుడు పులివెందులకు చేసింది ఏమీ లేదన్నారు. కుప్పంలో హంద్రీ-నీవా పనులు పూర్తి చేయలేదన్నారు. కుప్పంలో జగనన్న కాలనీల్లో ప్రజలు తమకు ప్రస్తుతం ఇళ్లు రావడం పట్ల సంతోషంగా ఉన్నారన్నారు. కుప్పంలో వందకోట్లతో వివిధ రకాల అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. కుప్పంను రెవెన్యూ డివిజన్, మున్సిపాలిటీ చేసిన ఘనత సిఎం జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. అంతకుముందు మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్‌తో కలసి కుప్పం బాలుర హైస్కూల్, పరమసముద్రం వద్ద హంద్రీ-నీవా కాలువ పనులు, జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలను ఆయన పరిశీలించారు. సమావేశంలో మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్, సలహాదారు ఆర్. శ్రీనివాసులు, ఓఎస్‌డి శ్రీనివాస్ జీవన్ పాల్గొన్నారు. అంతకుముందు ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కొమ్మినేనిని ఎమ్మెల్సీ భరత్, మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్, ఎంపిపి అశ్విని, డిపిఆర్‌ఓ పద్మజ, ఎపిఓ రమణ స్వాగతం పలికారు.

# బియ్యం ఎగుమతుల నిషేధాన్ని పునఃపరిశీలించాలి రైస్ ఎక్స్‌పోర్టర్ల అసోసియేషన్

**హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త:** సన్నబియ్యం ఎగుమతులపై విధించిన నిషేధాన్ని పున:పరిశీలించాలని భారతీయ బాస్మతీయేతర బియ్యం ఎగుమతిదారుల సంస్థ రైస్ ఎక్స్‌పోర్టర్స్ అసోసియేషన్ కేంద్రాన్ని కోరింది. ఈ మేరకు కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్‌ను అసోసియేషన్ ప్రతినిధి బృందం కలిసి ఒక వినతిపత్రం సమర్పించింది. ఎగుమతి దారులలో చాలా మంది కొనుగోలుదారుల నుండి లెటర్ ఆఫ్ క్రెడిట్ కలిగి ఉన్నారని తెలిపారు. అంతేకాకుండా ఒప్పంద బాధ్యతలను గౌరవించాల్సిన అవసరం ఉందని పేర్కొంది. బియ్యం ఎగుమతులపై నిషేధం సోనా మసూరి రవాణాను పెద్ద ఎత్తున ప్రభావితం చేసిందని తెలిపింది. బియ్యం ఎగుమతి పరిమాణాన్ని సంవత్సరానికి ఒక మిలియన్ టన్నులకు పరిమితం చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసింది.

# గాంధీజీ, అంబేద్కర్ ఆశయ సాధనే లక్ష్యంగా జగనన్న పాలన

## జగనన్న సురక్ష విజయవంతం సంబరాల్లో ఎమ్మెల్యే బియ్యపు మధుసూధన్‌రెడ్డి

**శ్రీకాళహస్తి,ఆగస్టు 3 ప్రభాతవార్త** నాడు స్వాతంత్ర సమరయోధులు పూజ్య మహాత్మాగాంధీజీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కలలు గన్న గ్రామస్వరాజ్యం,పాలనకు నేడు ముఖ్యమంత్రి జగనన్న కృషి చేస్తున్నారని స్వర్గం నుంచి వారు ఆశీర్వదిస్తున్నారని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అన్నారు.గురువారం వైకాపా కార్యాలయంలో ీ జగనన్న సురక్ష' విజయోత్సవ సంబరాలను శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ీ గ్రామ స్వరాజ్యం నక్షత్రంగా' జగనన్న వెలిసాడన్నారు.దేశంలో ఎన్నో ప్రభుత్వాలున్నాయి. కానీ ఏ నాయకుడూ ఏ ప్రభుత్వం చేపట్టని విధంగా ప్రజల వద్దకు వారు కోరుకునే పత్రాలు, సమస్యలు పరిష్కరించబడ్డాయన్నారు. శ్రీకాళహస్తిలో86,228 ఇళ్ళను సర్వే చేసిన ఘనత అధికారులు వాలంటీర్లుకు దక్కిందన్నారు.71494 మంది దరఖాస్తు చేసుకోగా 68,663 పత్రాలు అందించి 96 శాతం సత్ఫలితాలు సాధించి జగనన్న ద్వారా అభినందన అందుకున్నారని ఎంఎల్‌ఏ బియ్యపు మధుసూదనరెడ్డి వివరించగా పార్టీ నాయకులు,కార్యకర్తలు హర్షధ్వానాలు చేసారు. ఆంధ్రరాష్ట్రంలో నిరుపేదలకు కోరకనే వరాలిచ్చే దేవుడు జగనన్న అని ఎంఎల్‌ఏ బియ్యపు మధుసూధనరెడ్డి అన్నారు.దేవాలయంలో వెలసిన దేవుని కొబ్బరి కాయ కొట్టి వరం కోరితే కొన్ని మాత్రం ప్రసాదిస్తాడు.కానీ జగనన్న నిరుపేదలు కోరకనే వరాలిచ్చే దేవుడు జగనన్న అని వివరించారు.నేడు రాష్ట్రంలో అధికారం కోసం తండ్రి కొడుకులు పరుగులు తీస్తూ ఊరూరా తిరుగుతున్నారని తమకు అధికారం ఇస్తే అది చేస్తాం, ఇది చేస్తామంటున్నారు. 14 సంవత్సరాలు ముఖ్య మంత్రిగా అవకాశం కల్పించారు ప్రజలు. మరి ఏం చేసారని మధు సూధనరెడ్డి ప్రశ్నించారు. నేడు జగనన్న కుటుంబంలో తాను ఒక సభ్యుడుగా శ్రీకాళహస్తి నియోజ కవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నానని వివరించారు.దేశంలో ఏ నాయకుడు ఆచరిం చని రీతిలో తాను ముస్లింలకు మేనమామ సాంగ్యంగా మంచం బీరువా ఇంటి వస్తు వులను అందిస్తున్నా మన్నారు. అలాగే నిరుపేదలు చనిపోతే వారి కుటుంబాన్ని ఆదుకొనుటకు రూ. 10వేలు ఆర్థిక సహాయం చేస్తున్నాను.ఇది చరిత్ర అంటే అని మధుసూధనరెడ్డి వివరించారు.కరోనా కాలంలో జనాలకు దూరంగా కాలం గడిపిన నాయకులు నేడు అభివృద్ధి గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. నేడు అధికారం కోసం ఆర్రులు సాచుతూ ఊరూరా తిరుగుతున్న చంద్రబాబునాయుడు శ్రీకాళహస్తికి వస్తునాడట.ఆయనకు తెలుసు శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అంటే ఏమిటో? అని కార్యకర్తలకు వివరించారు.శ్రీకాళహస్తి అభివృద్ధి గురించి నాలుగేళ్ళుగా ఏం చేసానో ప్రజలకు తెలుసు అన్నారు. అలాగే ఎవర్ని గెలిపించాలో తెలిసిన చైతన్యవంతులని మధుసూధనరెడ్డి వివరించారు.ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ చిట్టివేలు జయగోపాల్, తొట్టంబేడు మండల సీనియర్ నాయకులు ఉన్నం వాసుదేవనాయుడు, రేణిగుంట ఎంపిపి హరిప్రసాద్‌రెడ్డి, మాజీ వ్యవసాయమార్కెట్ కమిటి చైర్మెన్ వయ్యాల కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలోమాట్లాడుతున్న ఎమ్మెల్యే

# పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

## ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎమ్మెల్యే సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, ఆగస్టు 3, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అమలుచేస్తున్న పథకాలలో స్త్రీ-శిశు సంక్షేమ పథకం ద్వారా అందిస్తున్న వైఎస్ఆర్ సంపూర్ణ పౌష్టికాహారంతో తల్లిబిడ్డలకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని బ్రాహ్మణబజార్‌లోగల అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం గర్భిణీలు, బాలింతలకు వైఎస్ఆర్ సంపూర్ణ పౌష్టికాహారం కిట్స్‌ను ఉదయభాను, ఆయన సతీమణి విమలాభాను, నియోజకవర్గ యువనేత సామినేని వెంకటకృష్ణప్రసాద్ పంపిణీచేశారు. ఈసందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఈకిట్స్‌ను సద్వినియోగపర్చుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో ఐసిడిఎస్ చిల్లకల్లు ప్రాజెక్టు అధికారులు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు. కాగా ఉదయభాను జన్మదినం పురస్కరించుకుని సామినేని విమలాభాను ఫౌండేషన్ ఆధ్వర్యంలో 500ల మంది పేద విద్యార్థులకు ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, విప్ ఉదయభాను, ఆయన సతీమణి విమలాభాను, నియోజకవర్గ యువనేత సామినేని వెంకటకృష్ణప్రసాద్, కెడిసిసి బ్యాంక్ చైర్మన్ తాతినేని పద్మావతి పంపిణీచేశారు. పట్టణంలోని 30వ వార్డులో ఏర్పాటుచేసిన రాజన్న ఉచిత భోజన కార్యక్రమంలో రెండోరోజైన గురువారం విప్ ఉదయభాను సతీమణి విమలాభాను ప్రారంభించి స్వయంగా వడ్డించారు. అనాధలు, నిరుపేదలు, పట్టణానికి పలు పనులపై వచ్చే వారి ఆకలి తీర్చుతున్నట్లు విమలాభాను తెలిపారు. కాగా ఈకార్యక్రమంలో పలువురు వైఎస్ఆర్‌సిపి నాయకులు కూడా పాల్గొన్నారు.



జగ్గయ్యపేటలో వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ కిట్లను పంపిణీచేస్తున్న ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను

# ముఖ్యమంత్రి ముందస్తు ప్రణాళికతో నిండిన నీటి వనరులు :ఎమ్మెల్సీ కవిత

**హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి ముందస్తు ప్రణాళిక కారణంగా రిజర్వాయర్లలోని నీటిని క్రమపద్ధతిలో చెరువులకు పంప్ చేయబడినాయని ఎమ్మెల్సీ కవిత శాసనమండలిలో అన్నారు. దీని మూలంగా 23,328 చెరువులను 42 రిజర్వాయర్లను నింపడానికి వీలు కలిపించబడిందని ఆమెచెప్పారు.

మిషన్ కాకతీయ కారణంగా చెరువు కట్టలు బలంగా వుండటంతో ఎంత వరదనైనా తట్టుకొని నిలబడ్డాయని కవిత వదరపై సాగిన స్వల్పకాల చర్చలో పాల్గొని అన్నారు. శాసనమండలి వైస్‌చైర్మన్ బండ ప్రకాశ్ మాట్లాడుతూ కుంభవృష్ఠితో మెరుపువేగంగా తలెత్తిన వరదల భారీ నష్టం జరగకుండా ముఖ్యమంత్రి కెసిఆర్ నాయ కత్వంలో ప్రజాప్రతినిధులు అధికారగణం క్షేత్ర స్థాయిలో పకడ్బందిగా పనిచేసిందని చెప్పారు. తక్కళ్ళపల్లి రవీందర్‌రావు మాట్లాడుతూ వాగులు ఉప నదులపై చెక్ డ్యాంలు కట్టడంతో నీటిప్రవాహ వేగం తగ్గి వరద నష్టాలు పెద్దమొత్తంలో జరుగలేదని ఆయన అన్నారు. మజ్లీస్ ఎమ్మెల్సీ బేగ్ మాట్లాడుతూ మీరాలా ఆలం చెరువు ఔట్‌లెట్ పెద్దగచేయాలని ఎస్ఎన్‌డిపి పనులు బహద్దూర్‌పురా, రహమత్‌నగర్ కిసాన్‌బాగ్ నుంచి మూసిలోకి తీసుకొని పోవాలని కోరారు. తాత మధు మాట్లాడుతూ కెసిఆర్ సూచనలతో పనిచేయడం వల్ల మెరుపు వరదల్లో కూడా నష్టం తక్కువగా జరిగిందని చెప్పారు. పల్లరాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ గత రబీ సీజన్‌లో సంభవించిన అకాల వర్షం పంటనష్ట పరి హారం జాప్యం జరగడానికి కారణం కౌలురైతుల ఎన్యుమరేషన్ చేయడం జరుగుతుందని అది తేలితే కౌలు రైతుకు కూడా లాభం జరుగుతుందని జీవన్ రెడ్డికి కౌంటర్ ఇచ్చారు.

# 'ఇంకేం కోపం! 45 యేళ్ల క్రితమే పెళ్లయిన వాడిని'

**న్యూఢిల్లీ, ఆగస్టు 3:** ఆందోళన నడుమ కొనసాగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో గురువారం సరదా సన్నివేశం చోటు చేసుకుంది. రాజ్యసభలో ప్రతిపక్షనేత మల్లికార్జున ఖర్గే, ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ మధ్య సంవాదం నవ్వులు పూయించింది. మణిపుర్ అంశంపై రూల్ 267కింద చర్చచేపట్టాలని మల్లికార్జునఖర్గే ఛైర్మన్‌ను మరోసారి డిమాండ్ చేశారు. ఈ రూల్ కింద చర్చ చేపడితే సంబంధిత అంశంపై చర్చించేందుకు ఎక్కువ సమయం ఉంటుందని ఆయన అన్నారు. దీనిపై స్పందించిన ఛైర్మన్ రూల్ 176 ప్రకారం స్వల్ప కాలిక చర్చ చేపట్టేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. ఇదే కారణంతో గత కొన్ని రోజులుగా ఎగువ సభలో కార్యకలాపాలు నిలిచిపోతున్నాయని ధన్‌ఖడ్ గుర్తు చేశారు. ఛైర్మన్ సమాధానంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన ఖర్గే ప్రతిరోజు ఇదే మాట చెబుతున్నారని, నిన్న కూడా అభ్యర్థిస్తే కోపగించుకున్నారని అన్నారు. దీంతో సభ్యులు నవ్వు అందుకున్నారు. ఛైర్మన్ చిరునవ్వు నవ్వుతూ నాకు 45 ఏళ్ల క్రితమే పెళ్లయింది. కోపం నాకెందుకొస్తుంది అని బదులిచ్చారు. దీంతో సభలో మరోసారి నవ్వులుపూశాయి. ఆఆ తర్వాత ధన్‌ఖడ్ కాంగ్రెస్ సీనియర్ నేత పి.చిదంబరాన్ని ఉద్దేశిస్తూ చిదంబరం ఓ విశిష్టమైన న్యాయవాది. సీనియర్ అడ్వకేట్ ఎలాం ఉండాలో ఆయనకు బాగా తెలుసు. వాళ్ల అధిష్టానంపై ఆగ్రహం వ్యక్తం చేయలేరు. మీరు మా అధిష్టానం సార్ అంటూ సరదాగా సమాధినమిచ్చారు. దీంతో అధికార విపక్ష సభ్యులంతా మరోసారి ఫక్కున నవ్వారు. తన వ్యాఖ్యల్లో ఏమైనా అభ్యంతరం ఉందా? అని ఖర్గేను ప్రశ్నించగా మీరు కోపాన్ని ప్రదర్శించరు. కానీ లోలోపల దాచుకుంటారు అని ఖర్గే అన్నారు.

దీంతో ఛైర్మన్‌తో సహా అందరు సరదాగా నవ్వుకున్నారు. ఈ సరదా సన్నివేశం తరువాత కూడా ఖర్గే తన వాదనను కొనసాగించారు. రూల్ 267 కింద రాజ్యసభ సభ్యులు ఎవరైనా ఆ రోజు సభలో చర్చించాల్సిన అంశాలకు సంబంధించి ఇతర సభ్యులు ఇచ్చిన నోటీసులు తాత్కాలికంగా రద్దు చేయాలని కోరుతూ దేశం ఎదుర్కొంటున్న సమస్య గురించి చర్చకు డిమాండ్ చేయొచ్చు.

ఇందుకోసం రాతపూర్వకంగా సదరు సభ్యుడు నోటీసు ఇస్తే దాన్ని రాజ్యసభ ఛైర్మన్ అనుమతిస్తారు. దీనిపై చర్చించే సమయంలో సభ్యులు ప్రభుత్వాన్ని ఏ అంశం గురించైనా ప్రశ్నలు అడగవచ్చు. మణిపుర్ అంశంపై ఈ రూల్ కింద చర్చకు ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి.

# పట్నాయక్‌కు మోడీఫోన్

## అవిశ్వాసం, ఢిల్లీ ఆర్డినెన్స్‌లపై బిజెపికి బిజెడి మద్దతు

**న్యూఢిల్లీ, ఆగస్టు 3:** పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లోనెలకొన్న ప్రతిష్టంభనను తొలగించేందుకు అధికారపక్షం నడుంబిగించింది. ఇప్పటివరకూ సభలో స్పష్టమైన ప్రకటన చేయాలని, సమగ్రచర్చకు పట్టుబట్టిన ప్రతిపక్షం ఏ రూల్ కింద అయినా చర్చకు సిద్ధమేనని ప్రకటించడం కొంత ఊరటనిచ్చింది. అయితే మణిపూర్‌సమస్యపై నెలకొన్న ప్రతిష్టంభనను తొలగించేందుకు ప్రధానిమోడీ స్వయంగా రంగంలోకి దిగారు. ఇందులోభాగంగానే తన మిత్రపక్షంగా భావిస్తున్న బిజుజనతాదళ్ అధ్యక్షుడు ఒడిశా సీఎం నవీన్‌పట్నాయక్‌తో సంభాషించారు. అంతేకాకుండా విపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై అధికారపక్షానికి మద్దతివ్వాల్సింగా కూడా కోరారని సమాచారం. బిజెపి ఆధ్వర్యంలోని ఎన్డీయే ప్రభుత్వానికి అవిశ్వాస తీర్మానంపరంగా సంపూర్ణ మద్దతు ఇస్తామని బిజెడి అంగీకరించింది. మోడీతో నవీన్ ఫోన్ సంభాషణలతో మొత్తం సీన్ మారిపోయిందని పరిశీలకులు పేర్కొంటున్నారు. పట్నాయక్ తన పార్టీ సహచరులతో మాట్లాడి మూడు పంక్తులతో కూడిన విప్‌ను జారీచేయాలని ఆదేశించినట్లు సమాచారం. అవిశ్వాసానికి వ్యతిరేకంగా ప్రభుత్వానికి మద్దతుపలకాలని




పట్నాయక్ సూచించారు. అంతేకాకుండా ఢిల్లీ ఆర్డినెన్స్‌కు సైతం ఎన్డీయేకే మద్దతివ్వాలని నిర్ణయించారు. వాస్తవానికి మోడీకి, బిజెడి అధినేతకు మంచి మైత్రీబంధం ఉంది. పార్టీ రాజకీయాలకు అతీతమౌఐన స్నేహం వారిద్దరిమధ్య ఉంది. ఇద్దరూ కూడా అభివృద్ధి కాంక్షించే రాజకీయవేత్తలు కావడం కీలకం. బిజెడి ఇపుడు అవిశ్వాసానికి వ్యతిరేకంగా ఉంది. ఢిల్లీ ఆర్డినెన్స్‌లో ప్రభుత్వానికి మద్దతుగా నిలిచింది. రాష్ట్రంలో ఈరెండుపార్టీలు కీలక అంశాల్లో భిన్నదృవాలుగా ఉన్నప్పటికీ దేశ రాజకీయాల్లో మాత్రం స్నేహబంధం కొనసాగిస్తున్నాయి. మరోపక్క మణిపూర్ హింసపై చర్చకు పట్టుబడుతుండటంతో అసహనం వ్యక్తంచేసిన స్పీకర్ ఓం బిర్లా సద్దుమణిగేంతవరకూ సభకు రానేరానని తెగేసి చెప్పడంతో వైఎస్‌ఆర్‌సి ఎంపి మిధున్‌రెడ్డి, బజెపి ఎంపి కిరీట్‌సోలంకిలు ఛైర్‌పర్సన్‌లుగా వ్యవహరించారు. ప్రధానమంత్రినుంచి ప్రకటనరావాల్సిందేనని పట్టుబట్టారు. హోంమంత్రి అమిత్‌షా మణిపూర్‌సమస్యపై ప్రకటనకు సిద్ధం కాగాప్రధాని మాత్రమే ప్రకటన చేయాలని వారుపట్టుబట్టారు. మధ్యాహ్నం వరకూ మిథున్‌రెడ్డి స్పీకర్‌గా వ్యవహరించగా భోజనవిరామం తర్వాత సోలంకి సభను కొనసాగించారు. రెండుసార్లు కూడా అటు బిజెపి, ఇటు ఇండియా కూటమి సభ్యులుపరస్పర నినాదాలతో సభలు హోరెత్తిపోయాయి.



# ఎన్సీపీ చీలికతో కాంగ్రెస్‌కే రానున్న ప్రతిపక్షనేత పదవి!

**ముంబయి, ఆగస్టు 3:** మహారాష్ట్ర అసెంబ్లీలో ప్రతిపక్ష నేత హోదాను సాధించేందుకు కాంగ్రెస్ పార్టీ వేచిచూసే ధోరణిలో ఉంది. అసెంబ్లీలో 45 మంది ఎమ్మెల్యేలతో ఏకైక అతిపెద్ద పార్టీగా ఉన్నప్పటికీ ప్రధాన ప్రతిపక్ష హోదాకోసం పార్టీ వేచిచూడాల్సి వస్తోంది. అసెంబ్లీ స్పీకర్ రాహుల్ నర్వేకర్ కాంగ్రెస్ ప్రతినిధి బృందానికి అధికారి కంగానే ఈ సమాచారం అందించారు. ఎన్సీపీలో చీలిక ఉన్నట్లుతనకేమి అధికారిక సమాచారం లేదని, రికార్డుకూడా రాలేదని తనవద్ద ఉన్న రికార్డులప్రకారం ఎన్సీపీ అతిపెద్ద ప్రతిపక్షంగా నిలుస్తోందని చెప్పారు. మొత్తం 288 మంది సభ్యులున్న అసెంబ్లీలో 54 మంది ఎమ్మెల్యేలు ఎన్సీపీకి ఉన్నారు. ఈకారణంగా ఎన్సీపీకి ప్రధాన ప్రతిపక్ష హోదా ఇవ్వాలంటే న్యాయపరమైన సలహాలు పొందుతున్నారు. అంతకుముందురోజు కాంగ్రెస్ రాష్ట్ర బృందం పార్టీ శాసనసభా పక్షనేత బాలాసాహెబ్ తోరట్; మాజీ సీఎం అశోక్‌చవాన్, ముంబయి కాంగ్రెస్ చీఫ్ వర్షా గైక్వాడ్‌లు స్పీకర్‌ను కలిసి పార్టీ ఎమ్మెల్యే విజయ్ వాడెట్టివార్‌ను ప్రతిపక్ష నేతగా నియమించాలని కోరారు. ప్రస్తుతం అసెంబ్లీలో కాంగ్రెస్ పార్టీ 45 మంది ఎమ్మెల్యేలతో అతిపెద్ద ప్రతిపక్షంగా ఉందని, అజిత్‌పవార్ ప్రభుత్వంలో చేరిన తర్వాత ఆపదవి అప్పటినుంచి ఖాళీగానే ఉందని ప్రస్తావించారు. అయితే ఇదే విషయమై స్పీకర్ నర్వేకర్ అడ్వకేట్‌జనరల్‌ను సంప్రదించాలని, అలాగే తమ పార్టీ సీనియర్లతోకూడా చర్చించి న్యాయపరంగా సలహా తీసుకున్నతర్వాత ప్రతిపక్ష నేత నియామకలేఖను అందించాలని నిర్ణయించినట్లు తేలింది. బిజెపి ఏదీ కూడా అంత సులువుగా తమకు ఇవ్వదని మాకు తెలుసని, అంతకు ముందు ప్రతిపక్షనేత పేరు ఇవ్వడంలో కాంగ్రెస్ పార్టీ జాప్యంచేస్తోందని అన్నారని, ఇపుడు మేం పేరును కూడా ఇచ్చామని, స్పీకర్ తమకు ఇచ్చే లేఖపైనే కసరత్తులుచేస్తున్నారని, మాకు న్యాయ పరంగాను, చట్టపరంగాను ప్రతిపక్షనేతహోదా పొందే అవకాశం ఉందని పార్టీ నేతలు చెపుతున్నారు. స్పీకర్ సత్వ ర నిర్ణయం ప్రకటించకపోతే తాము న్యాయం కోసం కోర్టులను ఆశ్రయించక తప్పదని అన్నారు. ఒకే పార్టీ అటు ప్రతిపక్షంలోను, ప్రభు త్వం లోనూ ఎలా కొనసాగుతుందని కాంగ్రెస నేతలు ప్రశ్నించారు. తమకు ఎన్సీపీనుంచి ఇప్పటికే ఇమెయిల్ అందిందని, కాంగ్రెస్‌కు ప్రతిపక్ష నేత పదవి ఇచ్చేందుకు తమకు ఎలాంటి అభ్యంతరం లేదని తెలిపిందని పిసిసి చీఫ్ తోరట్ చెప్పారు. అజిత్‌పవార్ నేతృత్వంలోని ఎన్సీపి ప్రభుత్వంలో ఉందని, మరో వర్గం ఎన్సీపీ శరద్‌పవార్ వర్గం తమకు లేఖ ఇచ్చిందని అన్నారు. స్పీకర్‌కు ఇపుడున్న అభ్యంతరాలేమిటని ఆయన ప్రశ్నించారు. ఎలాంటి పక్షపాతం లేకుండా స్పీకర్ వ్యవహటిస్తారనే నమ్మకంతోఉన్నట్లు తోరట్ చెప్పారు. మహారాష్ట్ర రాజకీయ చరిత్రలో మొదటిసారి స్పీకర్‌కు చిక్కుసమస్య ఎదుర యింది. ఒకే పార్టీ అధికారం, ప్రతిపక్షంలో ఉన్న పుడు ప్రతిపక్షనేత హోదాకు నాయకులను నియ మించడం తలకుమించిన భారంగానే పరిణమిస్తోంది.

# హర్యానాలో ఘర్షణలు

## తృటిలో తప్పించుకున్న జడ్జి, మూడేళ్ల కుమార్తె

**గురుగావ్, ఆగస్టు 3:** రెండు వర్గాల మధ్య హింస చెలరేగడంతో హర్యానాలో నూహ్ జిల్లాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఈ ఘర్షణల్లో హర్యానాకు చెందిన ఓ జడ్జి, ఆమె మూడేళ్ల కుమార్తె త్రుటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. దీనికి సంబంధించి దాఖలైన ఎఫ్‌ఐఆర్‌లో ఈ విషయాలు వెల్లడయ్యాయి. సోమవారం ఘర్షణలు చోటు చేసుకున్న సమయంలో అడిషనల్ చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ జస్టిస్ అంజలి జైన్, ఆమె మూడేళ్ల కుమార్తె ప్రయాణిస్తున్న కారుపై అల్లరిమూక దాడి చేసింది. తొలుత రాళ్లతో దాడి చేసి తర్వాత కారుకు నిప్పంటించారు. అప్పుడు కారులో జడ్జితో పాటు కొందరు సిబ్బంది కూడా ఉన్నారు. వారంతా కారు దిగి నూహ్‌లోని పాత బస్టాండ్‌కు వెళ్లి ప్రాణాలు దక్కించుకున్నారు. తర్వాత వారిని కొందరు న్యాయవాదులు వచ్చి రక్షించారు. తెల్లారి వెళ్లి కారును చూడగా అది పూర్తిగా దహనమై కనిపించింది. ఈ ఘటనపై కోర్టు సిబ్బంది గుర్తుతెలియని దుండగులపై కేసు పెట్టారు. ప్రస్తుతం నూహ్‌లో కర్ఫ్యూ అమల్లో ఉంది. ఇంటర్నెట్‌పై ఆంక్షలు కొనసాగుతున్నాయి. అయినప్పటికీ పరిస్థితులు పూర్తిస్థాయిలో అదుపులోకి రాలేదు. బుధవారం రాత్రి కొందరు దుండగులు రెండు ప్రార్థనా మందిరాలపై బాంబులు విసిరారు.

దాంతో ఆ మందిరాలు స్వల్పంగా దెబ్బతిన్నాయని గురువారం పోలీసులు తెలిపారు. అలాగే కొన్ని చోట్ల గోదాములు, దుకాణాలకు ఆందోళనకారులు నిప్పంటించారు. నూహ్‌లో వరుసగా నాలుగో రోజు కర్ఫ్యూ అమల్లో ఉండడంతో గురువారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఆంక్షలను సడలించారు. నూహ్ జిల్లాలో మొదలైన ఘర్షణలు గురుగావ్ సహా చుట్టుపక్కల ప్రాంతాలపై ప్రభావం చూపడంతో ఢిల్లీలో భద్రతను పెంచారు. ఈ పరిస్థితులపై అమెరికా స్పందించింది. శాంతికి పిలుపునిచ్చింది. దీనివల్ల తమ దేశ పౌరులపై ప్రభావం పడిందా అనే దానిపై ఎలాంటి సమాచారం లేదని అమెరికా ప్రతినిధి మాథ్యూ మిల్లర్ తెలిపారు.



# స్పీకరే ఈ సభకు సంరక్షకుడు ఆయన్ను రమ్మనండి!

**న్యూఢిల్లీ, ఆగస్టు 3:** ఈ వర్షాకాల సమావేశాల్లో పార్లమెంట్ కార్యకలాపాలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. ఉభయ సభలను మణిపూర్ అంశం కుదిపేస్తోంది. ఆ రాష్ట్రంలో ఘర్షణలపై గురువారం కూడా విపక్ష సభ్యులు నిరసనలు కొనసాగించడంతో లోక్‌సభ మధ్యాహ్నం రెండు గంటల వరకు వాయిదా పడింది. ప్రస్తుతం రాజ్యసభ కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. మణిపుర్ అంశంపై చర్చను ముందుకు తీసుకెళ్లేందుకు అనుసరించాల్సిన మార్గాలపై మాట్లాడేందుకు మధ్యాహ్నం ఒంటిగంటకు సమావేశం అవుదామని రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ సభ్యులను కోరారు. దానిపై సభ విపక్ష నేత మల్లిఖార్జున ఖర్గే స్పందించారు. అప్పటి వరకు సభను వాయిదా వేయాలని కోరారు. అలాగే మణిపుర్‌పై చర్చ విషయంలో ఛైర్మన్ ఎందుకు ప్రధానిని కాపాడుతున్నారని ఖర్గే ప్రశ్నించారు. నేను ఎవరిని రక్షించాల్సిన అవసరం లేదు. రాజ్యాంగాన్ని సభ్యుల హక్కులను కాపాడటమే నా విధి. మీ నుంచి ఇలాంటి వ్యాఖ్యలు సరికాదు అని ఛైర్మన్ ఘాటుగా బదులిచ్చారు. లోక్‌సభ సమావేశాల్లో అధికార, ప్రతిపక్ష ఎంపిల తీరుపై అసంతృప్తితో ఉన్న స్పీకర్ ఓం బిర్లా సభకు హాజరుకావడం లేదు. ఆయన రాకపోవడంతో నిన్న, నేడు ఆ బాధ్యతలను ఇతర సీనియర్ ఎంపిలు నిర్వరిస్తున్నారు. తాజాగా రాజేంద్ర అగర్వాల్ దిగువ సభను నిర్వహించారు. ఈ క్రమంలో ఆయనకు కాంగ్రెస్ ఎంపి అధిర్ రంజన్ చౌదరి ఓ అభ్యర్ధన చేశారు. ఓం బిర్లా సభకు వచ్చేలా చూడాలని రాజేంద్ర అగర్వాల్‌ను కోరారు. ఆయనే ఈ సభకు సంరక్షకుడని అన్నారు. దీనిపై అగర్వాల్ స్పందించారు. మీ అభ్యర్థనను ఆయనకు వెల్లడిస్తాను అని చెప్పారు.

# అయోధ్య మందిర ప్రారంభోత్సవానికి ఐదులక్షలమంది భక్తులు

## పదివేలమందికి ఆహ్వానాలు, ఐదువేలమంది సాధువులు, మఠాధిపతుల రాక

**అయోధ్య, ఆగస్టు 3:** ఉత్తరప్రదేశ్‌ప్రభుత్వం, బిజెపి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న అయోధ్య రామమందిరంలో రామ్‌లల్లా విగ్రహాలనుప్రతిష్టించే కార్యక్రమాన్ని అత్యంత వైభవోపేతంగా నిర్వహించేందుకు మందిరట్రస్టు ఏర్పాట్లు చేస్తోంది. సుమారు ఐదు లక్షలమంది భక్తులు హాజరయ్యేందుకు వీలుగా ఈకార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఇప్పటికే పదివేలమందికి ఆహ్వానాలు పంపించారు. ప్రధానిమోడీ చేతులమీదుగా రామ్‌లల్లా విగ్రహ సంప్రోక్షణ ఈ పవిత్ర మందిరంలో జరుగుతుంది. వచ్చే ఏడాది జనవరి 15, 24 తేదీల్లో ఈ కార్యక్రమాలు భారీ ఎత్తున ట్రస్టు నిర్వహించనున్నది. దేశవ్యాప్తంగా ఐదువేలమంది సాధువులు, మఠాధిపతులను కూడా ఆహ్వానించింది. ఆహారం, మంచినీరు, వైద్యసేవలు, మరుగుదొడ్లు వంటి వాటిని కూడా నిరిక్మస్తోంది. ప్రధాన మందిరానికి రెండు కిలోమీటర్లపరిధిలో వీటన్నింటినీ ఏర్పాటుచేస్తోంది. దీనివల్ల భక్తులు ఎక్కువదూరం నడిచివెళ్లే భారం ఉండదు. అయోధ్య మందిరం ఓపక్క భారీ ఎత్తున ప్రారంభోత్సవానికి వస్తుంటే బదౌన్ పార్లమెంటరీ నియోజకవర్గం ఎంపిగా ఉన్న సంఘమిత్ర మౌర్య తన తండ్రినుంచే చిక్కులు ఎదుర్కొంటున్నారు. ఆమె తండ్రి స్వామిప్రసాద్‌మౌర్య పార్టీ మారి ఎస్పీలో చేరారు. అంతేకాకుండా మతపరమైన వివాదాస్పద వ్యాఖ్యలతో ఇపుడు కుమార్తెను ఇరుకున పెడుతున్నారు. ఇందుకోసం ఇపుడు తన తండ్రిని తిరిగి పార్టీలోకి తీసుకువచ్చేందుకు యోచిస్తోంది. ఇందుకోసం పార్టీ గ్రీన్‌సిగ్నల్ ఇవ్వగానే స్వామిప్రసాద్‌మౌర్యను పార్టీలోకి తెచ్చేందుకు ఆమె సిద్ధంగా ఉంది.



జ్ఞానవాపి కోర్టు వివాదం, హర్యానా మతపరమైన హింసాకాండలనేపథ్యంలో ఇపుడు పరిస్థితులు మతపరంగా ఉద్రిక్తతలతో నిండి ఉన్నాయి. ఇదే సమయంలో సమాజ్‌వాదిపార్టీ అధ్యక్షుడు అఃలేష్‌యాదవ్ తన పార్టీ అధికార ప్రతినిధులను టివిచర్చల్లో ఎవరు రెచ్చగొట్టినా రెచ్చిపోవద్దని సంయమనం పాటించాలని సూచించారు. ఇప్పటికే స్వామిప్రసాద్‌మౌర్య బదరినాద్ మందిరాన్ని అప్పటికే అక్కడ ఉన్న బౌద్ధమందిరాన్ని కూల్చివేసి నిర్మించారని వివాదాస్పద వ్యాఖ్యలుచేసారు. అయితే ఈ వ్యాఖ్యలతో పార్టీకి సంబంధం లేదని సమాజ్‌వాది స్పష్టంచేయడంతో కొంతమేర ఉద్రిక్తతలు వివాదాలు తగ్గాయి. ఇపుడు అయోధ్యపరంగా కూడా సంయమనం పాటించడమే మంచిదని అఃలేష్ తన పార్టీ నేతలకు సైతం సూచిస్తున్నట్లు సమాచారం.

# జ్ఞానవాపి మసీదులో సర్వే కొనసాగించండి: హైకోర్టు



**అలహాబాద్, ఆగస్టు 3:** కాశీ విశ్వనాథ ఆలయ సమీపంలోని జ్ఞానవాపి మసీదులో శాస్త్రీయ సర్వే వ్యవహారంపై అలహాబాద్ హైకోర్టు కీలక ఉత్తర్వులు వెలువరించింది. మసీదు ఆవరణలో సర్వే కొనసాగించేందుకు భారత పురావస్తు శాఖకు అనుమతినిచ్చింది. ఈ మేరకు వారణాసి కోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ మసీదు కమిటీ దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టేసింది. న్యాయ ప్రయోజనాల కోసం శాస్త్రీయ సర్వే చేపట్టడం అవసరమని తీర్పు వెలువరిస్తూ కోర్టు వ్యాఖ్యానించింది. జ్ఞానవాపి మసీదు ప్రాంగణంలో శాస్త్రీయ సర్వే చేపట్టాలని వారణాసి జిల్లా కోర్టు జులై 21న తీర్పు వెలువరించింది. కోర్టు ఆదేశాల మేరకు భారత పురావస్తు విభాగ అధికారుల బృందం జులై 24న సర్వే ప్రారంభించింది. దీన్ని వ్యతిరేకిస్తూ మసీదు కమిటీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీనిపై విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం సర్వేపై రెండు రోజుల పాటు స్టే విధించింది. వారణాసి కోర్టు తీర్పుపై మసీదు కమిటీ అలహాబాద్ హైకోర్టుకు వెళ్లొచ్చని సూచించింది. ఈ నేపథ్యంలో వారణాసి కోర్టు తీర్పును సవాల్ చేస్తూ మసీదు కమిటీ అలహాబాద్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం, ఎఎస్‌ఐ సర్వేపై స్టే విధించి తీర్పును రిజర్వ్‌లో పెట్టింది. తాజాగా మసీదు కమిటీ పిటిషన్‌ను కొట్టివేస్తూ తీర్పు వెలువరించింది. తక్షణమే సర్వే ప్రారంభించేందుకు ఎఎస్‌ఐకి అనుమతినిచ్చింది. హైకోర్టు ఉత్తర్వుల నేపథ్యంలో గురువారం నుంచి మళ్లీ మసీదు ప్రాంగణంలో ఎఎస్‌ఐ బృందం సర్వేను ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. మొగల్ కాలంలో హిందూ ఆలయ స్థానంలో ఈ మసీదు నిర్మించారని, ఈ విషయాన్ని సర్వే నిర్వహించ తేల్చాలని కోరుతూ నలుగురు హిందూ మహిళలు పిటిషన్ వేశారు.

దీనిపై విచారణ జరిపిన వారణాసి కోర్టు మసీదు ప్రాంగణంలో శాస్త్రీయ సర్వే చేపట్టాలని ఉత్తర్వులిచ్చింది. అయితే సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సీల్ చేసిన వాజూఖానా ప్రాంతాన్ని మినహాయించి మసీదు ప్రాంగణమంతా కార్బన్ డైటింగ్, ఇతర పద్ధతుల ద్వారా శాస్త్రీయ సర్వే నిర్వహించాలని భారత పురావస్తు విభాగాన్ని ఆదేశించింది. ఇప్పుడు ఈ ఉత్తర్వులను హైకోర్టు కూడా సమర్థించింది.



# నవరత్నాల సరసన 14వ రత్నంగా ఓన్‌జీసీ విదేశ్

**న్యూఢిల్లీ, ఆగస్టు 3:** కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ ఓన్‌జీసీ విదేశ్ లిమిటెడ్ సంస్థను కేటగిరి 1 మినీరత్న నుంచి నవరత్న హోదా కల్పించేందుకు కేంద్ర ఆర్థికశాఖ ఆమోదం తెలిపింది. దీంతో దేశంలో మొత్తం నవరత్న సంస్థల సంఖ్య 14కి చేరింది. ఓఎన్‌జీసీ విదేశ్ కేంద్ర పెట్రోలియం, సహజవాయుశాఖ, అధీనంలో పనిచేస్తోంది. తాజాగా నవరత్న హోదా పొందడంతో సంస్థలో పెట్టుబడి, జాయింట్ వెంచర్ల ఏర్పాటు, ఇతర ఆర్థిక నిర్ణయాల విషయంలో సంస్థకు మరింత స్వయంప్రతిపత్తి ఉంటుంది. కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలాసీతారామన్ ఓఎన్‌జీసి విదేశ్ లిమిటెడ్ సంస్థను నవరత్న సెంట్రల్ పబ్లిక్ సెక్టార్ ఎంటర్‌ప్రైజ్‌గా గుర్తించేందుకు ఆమోదం తెలిపారు అని డిపార్ట్‌మెంట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ ట్విటర్‌లో పేర్కొంది. ఓఎన్‌జీసీ విదేశ్ లిమిటెడ్ వార్షిక టర్నోవర్ రూ.11,676 కోట్లు కాగా 2022,23 ఆర్థిక సంవత్సరంలో రూ.1700 కోట్లు లాభాలు గడించింది. ఏదైనా ప్రభుత్వ రంగ సంస్థకు నవరత్న హోదా దక్కాలంటే మినీరత్న హోదా కలిగి ఉండి కనీసం నలుగురు బోర్డు ఆఫ్ డైరెక్టర్లు ఉండాలి. అంతేకాకుండా సంస్థ నికర విలువ, లాభాలు, ఉత్పత్తి విలువ, సేవల విలువ, మూలధన ఉపాధి, తరుగుదల, వడ్డీ, పన్నులు చెల్లించక ముందు లాభమెంత? తదితర అంశాలపై 60 శాతంపైగా స్కోరు సాధించాల్సి ఉంటుంది. ప్రస్తుతం కంటైనర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ఇంజినీర్స్ ఇండియా లిమిటెడ్, హిందూస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్, ఆయిల్ ఇండియా లిమిటెడ్, ఆయిల్ ఇండియా లిమిటెడ్ తదితర 13 నవరత్న సంస్థలు ఉన్నాయి. తాజాగా ఓఎన్‌జీసీ విదేశ్‌కు 14 సంస్థగా నవరత్నలో చోటు దక్కింది.

# ఉల్లిగడ్డల వాసనతో వెనక్కి వచ్చిన ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్!

**కోచి, ఆగస్టు 3:** ఎయిర్‌ఇండియా ఎక్స్‌ప్రెస్ విమానంలో ఉల్లిగడ్డల కంపు దట్టించి కొట్టడంతో ప్రయాణీకులు అసహనం ప్రకటించారు. దీనితో షార్జాకు వెళ్లే ఎయిరిండియా విమానం కోచిలో ల్యాండింగ్ కావాల్సి వచ్చింది. షార్జాకు వెళ్లే విమానంలో మొత్తం 175 మందిప్రయాణీకులున్నారు. కార్గో ప్రాంతంలో ఒక బాక్సులో ఘాటైన ఉల్లి గడ్డలను ఉంచినట్లు తేలింది. ముందురోజరాత్రి కోచినుంచి షార్జాకు విమానం టేకాఫ్ అయింది. అయితేప్రయాణీకులు ఒకవిధమైన పొగవాసన, ఉల్లిగడ్డల వాసన వస్తోందని ఫిర్యాదులుచేసారు. ఆ తర్వాత మరికొందరు ప్రయాణీకులు ఇదే విధంగా ఫిర్యాదులుచేసారు. దీనితో కొచ్చిన్ అంతర్జాతీయ విమానాశ్రయంలో విధిలేక దింపాల్సి వచ్చింది. ఇంజనీరింగ్ బృందం మొత్తం విమానాన్ని తనిఖీచేసారు. ప్రాథమికంగా ఎలాంటి పొగవస్తున్న సందర్భాలు లేవని సాంకేతిక లోపాలు లేవని గుర్తించారు. విమానంలో ఉల్లిగడ్డలు లేదా ఇతర కూరగాయాల ఉత్పత్తులను రవాణాచేస్తున్నారని, బహుశా వీటినుంచే ఆ దుర్వాసన వచ్చి ఉంటుందని నిర్ధారించారు. విమానం నుంచి దుర్గంధం వస్తోందన్న ఫిర్యాదురావడంతో ముందస్తు భద్రతకోసం విమానాన్ని వెనక్కి తీసుకురావాలిస వచ్చిందని అధికారులు తెలిపారు. విమానంలోనే ఉన్న కాంగ్రెస్ ఎమ్మెల్యే మాథ్యూ కుర్ఘుల్నదాన్ మాట్లాడుతూ ప్రయాణీకుల్లోనే కొంత సందిగ్ధత నెలకొన్నదని అయితే విమానం మాత్రం సురక్షితంగా ల్యాండ్ అయిందన్నారు. ప్రయాణీకులకు కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నామని చెప్పిన ఎయిర్ ఇండియా మరొక విమానంలోప్రయాణీకులందరినీ షార్జాకు తీసుకువెళ్లింది. ఉదయం 5.14 గంటలకు ఈ విమానం బయలుదేరింది.

మధ్యప్రాచ్యప్రాంతాలకు వెళుతూ ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ విమానం కూరగాయాలు,పండ్లు, పువ్వులు భారీ ఎత్తున కార్గో ప్రాంతంనుంచి రవాణాచేస్తుంది. ఈ ఉత్పత్తుల రవాణవల్ల కూడా సంస్థకు రాబడులుంటాయి. కేవలం ప్రయాణీకులనే కాకుండా రైతులనుంచి వచ్చే ఉత్పత్తులను గల్ఫ్‌దేశాలకు తీసుకువెళతామని ఎయిరిండియా ప్రకటించింది.

# మణిపూర్‌లో సామూహిక ఖననంపై హైకోర్టు స్టే - కర్ఫ్యూ పొడిగింపు

**ఇంఫాల్, ఆగస్టు3:** మణిపూర్‌లో గత మూడు నెలలుగా జరుగుతున్న ఆందోళనల్లో మృతి చెందిన 35 మంది మృతదేహాలను ఖననం చేసేందుకు గురువారం కుకీ, జోమి వర్గానికి చెందిన గిరిజన నాయకుల ఫోరం సిద్ధమైంది. అయితే దీనిపై మణిపూర్ హైకోర్టు స్టే విధించింది. సామూహిక ఖననానికి నిర్దేశించిన ప్రాంతంలో యథాస్థితిని కొనసాగించాలని హైకోర్టు తాత్కాలిక న్యాయమూర్తి జస్టిస్ మురళీధరన్ ఉత్తర్వులు జారీ చేశారు. అనంతరం కేంద్ర హోం మంత్రి అమిత్ షా అభ్యర్థన మేరకు అయిదు రోజులపాటు మృతదేహాల ఖననం ప్రక్రియను వాయిదా వేస్తున్నట్లు ఐటిఎల్ఎఫ్



ప్రకటించింది. తాజా పరిస్థితులపై మా వర్గం వారితో చర్చించాం. కేంద్ర హోం శాఖ అభ్యర్థన మేరకు మృతదేహాల ఖననాన్ని అయిదు రోజుల వాయిదా వేయాలని నిర్ణయించాం. మృతదేహాలను ఖననం చేసేందుకు మేం ఎంచుకున్న స్థలాన్ని ప్రభుత్వం అధికారికంగా గుర్తించి అనుమతులు జారీ చేస్తామని హామీ ఇచ్చింది. మిజోరం సిఎం సైతం ఇదే విషయంపై మమ్మల్ని అభ్యర్థించారు. ఈ విషయమై అయిదు డిమాండ్‌లను ప్రభుత్వం ముందు ఉంచాం అని ఐటిఎల్ఎఫ్ తెలిపింది. అంతకుముందు చురాచంద్‌పుర్ జిల్లా హావోలై ఖోపి ప్రాంతంలో గత మూడు నెలలుగా రాష్ట్రంలో జరుగుతున్న అల్లర్లలో మరణించిన కుకీ, జోమి వర్గానికి చెందిన 35 మందిని సామూహిక ఖననం చేయనున్నట్లు ఐటిఎల్ఎఫ్ ప్రకటించింది. దీంతో ఆ వర్గానికి చెందిన ప్రజలు హావోలై ఖోపికి చేరుకున్నారు. ముందు జాగ్రత్త చర్యగా ప్రభుత్వం చురాచంద్‌పుర్, బిష్ణుపూర్ జిల్లాల్లో అదనపు బలగాలను మోహరించింది. బిష్ణుపూర్ జిల్లాలో భద్రతా బలగాలు ఏర్పాటు చేసిన బారికేడ్లను తొలగించి సామూహిక ఖననం చేసే ప్రాంతానికి చేరుకునేందుకు స్థానికులు ప్రయత్నించడంతో ఆ ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో వారిని చెదరగొట్టేందుకు భద్రతా బలగాలు టియర్ గ్యాస్ ప్రయోగించాయి. ఈ ఘటనలో 17 మంది గాయపడినట్లు అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో తూర్పు, పశ్చిమ ఇంఫాల్ ప్రాంతంలో కర్ఫ్యూను తిరిగి అమలు చేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు.



# 78 యేళ్ల వయసులో స్కూల్‌కు, యూనిఫాంతో 3 కి.మీ. నడుచుకుంటూ..

**ఐజ్వాల్, ఆగస్టు 3:** వయసు అయిపోయింది. హాయిగా విశ్రాంతి తీసుకోవచ్చు. కుటుంబ పరిస్థితులను బట్టి ఏమైనా పని చేసుకోవచ్చు. కానీ మిజోరంకి చెందిన 78 ఏళ్ల వృద్ధుడి జీవన యానం అందరికీ స్ఫూర్తిగా నిలుస్తోంది. మిజో రంలోని చంపై జిల్లా హ్రుయికాన్ గ్రామానికి చెందిన లాల్రింగ్‌తర 1945లో జన్మించాడు. చిన్నతనంలో తండ్రి చనిపో వడంతో కుటుంబభారమంతా తల్లి మీదే పడింది. ఒక్కడే సంతానం కావడంతో ఇంట్లో కష్టాలు చూడలేక తన తల్లికి చేదోడువాదోడుగా ఉండేవాడు. దాంతో అతని చదువు మధ్యలోనే ఆగిపోయింది. మాతృభాషలో చదవడం, రాయడం రావడంతో సెక్యూరిటీ గార్డ్‌గా పనిచేస్తున్నాడు. అయితే ఇంగ్లీషు నేర్చుకోవాలనే ఆసక్తితో పాఠశాలకు వెళ్లాలని నిర్ణయించు కున్నాడు. అందరి పిల్లలతో పాటు యూని ఫాంతో బ్యాగ్ వేసుకుని ప్రతిరోజు 3 కిలో మీటర్లు నడిచి బడికి వెళుతున్నాడు. ప్రస్తుతం ఓ ప్రభుత్వ పాఠశాలలో 9వ తరగతి చదువు తున్నాడు. లాల్రింగ్ ఓ మీడియా సంస్థతో మాట్లాడుతూ ఇంగ్లీషు అప్లికేషన్లు రాయ డం, టీవిలో ఆంగ్ల వార్తలను అర్థం చేసుకోవడమే ప్రధాన లక్ష్యమని తెలిపాడు. ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ లాల్రింగ్ ఇతర విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ప్రతి ఒక్కరికి ఎంతో స్ఫూర్తిగా నిలిచాడు. ఈ వయ సులో కూడా నేర్చుకోవాలనే ఆసక్తి కలిగిన ఆయన నిజంగా అందరికీ ఆదర్శం అని పేర్కొన్నారు.

# డేటా దుర్వినియోగానికి పాల్పడితే రూ.250 కోట్ల జరిమానా!



**న్యూఢిల్లీ, ఆగస్టు 3:** దేశ పౌరుల డిజిటల్ హక్కులను బలోపేతం చేయడంతో పాటు వ్యక్తిగత సమాచార దుర్వినియోగానికి పాల్పడే కంపెనీలపై కొరడా ఝుళిపించేందుకు వీలుగా తీసుకొచ్చిన డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ బిల్లు 2023 ఎట్టకేలకు లోక్‌సభ ముందుకొచ్చింది. విపక్షాల ఆందోళనల నడుమే కేంద్ర ఐటి శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ దీన్ని దిగువ సభలో ప్రవేశపెట్టారు. దీన్ని ద్రవ్య బిల్లుగా తీసుకొచ్చారన్న విపక్షాల ఆరోపణలను ఆయన కొట్టిపారేశారు. సాధారణ బిల్లుగా ప్రవేశపెట్టినట్లు తెలిపారు. కాగా ఈ డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ బిల్లులో ముసాయిదా బిల్లుతో పోలిస్తే చాలా మార్పులు చేసినట్లు తెలుస్తోంది. ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించిన తర్వాత ముసాయిదా బిల్లులో ప్రతిపాదించిన అనేక నిబంధనలు సడలించారు. తాజాగా ప్రవేశపెట్టిన బిల్లు ప్రకారం ఏదైనా కంపెనీ సమాచార దుర్వినియోగానికి పాల్పడితే గరిష్టంగా రూ.250 కోట్ల వరకు జరిమానా విధించనున్నారు. డిజిటల్ యూజర్ల డేటా గోప్యతను కాపాడలేకపోయినా సమాచార దుర్వినియోగానికి పాల్పడినా సదరు కంపెనీలపై కనిష్టంగా రూ.50 కోట్ల నుంచి గరిష్టంగా రూ.250 కోట్ల వరకు జరినిమా విధించనున్నట్లు బిల్లులో పేర్కొన్నారు. ఈ చట్టం అమలు కోసం డేటా ప్రొటెక్షన్ బోర్డ్ ఆఫ్ ఇండియాను ఏర్పాటు చేయనున్నారు. కేంద్ర ప్రభుత్వంతో పాటు ఈ బోర్డు, దాని సభ్యులు, ఉద్యోగులు, అధికారులపై ఎలాంటి న్యాయపరమైన చర్యలు ఉండవని బిల్లులో తెలిపారు. ఈ బిల్లులోని నిబంధన ప్రకారం ప్రజా ప్రయోజనాల దృష్ట్యా బోర్డు రిఫరెన్స్‌తో కేంద్రం ఏదైనా సమాచారాన్ని బ్లాక్ చేసేందుకు అనుమతి ఉంటుంది. దీనిపై కేంద్ర ఐటిశాఖ సహాయ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఆన్‌లైన్ వేదికల్లో వ్యక్తుల సమాచార దుర్వినియోగం విపరీతంగా జరుగుతోంది. ఈ బిల్లు పార్లమెంట్‌లో ఆమోదం పొందితే ప్రతి పౌరుడి డిజిటల్ హక్కులకు రక్షణ లభిస్తుంది అని అన్నారు.

# కోయంబత్తూరు, కరూర్‌లలో ఇడి సోదాలు

**కోయంబత్తూరు, ఆగస్టు 3:** తమిళనాడులో ఇడి అధికారులు అరెస్టుచేసిన డిఎంకె మంత్రి సెంథిల్ బాలాజీ నివాసాలు ఇతరప్రాంతాల్లో దాడులునిర్వహించారు. కోయంబత్తూరు, కరూర్‌ప్రాంతాల్లో ఏకకాలంలో ఈ తనిఖీలునిర్వహించారు. కోయంబత్తూరులో మూడు చోట్ల దాడులు జరిగాయి. టాస్‌మాక్ సూపర్‌వైజర్ ముతుబాలన్ ఇంటిపైద ఆడులుజరిగాయి. అలాగే రామనాథపురం ఆఫీస్, ఇంటి ఆవరణల్లో కూడా జరిగాయి. ఇక్కడ ఒక ప్రైవేటు నిర్మాణ సంస్థ ఉంది. అరుణ్ అసోసియేట్స్ పేరిట నాడార్ వీధిలో ట్రిచిరోడ్‌లో పనిచేస్తోంది. ఇడి అధికారులు వీటిపైనా దాడులుచేసి సమగ్ర తనిఖీలునిర్వహించారు. సిఆర్‌పిఎఫ్ సిబ్బందిని వెంటబెట్టుకుని ఉదయంనుంచి ఈ సోదాలు, దాడులు ప్రారంభించారు. కేరళ రిజిస్ట్రేషన్ ఉన్న వాహనాల్లో వచ్చిన ఇడి అధికారులు ఈ దాడుల్లో పాల్గొన్నట్లు తేలింది.అదేవిధంగా కరూర్‌లోకూడా ఈతనిఖీలు గురువారం నిర్వహించారు. సెంగుంతపురం, అంబల్‌నగర్‌లలో సెంథిల్ బాలాజీ వ్యక్తిగత సహాయకుడు శంకర్ నివాసాలపైనా దాడులుజరిగాయి.

# వద్దంటున్నా నాన్న సిలిండర్లు మోస్తూనే ఉన్నారు!

## పేదరికం నుంచి వచ్చిన క్రికెట్‌స్టార్ రింకూసింగ్




**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023 సీజన్‌లో ప్రపంచక్లాస్ క్రికెటర్‌గా ఎదిగిన టీమిండియా యువప్లేయర్ రింకూసింగ్ అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రంచేసేందుకు సిద్ధం అవుతున్నాడు. ఐర్లాండ్ పర్యటనలో భారత్‌జట్టులో చోటు సాధించిన రింకూ సింగ్ ఈసిరీస్‌లో టీమిండియా క్యాప్ అందుకుంటున్నాడు. పేదరికంలో పుట్టిన రింకూసింగ్ తనకు ఇష్టమైన ఆటకోసం ఎన్నో కష్టాలుపడ్డాడు. ఒకప్పుడు గ్యాస్ డెలివరీ బాయ్‌గా స్వీపర్‌గా కాలం వెళ్లదీసిన ఆతడు ఇపుడు ఐపిఎల్ స్టార్‌గాకోట్లు ఆర్జిస్తున్నాడు. కోట్ల ఆదాయం వస్తున్నా తనతండ్రి ఇంకా గ్యాస్ సిలిండర్లు డెలివరీచేస్తున్నట్లు రింకూసింగ్ ఆవేదన చెందాడు. నాన్నను విశ్రాంతి తీసుకోమని చెప్పాను. కానీ ఆయన ఇప్పటికీ ఇంటింటికీ గ్యాస్ సిలిండర్లువేసే పనులు మానుకోలేదు. ఆయనకు ఆపనిచేయడం ఇష్టం. ఇంట్లోనే కూర్చుంటే బోర్‌కొడుతున్నదని చెపుతున్నాడని చెప్పాడు. చిన్నవయసులనుంచే కష్టం అలవాటైన వ్యక్తి కావడంతో ఖాళీగా ఉండలేడని రింకూ సింగ్‌చెప్పాడు. కెకెఆర్ ఆకాడమీతో రాటుదేలిన రింకూసింగ్ ఆరంభ సీజన్లలో గాయాలతో ఇబ్బందిపడినా ఐపిఎల్ 2023సీజన్‌లో చెలరేగిపోయాడు. ఒంటిచేత్తో విక్టరీ సాధించాడు. గుజరాత్ టైటాన్స్‌తోజరిగిన మ్యాచ్‌లో చివరి ఐదు బంతులకు ఐదు సిక్స్‌లు బాది అందరి దృష్టిలోపడ్డాడు. మొత్తం 14 ఇన్నింగ్స్‌లో 149.56 స్ట్రైకరేట్‌తో 474 పరుగులుచేసాడు.

# డబ్ల్యుటిసి పాయింట్లలో భారీ కోత

ఆట




### మ్యాచ్‌ఫీజులోను తగ్గింపే.. యాష్‌సిరీస్‌లో ఇరుజట్లపైనా ఐసిసి గుస్సా

**లండన్:** ఇంగ్లండ్ ఆస్ట్రేలియా మధ్య జరిగిన యాషెస్ 2023 క్రికెట్ అభిమానులకు మంచి మజా అందించింది. హోరాహోరీ సాగిన సిరీస్ సమం అయింది. తొలిరెండు టెస్టుల్లో ఆసీస్ విజయం సాధించింది. బలం పుంజుకున్న ఇంగ్లండ్ మూడు, ఐదు టెస్టుల్లో గెలిచింది. వర్షం అంతరాయం కలిగించడంతో నాలుగోటెస్టు డ్రాగాముగిసింది. ఇక ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ భారత్ ఆస్ట్రేలియాజట్లమధ్య జరిగింది. ఆమ్యాచ్‌లో గెలిచి ఆసీస్ టెస్టుఛాంపియన్‌గా నిలిచింది. అయితే యాషెస్ సిరీస్‌నుంచి వరల్డ్‌టెస్ట్ ఛాంపియన్‌షిప్ 20న23-25 ప్రారంభం అయింది.

ఈ సైకిల్‌లో టాప్2లో నిలిచిన జట్లమధ్య ఫైనల్ మ్యాచ్ జరగనున్నది. అయితే యాషెస్ సిరీస్‌లో స్లో ఓవర్‌రేట్ కారణంగా ఆటగాళ్లకు మ్యాచ్‌ఫీజులో జరిమానా విధించడంతోపాటు రెండు జట్లకు డబ్ల్యుటిసి పాయింట్లలోను భారీ కోత విధించింది. ఓల్డ్‌ట్రఫార్డ్ వేదికగా జరిగిన నాలుగో టెస్టులో స్లోఓవర్ రేట్‌నమోదుచేసింది. టెస్టుల్లో ఒకరోజుకు ఇన్నింగ్స్‌లో 90 ఓవర్లువేయాలి. కానీ నిర్ణీత సమయంలో పది ఓవర్లు తక్కువ వేసింది. ఓవర్‌కు ఐదుశాతం చొప్పున జరిమానాతోపాటు డబ్ల్యుటిసి పాయింట్ కోత విధిస్తారు. ఈ లెక్కన ఆసీస్ పది ఓవర్లు చొప్పున పది పాయింట్లను నష్టపోయింది. ఇక ఇంగ్లండ్‌పరంగా అయితూఏ భారీ కోట పడింది. తొలిటెస్టులో రెండు ఓవర్లు,

రెండో టెస్టులో తొమ్మిది ఓవర్లు, నాలుగో టెస్టులో మూడు ఓవర్లు చివరి టెస్టులోఐదు ఓవర్లు మొత్తంగా 19 ఓవర్లు తక్కువేసింది. ఫలితంగా ఓవర్‌కు ఒక పాయింట్‌చొప్పున 19 ఓవర్లకు 19 డబ్ల్యుటిసి పాయింట్లుకోతపడ్డాయి. ఆటగాళ్ల మ్యాచ్‌ఫీజులోనూ జరిమానా పడింది. ఇంగ్లండ్‌సాధించిన మొత్తం 28 పాయింట్లలో 19 పాయింట్లు నష్టపోయి ప్రస్తుతం తొమ్మిది పాయింట్లతో పట్టికలో ఐదోస్థానంలో నిలిచింది. ఆసీస్ పది పాయింట్లు నష్టపోయి 18 పాయింట్లతో మూడోస్థానంలోనిలిచింది. పాయింట్లలోకోతపడటం ఇంగ్లండ్, ఆసీస్‌లకు భారీ దెబ్బ. 2023-25 సైకిల్‌లోఫైనల్‌చేరేందుకు ఇవే కీలకం అవుతాయి. ఐసిసి తీసుకున్న నిర్ణయంపై ఆసీస్ ప్లేయర్ ఖవాజా సహా పలువురు మాజీలు తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేస్తున్నారు.

# శిక్షణ నుంచి ముందే వచ్చేసిన రెజ్లర్స్

**న్యూఢిల్లీ:** ఒలింపిక్స్ పతక విజేతలు భజరంగ్‌పునియా వినేష్ ఫొగాట్‌లు ఆసియాగేమ్స్‌కోసంకిర్గిస్థాన్‌లో శిక్షణ పూర్తిచేసుకుని భారత్‌కు తిరిగి వచ్చారు. అయితే బజరంగ్ తనకు నిర్ణయించిన తేదీలకంటేముందుగానే తిరిగి రావడం గమనార్హం. ఈనెల 12వ తేదీ రెజ్లింగ్ సమాఖ్యకు ఎన్నికలు జరగనున్నాయి.



హర్యానాకు చెందిన రెజ్లర్ అనిత షియోరాన్ అధ్యక్షపదవికోసం పోటీలో నిలిచారు. అనిత 2010 కామన్వెల్త్‌గేమ్స్‌లో బంగారుపతకం సాధించారు. అధ్యక్షపదవికోసం నలుగురు పోటీపడుతున్నారు. మొత్తం 15 పోస్టులకు 30 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. అధ్యక్ష పదవికి నలుగురు సీనియర్ వైస్‌ప్రెసిడెంట్‌పదవి కోసం ముగ్గురు. ఉపాధ్యక్షపదవికి ఆరుగురు, ప్రధానకార్యదర్శి పదవికోసం ముగ్గురు అభ్యర్థులు బరిలోనిలిచారు. అయితే వినేష్‌ఫొగట్, భజరంగ్‌పూనియాలు ముందే భారత్ రావడం అంటే కేవలం ఎన్నికల కోసమేనని స్పష్టం అవుతోంది. రెండురోజుల ముందే భారత్‌కు చేరుకున్న వీరిరువురూ రెజ్లింగ్‌సమాఖ్య ఎన్నికల్లో కీలక పాత్రపోషిస్తారని సమాచారం.



# ఫామ్‌లోకి వచ్చిన సింధు

### ఆస్ట్రేలియా టోర్నీలో క్వార్టర్స్‌కు చేరిక

**సిడ్నీ:** ఆస్ట్రేలియన్ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీలో భారత షట్లర్ల జోరు కొనసాగిస్తున్నారు. మహిళల సింగిల్స్‌లో పివిసింధు, పురుషుల సింగిల్స్‌లో కిడాంబి శ్రీకాంత్, హెచ్‌ఎస్ ప్రణయ్‌లు క్వార్టర్స్‌లో ఆడుగుపెట్టారు. మహిళల సింగిల్స్‌లో భాగంగా గురువారం జరిగిన రెండో రౌండ్ మ్యాచ్‌లో పివిసింధు మన దేశానికే చెందిన ఆకర్షి కశ్యప్‌ను 21-14, 21-10 తేడాతో ఓడించింది. కేవలం 28 నిమిషాల్లోనే మ్యాచ్‌ను ముగించిన సింధు క్వార్టర్స్‌లోప్రవేశించింది. సింధు ఆడిన గత మూడు టోర్నీల్లో తొలిరౌండ్‌లోనే వెనక్కివచ్చింది. తాజాగా క్వార్టర్స్‌కు చేరుకోవడంతో ఫామ్‌లోకి వచ్చినట్లు తెలుస్తోంది ఇక క్వార్టర్స్‌లో సింధు అమెరికాకు చెందిన నాలుగోసీడ్ బీవెన్‌జాంగ్‌తో తలపడుతుంది. ఇక పురుషుల సింగిల్స్ విభాగంలో కిడాంబి శ్రీకాంత్ ఆస్ట్రేలియన్‌ఓపెన్‌లో క్వార్టర్స్‌లోకివచ్చాడు. వరుసగా మూడోసారి క్వార్టర్స్‌లోకి వచ్చాడు. రెండోరౌండ్‌లో శ్రీకాంత్ చైనీస్ తైపీకి చెందిన సూలీ యాంగ్‌ను 21-10, 21-17 తేడాతో ఓడించి క్వార్టర్స్ చేరాడు. మరోగేమ్‌లో హెచ్‌ఎస్‌ప్రణయ్ చైనీస్ తైపీకి చెందిన వైచీని 21-19, 19-21, 21-13 తేడాతో ఓడించి క్వార్టర్‌ఫైనల్స్‌లోకి ప్రవేశించాడు. ఇక మరో షట్లర్ ప్రియాన్షు రజావత్ రెండో రౌండ్‌లోచైనీస్ తైపీకి చెందిన వాంగ్ జూ వెయ్‌పై 21-13, 13-21, 21-19తో కష్టపడి గెలిచి క్వార్టర్‌ఫైనల్‌కు చేరాడు. ఇక ప్రియాన్షు రజావత్ క్వార్టర్స్‌లో కిడాంబి శ్రీకాంత్‌తోపోటీపడుతున్నాడు.

## మరోసారి తెరపైకి సానియా,

# షోయబ్ డైవోర్స్ టాపిక్!

**ముంబయి:** టెన్నిస్‌స్టార్ సానియా మీర్జా పాకిస్థాన్‌క్రికెటర్‌షోయబ్ మాలిక్‌లు విడాకుల వ్యవహారం మరోసారి తెరపైకి వచ్చింది. ఇద్దరు విడిపోతున్నారంటూ గత ఏడాదిగాప్రచారంజరుగుతోంది. ఈ వార్తలను సానియా, షోయబ్‌లు కూడా ఖండించలేదు. పట్టించుకోలేదు. ఇద్దరూ విడాకులకు దరఖాస్తుచేసుకున్నారని వ్యాపార ఒప్పందాల్లో భాగంగా ఈ అంశం బహిర్గతం చేయడంలేదని పాకిస్థాన్ మీడియా వెల్లడించింది. ఇన్‌స్టా వేదికగా షోబయ్‌మాలిక్ తన బయోను మార్చడంతోమరోసారి ఈ వ్యవహారం చర్చకు వచ్చింది. షోయబ్ తన బయోలో అథ్లెట్, సూపర్‌వుమన్ సానియా మీర్జాకు భర్త, ప్రేమకు ప్రతిరూపమైన ఒకరికి తండిని అని ఉండేది. అయితే ఇపుడు దాన్ని మాలిక్ మార్చేసాడు.



సూపర్‌వుమన్‌సానియా మీర్జాకు భర్తను అన్న పదాన్ని తొలగించి ఓ బిడ్డకు తండ్రి అన్న పదం మాత్రమే ఉంచాడు. దీనితో వీరు విడాకులు తీసుకున్నారన్న పుకార్లువచ్చాయి. పాక్ క్రికెటర్‌మాలిక్‌ను సానియా మీర్జా ప్రేమించి పెళ్లిచేసుకుంది. 2010లో హైదరాబాద్ వేదికగా వీరి పెళ్లిజరిగింది. 2018లో వీరికి ఒక కుమారుడున్నాడు. వీరి వైవాహిక బంధం షోయబ్ అఫైర్ దెబ్బతీసిందన్న ప్రచారం ఉంది. పాకిస్థాన్ మోడల్ ఆయేషాతో మాలిక్ రహస్య బంధం కలిగి ఉన్నాడని, సానియా కు తెలిసి ఆతనికి చెప్పకుండా భారత్‌కు వచ్చేసిందని అప్పట్లో వార్తలు గుప్పుమన్నాయి. ఓ యాడ్‌షూటింగ్‌లోభాగంగానే మాలిక్ ఆయేషాతో బోల్డ్‌ఫోటోలు దిగాడని అప్పట్లో సర్దుబాటుజరిగింది. అప్పటినుంచి ఇద్దరూ వేరుగా ఉంటున్నట్లు తేలింది. హైదరాబాద్‌లోజరిగిన సానియా వీడ్కోలు మ్యాచ్‌కు మాలిక్ హాజరుకాలేదని ఈ అంశాలే వీరినిడైవోర్స్‌వరకూ తీసుకెళ్లినట్లు పాకిస్తాన్ మీడియా కోడైకూసింది. వీటిలో వాస్తవం ఎంత ఉందనేది ఈ స్టార్‌కపుల్ మాత్రమే స్పష్టంచేయాల్సిన అవసరం ఎంతో ఉంది.



# బాలీవుడ్ సింగర్‌తో స్మృతి ప్రేమాయణం!

**ముంబయి:** మహిళాక్రికెట్‌జట్టులో స్మృతి మంధాన ప్రత్యేక పరిచయం అవసరం లేదు. భారత మహిళా టీమ్ వైస్‌కెప్టెన్ ఆటకంటే అందానికే ఫ్యాన్స్ ఎక్కువ. యూత్‌లో మంచి ఫాలోయింగ్ ఉంది. స్మృతి మంధాన ఇపుడు ఓ సింగర్ తమ్ముడితో డేటింగ్‌చేస్తున్నదన్న వార్తలు కుర్రాళ్లకు షాక్ ఇచ్చింది. బాలీవుడ్ ఫేమస్ సింగర్ పలక్ ముచ్చల్ తమ్ముడు పలాష్ ముచ్చల్‌తో స్మృతిప్రేమాయణం నడుపుతోందని బాలీవుడ్ కోడైకూస్తోంది. దీనికి తగ్గట్టు ఇద్దరూ బాహాటంగానే చెట్టపట్టాలేసుకుని తిరుగుతున్నారు. ఇద్దరూ ఇప్పటికీ స్పష్టంచేయకపోయినావీరిపై లవ్‌ప్రచారం మాత్రం భారీగా ఉంది. ముచ్చల్ ఒక మ్యూజిక్ కంపోజర్, మహారాష్ట్రవాసి అయిన ఆతనికి సోషల్‌మీడియాలో మంచి ఫాలోయింగ్ ఉంది. బాలీవుడ్ హీరోను తలపించే ఆతనిఆహార్యానికి మంచి ఫ్యాన్స్‌ఉంది. పలాష్ ముచ్చల్‌చేతిపై ఎస్‌ఎంఅనే టాబూ ఉంది.

# లాప్‌టాప్‌లు, ట్యాబ్‌ల దిగుమతులపై ఆంక్షలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 3:** విదేశాల నుంచి ల్యాప్‌టాప్‌లు, ట్యాబ్లెట్లు, పర్సనల్ కంప్యూటర్ల దిగుమతులపై కేంద్ర ప్రభుత్వం ఆంక్షలు విధించింది. తక్షణమే ఇవి అమల్లోకి వస్తాయని వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ గురువారం ఓ ప్రకటన విడుదలచేసింది. అయితే దీనికి కొన్ని మినహాయింపులు కూడా ఇచ్చింది. సరైన అనుమతులు ఉంటే, వాటిని దిగుమతి చేసుకునేందుకు వీలు కల్పించనున్నట్లు తెలిపింది. హెచ్‌ఎస్ఎన్ 8742 కింద దిగుమతి చేసుకునే ల్యాప్‌టాప్‌లు, ట్యాబ్లెట్లు, వ్యక్తిగత కంప్యూటర్లు, అల్ట్రా స్మాల్ ఫామ్ ఫ్యాక్టర్ కంప్యూటర్లు, సర్వర్లపై ఆంక్షలు విధిస్తున్నాం' అని వాణిజ్య, పరిశ్రమల శాఖ వెల్లడించింది. అయితే, బ్యాగేజీ రూల్స్ కింద చేసుకునే దిగుమతులకు ఈ ఆంక్షలు వర్తించబోవని మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. బ్యాగేజీ రూల్స్ అంటే దేశంలోకి ప్రవేశించే ప్రతి ప్రయాణికుడి



లగేజీని కస్టమ్స్ అధికారులు తనిఖీలు చేస్తారు. దీని ప్రకారం విదేశాల్లో ల్యాప్‌టాప్‌లు, ట్యాబ్‌లు కొనుగోలు చేసి కస్టమ్స్ వద్ద సరైన ధ్రువపత్రాలు చూపిస్తే వాటిని అనుమతిస్తారు. ఇక ఇ-కామర్స్ పోర్టల్స్‌లో కొనుగోలు చేసి పోస్ట్ లేదా కొరియన్ ద్వారా దిగుమతి చేసుకునే ల్యాప్‌టాప్‌లు, ట్యాబ్‌లు, కంప్యూటర్లకు ఈ ఆంక్షల నుంచి మినహాయింపు కల్పించినట్లు మంత్రిత్వ శాఖ వెల్లడించింది. అంతేకాకుండా, రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్, బెంచ్‌మార్కింగ్, మరమ్మత్తులు, రీ-ఎక్స్‌పోర్ట్, ప్రొడక్ట్ డెవలప్‌మెంట్ కోసం దిగుమతి చేసుకునే వాటికి కూడా ఈ ఆంక్షలు వర్తించబోవని పేర్కొంది. అయితే ఇలా దిగుమతి చేసుకునే వాటిని ఎట్టి పరిస్థితుల్లో విక్రయించకూడదని స్పష్టం చేసింది.

# 'ఓవర్‌వెయిట్'లో భారత్ మోర్గాన్ స్టాన్లీ రేటింగ్

**న్యూఢిల్లీ, ఆగస్టు 3:** ఆసియా దేశాల ఆర్థిక వ్యవస్థల రేటింగ్‌లలో ప్రముఖ బ్రోకరేజీ సంస్థ 'మోర్గాన్ స్టాన్లీ' కీలక మార్పులు చేసింది. భారత్ రేటింగ్‌ను మరింత మెరుగుపర్చి 'ఓవర్‌వెయిట్'గా పేర్కొంది. దేశ ఆర్థిక వ్యవస్థలో సంస్కరణల అజెండా మూలధన వ్యయాలు, లాభాల విషయంలో సానుకూల దృక్పథంలో పయనిస్తుందని మోర్గాన్ స్టాన్లీ ఈ సందర్భంగా భారత్




పై విశ్వాసం వ్యక్తం చేసింది. ఇక ఇదే సమయంలో చైనా రేటింగ్‌ను 'ఈక్వల్ వెయిట్'కు కుదించింది. 'సంస్కరణలు, స్థూల ఆర్థిక స్థిరత్వానికి భారత్ కట్టుబడి ఉంది. దీంతో భారత్‌లోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు, పోర్ట్‌ఫోలియోలు పెరిగేందుకు అనుకూల పరిస్థితులు, యువ జనాభా మరింత ఉపయోగపడుతున్నాయి. దీర్ఘకాల అభివృద్ధి దిశగా భారత్ అడుగులు వేయడం ప్రారంభించింది' అని మోర్గాన్ స్టాన్లీ తన నివేదికలో వెల్లడించింది. భారతస్థూల ఆర్థిక వ్యవస్థ సూచీలు స్థిరంగా ఉన్నాయని, ఆర్థిక వ్యవస్థ 6.2 శాతం వృద్ధి అంచనాలను అందుకునే దిశగా పయనిస్తోందని పేర్కొంది. కొద్ది నెలల క్రితమే మోర్గాన్ స్టాన్లీ భారత్ రేటింగ్‌ను 'అండర్‌వెయిట్' నుంచి 'ఈక్వల్ వెయిట్'కు పెంచగా, తాజాగా దన్ని మరింతి పెంచి 'ఓవర్‌వెయిట్' కేటగిరిలోకి చేర్చింది. చైనాలో ఆర్థిక వ్యవస్థ మందగిస్తుండడం, అమెరికా రుణ రేటింగ్‌ను ఫిచ్ తగ్గించిన సమయంలో మోర్గాన్ స్టాన్లీ భారత్ రేటింగ్ పెంచడం ప్రాధా న్యం సంతరించుకుంది. 'ఓవర్‌వెయిట్' రేటింగ్ అంటే భవిష్యత్తులో భారత్ ఆర్థిక వ్యవస్థ మెరుగైన పరితీరు కనబర్చేందుకు సిద్ధంగా ఉందని, అంచనా వేస్తూ మోర్గాన్ స్టాన్లీ ఈ రేటింగ్ ఇస్తుంది.

# వాణిజ్యం


## యుపిఐ రికార్డు బ్రేక్

**ముంబై, ఆగస్టు 3:** యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్ (యుపిఐ) దేశం బ్యాంకింగ్ రంగ రూపు రేఖలను మార్చేసింది. జులైలో 9.96 బిలియన్ల లావాదేవీలు యూపిఐ ద్వారా జరిగాయి. జూన్‌లో ఇది 9.43 బిలియన్లుగా ఉండగా, ఏకంగా ఏడు శాతం అధిక లావాదేవీలు నమోదయ్యాయి. జులైలో ఈ లావాదేవీలన్నీ కలిపి మొత్తం రూ.15.34 లక్షల కోట్లుగా నమోదైంది. ఇదే జూన్ నెలలో అయితే రూ.14.75 లక్షల కోట్లుగా నమోదు కాగా, ఇప్పుడు 4 శాతం అధికంగా లావాదేవీలు సాగాయి. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్పీసీఐ) షేర్ చేసిన డేటా ప్రకారం, గత యేడాది ఇదే నెలతో పోలిస్తే లావాదేవీ పరిమాణం 58 శాతం, విలువ 44 శాతం పెరిగింది. జులై 2022లో రూ.10.63 లక్షల కోట్ల విలువతో 6.3 బిలియన్ లావాదేవీలు యుపిఐ ద్వారా జరిగాయి. మే 2023లో దాదాపు 9.41 బిలియన్ల విలువతో రూ.14.31 లక్షల కోట్ల లావాదేవీలు జరిగాయి. అలాగే జులై 2023లో ఇమ్మీడియెట్ పేమెంట్ సర్వీస్ (ఐఎంపిఎస్) లావాదేవీలు వాల్యూమ్‌లో 468.1 మిలియన్ల నుంచి 5 శాతం పెరిగి 490 మిలియన్లకు చేరుకున్నాయి. విలువపరంగా ఇది జూన్‌లో రూ.5 లక్షల కోట్ల నుంచి 2.4 శాతం పెరిగి జులైలో రూ.5.12 లక్షల కోట్లకు చేరుకుంది. జులై 2022తో పోలిస్తే, ఇది వాల్యూమ్‌లో 7శాతం, విలువలో 15 శాతం పెరిగింది. మేలో ఇది విలువపరంగా రూ.5.26 లక్షల కోట్లు, పరిమాణంలో 500 మిలియన్లు. ఏప్రిల్ 2023లో ఇది వరుసగా రూ.5.21 లక్షల కోట్లు, 496 మిలియన్లు. ఫాస్టాగ్ లావాదేవీల విషయానికి వస్తే, జూన్‌లో 316మిలియన్లుగా ఉన్న వాల్యూమ్ పరంగా ఈ నెల 7శాతం క్షీణతతో జులైలో295 మిలియన్లకు చేరుకుంది. జూన్‌లో రూ.5,196 కోట్ల నుంచి జులైలో రూ.4,981 కోట్లకు 4శాతం తగ్గింది. జులై 2022తో పోలిస్తే ఈ విభాగంలో 11 శాతం వాల్యూమ్ వృద్ధి, 20శాతం విలువ పెరుగుదల కనిపించింది. ఆసక్తికరంగా మేలో పోలిస్తే జులై గణాంకాలు వాల్యూమ్‌లో 12శాతం, విలువలో 8శాతం తగ్గాయి. మేలో రూ.5,437 కోట్లతో 335 మిలియన్ల లావాదేవీలు జరిగాయి. ఆధార్ ఎనేబుల్డ్ పేమెంట్ సిస్టమ్ జూన్‌లో 96మిలియన్ల నుంచి 109 మిలియన్లకు 14శాతం పెరిగింది. విలువపరంగా ఇది 11 శాతం పెరిగింది.




# సెక్షన్ 80సి లిమిట్ పెంపుపై క్లారిటీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 3:** వేతన జీవులు సంపాదిస్తున్న ఆదాయానికి అనుగుణంగా యేటా ట్యాక్స్ కట్టాల్సి ఉంటుంది. అయితే ఈ పన్ను పోటు నుంచి సెక్షన్ 80సి ద్వారా కొంత మేర లబ్ధి పొందేందుకు కేంద్రం వెసులుబాటు కల్పించింది. అయితే పెరుగుతున్న ఖర్చులు, మెరుగవుతున్న జీవన విధానం వల్ల ఈ మొత్తం ఏ మాత్రం సరిపోదని, ఈ లిమిట్ పెంచాలనే డిమాండ్ ఎక్కువగా వినిపిస్తోంది. సెక్షన్80సి పరిమితిని పెంచాలని ట్యాక్స్ పేయర్స్, ట్యాక్స్ నిపుణులు ఎప్పటి నుంచో కోరుతున్నారు. ఐసిఎఐ కూడా తన ప్రీ బడ్జెట్ 2023 సిఫార్సుల్లో సెక్షన్ 80సి కింద పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (పిపిఎఫ్)కు సంబంధించిన మినహాయింపును 1.5 నుంచి 3 లక్షలకు పెంచాలని ప్రభుత్వానికి సూచించింది. అయితే కేంద్రం మాత్రం అందుకు బదులుగా తక్కువ పన్నురేట్లతో న్యూటాక్స్ రెజీమ్‌ను ప్రవేశపెట్టింది. అయితే సెక్షన్ 80సి లిమిట్ పెంపుపై తాజాగా కేంద్ర ప్రభుత్వం తన వైఖరిని స్పష్టం చేసింది. దీనిపై లోక్‌సభపై లేవనెత్తిన ఓ ప్రశ్నకు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. మినహాయింపులు, ప్రోత్సాహకాలను తొలగించి, పన్ను రేట్లను తగ్గించడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. అందువల్ల 80సి పరిమితి పెంచే ప్రతిపాదన ఏదీ పరిశీలనలో లేదని చెప్పారు.





# క్షీణించిన స్టాక్ సూచీలు

**ముంబై, ఆగస్టు 3:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం కూడా నష్టాల్లోనే ముగిసాయి. ఫిచ్ రూపంలో మార్కెట్లకు తగిలిన షాక్ కొనసాగుతోంది. దీంతో అంతర్జాతీయ మార్కెట్లతో పాటు దేశీయ మార్కెట్లు భారీగా నష్టపోయాయి. దీనికి తోడు అమెరికా బాండ్ రాబడులు పెరగడం, విదేశీ పెట్టుబడులు తరలిపోవడం వంటి పరిణామాలు నెగిటివ్ సెంటిమెంట్‌కు కారణమైంది. ప్రముఖ బ్రోకరేజీ సంస్థ మోర్గాన్ స్టాన్లీ భారత్ మార్కెట్ల రేటింగ్‌ను ఓవర్ వెయిట్‌గా మార్చి, చైనా రేటింగ్‌ను ఈక్వల్‌వెయిట్‌కు కుదించింది. అయినా ఇవేవీ ఇన్వెస్టర్లలో విశ్వాసాన్ని నింపలేకపోయాయి. వరుసగా రెండ్రోజుల్లో సెన్సెక్స్ 1200 పాయింట్ల మేర క్షీణించింది. దీంతో ఇన్వెస్టర్ల సంపద రూ.5లక్షల కోట్లు ఆవిరైంది. చివరికిసెన్సెక్స్ 542.10 పాయింట్లు క్షీణించి 64,963.08 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 144.90 పాయింట్లు నష్టపోయి 19,381.65 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.72గా ఉంది. ఇన్ఫోసిస్, ఎన్‌టిపిసి, సన్‌ఫార్మా, కోటాక్ మహీంద్రా బ్యాంకు, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ వంటి షేర్లు స్వల్ప లాభాల్లో ముగిసాయి. టైటాన్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఐసిఐసిఐ బ్యాంకు, నెస్లే ఇండియా, అల్ట్రాటెక్ సిమెంట్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.




# 'సివిఎస్ హెల్త్'లో లేఆఫ్స్

**వాషింగ్టన్, ఆగస్టు 3:** అమెరికాకు చెందిన ప్రముఖ రిటైల్ ఫార్మా, హెల్త్ కేర్ సొల్యూషన్స్ కంపెనీ 'సివిఎస్ హెల్త్ కార్పొరేషన్' తన ఉద్యోగులకు బ్యాడ్ న్యూస్ చెప్పింది. మొత్తం వర్క్ ఫోర్స్‌లో 5వేల మందికి ఉద్వాసన పలకనున్నట్లు వెల్లడించింది. తద్వారా ఖర్చులు తగ్గించుకుంటూ, ఆరోగ్య సంరక్షణ సేవలపై ఎక్కువగా ఫోకస్ పెట్టాలని చూస్తోంది. హోమ్ కేర్ ప్రొవైడర్ సిగ్నిఫై హెల్త్, ప్రైమరీ-కేర్ కంపెనీ ఓక్ స్ట్రీట్ హెల్త్‌ను సివిఎస్ ఇటీవల అక్వైర్ చేసింది. తద్వారా తన రిటైల్ బిజినెస్ నుంచి హెల్త్ కేర్ దిశగా మరింత విస్తరించడంపై దృష్టిసారించింది. ఇందులో భాగంగా ఇప్పుడు ఉద్యోగాల కోత విధించింది. తమ క్లినికల్ ట్రయల్స్ యూనిట్‌ను కూడా వచ్చే యేడాది చివరి నాటికి పూర్తిగా మూసివేయనున్నట్లు మేలోనే ప్రకటించింది. అయితే స్టోర్స్, ఫార్మసీలు, క్లినిక్స్ లేదా కస్టమర్ సర్వీస్ సెంటర్‌లలో కస్టమర్-ఫేసింగ్ పొజిషన్ లను ఈ లేఆఫ్స్ వల్ల ప్రభావితం కావని కంపెనీ ప్రతినిధి తెలిపారు. ప్రత్యర్థి సంస్థ వాల్‌గ్రీన్స్ బూట్స్ అలయన్స్ ఇంక్ కూడా ఇటీవల రిటైల్ ఫార్మసీ కార్యకలాపాల నుంచి వైదొలిగే సమయంలో ఇదేవిధంగా ఉద్యోగాల కోత విధించింది. దాని కార్పొరేట్ వర్క్ ఫోర్స్‌లో 504 మందిని తొలగించగా, ఇప్పుడు సివిఎస్ కూడా అదే బాటలో నడుస్తోంది.




# కాగ్నిజెంట్ లాభాల్లో 20% క్షీణత

**చెన్నై, ఆగస్టు 3:** చెన్నైలో ప్రారంభమై అమెరికా కేంద్రంగా వ్యాపారాన్ని నిర్వహిస్తున్న ఐటి సేవల సంస్థ కాగ్నిజెంట్ తాజాగా జూన్ త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. ప్రస్తుతం కంపెనీలో మొత్తం గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. జూన్‌తో ముగిసిన త్రైమాసికంలో కంపెనీ నికర లాభం 463 మిలియన్ డాలర్లుగా నిలిచింది. గత యేడాది ఇదే కాలంతో నికర లాభం 577 మిలియన్ డాలర్లతో పోలిస్తే ఈ సారి 20 శాతం మేర క్షీణించింది. ఇదే సమయంలో యేడాది ప్రాతిపదికన ఆదాయం 0.4శాతం మేర క్షీణించి 4.9 బిలియన్ డాలర్లుగా నమోదైంది. గడచిన త్రైమాసికంలో కంపెనీ ఆర్థిక సేవలు, కమ్యూనికేషన్స్, మీడియా అండ్ టెక్నాలజీ రంగాల నుంచి రాబడుల్లో క్షీణతను చూసింది. అయితే హెల్త్ కేర్, ప్రొడక్ట్స్ అండ్ రిసోర్సెస్ రంగాల నుంచి ఆదాయం మాత్రం వృద్ధిని నమోదు చేసింది. జూన్ త్రైమాసికం ముగిసే నాటికి మొత్తం కంపెనీ ఉద్యోగుల సంఖ్య 3,45,600గా ఉంది. ఇది అంతకుముందు త్రైమాసికం కంటే 5,900 తక్కువ. ఇదే సమయంలో అట్రిషన్ రేటు 19.9 శాతానికి తగ్గింది. ప్రపంచవ్యాప్తంగా అనిశ్చితి కొనసాగుతున్నప్పటికీ కంపెనీ మెరుగైన పనితీరును కనబరిచిందని సిఇఒ రవికుమార్ వెల్లడించారు. 2022 చివరిలో ఇన్ఫోసిస్ నుంచి కాగ్నిజెంట్‌కు మారిన రవికుమార్ కొద్ది రోజుల్లోనే సిఇఒగా బాధ్యతలు చేపట్టారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.